తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

| ఆదివారం 14.07.2024 | సంపుటి : 11 సంచిక : 03 | పేజీలు : 12 వెల: రూ. 4/- |
|---|---|---|

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి 98483 28698

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI
JANAMSAKSHI TV




గ్లోబల్ అర్టిఫిషియల్ సదస్సు లోగోను ఆవిష్కరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు

# ఇంజినీరింగ్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్

## గ్రూప్స్ పరీక్ష వాయిదాతో విద్యార్థులకే నష్టం

- ఉద్యోగాల కోసం కొట్లాడి..వాయిదా వేయమంటారా!
- ఇదంతా కొన్ని రాజకీయ పార్టీలు ఆడిస్తున్న డ్రామా
- ఇకనుంచి ఏటా జాబ్ క్యాలెంటర్ ప్రకటిస్తాం
- ఇంజనీరింగ్ కాలేజీలు నైపుణ్యాలపై దృష్టి సారించాలి
- త్వరలోనే స్కిల్‌వర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం
- జేఎన్‌టీయూ క్వాలిటీ ఇంజనీరింగ్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్(జనంసాక్షి):** పదేళ్లు ఉద్యోగాల కోసం కొట్లాడిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే.. రాజకీయ శక్తులు, కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ఇప్పుడు పరీక్షల వాయిదా కోసం రెచ్చగొడుతున్నాయని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఈ క్రమంలో కొందరు ఆమరణ దీక్షలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పరీక్షలు వాయిదా వేస్తే విద్యార్థులకే తీవ్ర నష్టం జరుగుతుందని వివరించారు. గ్రూప్ వన్‌లో వన ఈస్ట్ వంద చేయాలన్న డిమాండ్‌ను అంగీకరించడానికి అభ్యంతరం లేదని, కానీ ఈ ప్రక్రియ చేపట్టగానే కోర్టు నోటిఫికేషనే కొట్టేస్తుందని అన్నారు. ఇది నిరుద్యోగ యువత గుర్తించాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే జాబ్ క్యాలెండర్‌ను తీసుకుని రాబోతున్నా మని రేవంత్‌రెడ్డి అన్నారు. యూపీఎస్సీ తరహాలో ప్రతీ ఏటా క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. జేఎన్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన క్వాలిటీ విద్యపై జరిగిన సదస్సులో ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విద్యపై విద్యాసంస్థల యాజమాన్యాలతో ఇంటరాక్షన్ ఏర్పాటు చేశారు. పుస్తకాల్లో చదువులకు, బయట మార్కెట్ లో సమాజానికి ఏమాత్రం పొంతన లేకుండా ప్రస్తుతం అకాడమిక్ సిలబస్‌లు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి ఏటా లక్షల మంది ఇంజనీరింగ్ స్టూడెంట్లు పట్టాలు తీసుకుంటున్నారే తప్ప.. వారిలో పనితనం ఉండట్లేదని ఆయన అన్నారు. అంటే ఏటా లక్షమంది నిరుద్యోగులు వస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాల

మిగతా 2లో..

## డ్రగ్స్ నిర్మూలనకు సహకరించండి

**ఈ విషయమై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది**

**స్కూళ్లు, కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఎంతో అవసరం**

**మోరల్ పోలీసింగ్‌తో అన్ని రకాల సమస్యలను పరిష్కరించొచ్చు**

**స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్**

**హైదరాబాద్(జనంసాక్షి):** సమాజంలో ఉండే సమస్యలను మనమే గుర్తించి పరిష్కరించుకుంటే దుష్ఫలితాలను నివారించుకోవచ్చని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్టీయూలో స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ" సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణంగా మారింది...పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచితే చాలా సమస్యలను నివారించవచ్చు.కుటుంబ వ్యవస్థ విచిన్నం కావడమే చిన్నారుల మానసిక బలహీనతలను

మిగతా 2లో..

## హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక గ్లోబల్ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సు

**సెప్టెంబర్ 5, 6 తేదీల్లో హెచ్ఐసీసీలో నిర్వహిస్తాం**

**లోగోను ఆవిష్కరించిన సీఎం రేవంత్ , మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తున్న ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సును ఈ ఏడాది సెప్టెంబర్ 5, 6 తేదీల్లో హైదరాబాద్లోని హెచ్ఐసీసీలో నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. గ్లోబల్ అర్టిఫిషియల్ సదస్సు లోగోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన

మిగతా 2లో..




## ఉపఎన్నికల్లో 'ఇండియా' కూటమి జోరు

**దేశవ్యాప్తంగా 13 అసెంబ్లీస్థానాల్లో 10 చోట్ల విజయం**

**2 సీట్లకు పరిమితమైన భాజపా**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సార్వత్రిక ఎన్నికల తర్వాత అధికార, విపక్షాలకు తొలి పరీక్షగా భావించిన అసెంబ్లీల ఉప ఎన్నికల్లో 'ఇండియా కూటమి' జయకేతనం ఎగురవేసింది.దేశవ్యాప్తంగా 7 రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాల్లో విపక్ష కూటమి 10 చోట్ల విజయం సాధించింది. భాజపా రెండు స్థానాలకు పరిమితమైంది. మరో చోట స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు.పశ్చిమ బెంగాల్‌లోని 4, హిమాచల్ ప్రదేశ్ లోని మూడు, ఉత్తరాఖండ్‌లోని రెండు, పంజాబ్, బిహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్‌లోని ఒక్కో స్థానానికి జులై 10న ఉప ఎన్నిక పోలింగ్ జరిగింది. ఇందులో నాలుగు రాష్ట్రాల్లో ఇండియా కూటమి అధికారంలో ఉండగా.. మరో మూడుచోట్ల ఎన్డీయే ప్రభుత్వం ఉంది. శనివారం కౌంటింగ్ చేపట్టి ఫలితాలను ప్రకటించారు.హిమాచల్ ప్రదేశ్‌లోని దేహ్రాలో రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు సతీమణి, కాంగ్రెస్ అభ్యర్థి కమలేశ్ ఠాకుర్ విజయం సాధించారు. తన సమీప భాజపా అభ్యర్థిపై 9వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. నాలాగఢ్ స్థానంలో కాంగ్రెస్ నేత హర్‌దీప్ సింగ్ బవా 8,990 ఓట్ల తేడాతో భాజపా అభ్యర్థిపై విజయం సాధించారు. ఇక, హమీర్‌పుర్ స్థానంలో భాజపా అభ్యర్థి ఆశీష్ శర్మ గెలుపొందారు.పశ్చిమ

మిగతా 10లో..

## ఇకపై ప్రతీ జిల్లాకు ఏసీ బస్సు సర్వీసులు

- ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతాం
- నల్లగొండలో బస్ సర్వీసులు ప్రారంభించిన మంత్రులు పొన్నం, ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**నల్గొండబ్యూరో(జనంసాక్షి):** రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతు న్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన బస్సులను ప్రారంభిం చారు. నల్గొండ–హైదరాబాద్ మధ్య నాన్‌స్టాప్ ఏసీ, 3 డీలక్స్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కొత్తగా 1000 బస్సులు కొన్నామని, మరో 1500 బస్సులకు ఆర్డర్ ఇచ్చినట్లు చెప్పారు. దసరా లోపు నల్గొండ జిల్లాకు 30 ఎక్స్‌ప్రెస్, 30 లగ్జరీ బస్సులు ఇస్తామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం డీఏ ఇచ్చామన్నారు. రూ.280 కోట్ల బకాయిల్లో రూ.80 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. మిగిలిన రూ.200 కోట్లను నెలాఖరులోగా చెల్లిస్తామని తెలిపారు. ఆర్టీసీలో 3,035 ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. ప్రతి నియో జకవర్గ కేంద్రం నుంచి లగ్జరీ బస్సులు నడుపుతామన్నారు. అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఏసీ బస్సులు ప్రారంభిస్తామని మంత్రి పొ న్నం ప్రభాకర్ తెలిపారు. ఇచ్చిన

మిగతా 10లో..

## డ్రగ్స్ కట్టడికి సరికొత్త వ్యూహం

### విద్యాలయాల్లో ప్రహరీక్లబ్‌లు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రంలో డ్రగ్స్‌ను అరికట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త వ్యూహంతో ముందుకు వెళ్తోంది. ఈ క్రమంలో పాఠశాలల్లో చిన్నారులు డ్రగ్స్ బారిన పడకుండా కట్టుదిట్టమైన చర్యలకు ఉపక్రమించింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ హైస్కూళ్లల్లో ప్రహరీ క్లబ్ లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం ఆదేశాలు జారీ చేశారు. పిల్లలను మాదకద్రవ్యాల దుర్వినియోగం నుంచి దూరం చేయడానికి ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటుచేయనున్నారు. పాఠశాలల్లో ప్రహరీ క్లబ్ అధ్యక్షుడిగా హెడ్ మాస్టర్ లేదా ప్రిన్సిపాల్ ఉంటాడు. వైస్ ప్రెసిడెంట్ గా సీనియర్ టీచర్ లేదా ఫ్రెండ్లీ టీచర్ ఉంటారు. 6 నుంచి పదో తరగతి వరకు ప్రతి క్లాసు లో ఇద్దరు విద్యార్థులు స్థానికంగా ఉండే పోలీస్

మిగతా 10లో..



## షాక్‌పై భారాసకు మరో షాక్

- కాంగ్రెస్‌లోకి చేరికల పరంపర..
- హస్తం తీర్థం పుచ్చుకున్న శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ
- కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్ రెడ్డి
- ఎమ్మెల్యేతో పాటు పలువురు కార్పోరేటర్ల చేరిక

**హైదరాబాద్(జనంసాక్షి):** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ బాట పడుతున్నారు. తెలంగాణ లో ఎన్నికల ముగిసిన నాటి నుంచి మొదలైన చేరికలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. గ్రేటర్ ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పేసి హస్తం పార్టీలో చేరుతున్నారు. ఇప్పటికే దాదాపు ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరగా.. ఆ సంఖ్య మరింత పెరుగుతోంది. శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. శనివారం మరో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు ఇంతటితో ఆగనట్లు కనిపిస్తోంది. మరికొంత మంది కూడా బీఆర్ఎస్‌ను వీడిన వారి బాటలోనే

మిగతా 2లో..

## త్వరలో మరో వికెట్ !

- సీఎం రేవంత్‌రెడ్డితో పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి భేటి
- కాంగ్రెస్‌లో చేరే అవకాశం 10లో




ఆధునాతన హంగులతో పూర్తి కావచ్చిన చర్లపల్లి రైల్వేటర్మినల్

## త్వరలో చర్లపల్లిలో చుకు..బుకు..

జంట నగరవాసులకు త్వరలో మరో రైల్వేస్టేషన్ అందుబాటులోకి రాబోతోంది. చర్లపల్లి రైల్వేస్టేషన్ ఆధునీకరణకు నోచుకుంది. ఆధునాతన హంగులో విమానశ్రయంతో సమానంగా వెలిగిపోతోంది.ఈ రైల్వే టర్మినల్ ఆధునీకరణ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. 9 ప్లాట్‌ఫాంలు కలిగిన ఈ స్టేషన్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్లలో రద్దీ తగ్గుతుంది సుదూర ప్రాంత రైళ్లు, ఎంఎంటీస్ రైళ్ల మధ్య మారడానికి ఈ స్టేషన్ వీలు కల్పిస్తుంది మరోవైపు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునర్నిర్మాణపనులు జరుగుతున్నవేళ.. ఈ రైల్వేస్టేషన్‌ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.





## దద్దరిల్లిన గాజా

**హమాస్ మిలిటరీ చీఫ్ లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు.. 71 మంది మృతి!**

**గాజాస్ట్రిప్(జనంసాక్షి):** హమాస్ ఉగ్రవాదుల అంతమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ మరోసారి విరుచుకుపడింది. ఖాన్ యూనిస్ ప్రాంతంపై జరిపిన భీకర వైమానిక దాడుల్లో 71 మంది మృతి చెందారు.మరో 289 మందికి గాయాలైనట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. హమాస్ మిలిటరీ వింగ్ కమాండర్ మహమ్మద్ డెయిఫ్ మరో కీలక కమాండర్ రఫా సలామాలే లక్ష్యంగా ఈ దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. అయితే.. వారి ప్రస్తుత పరిస్థితి గురించి మాత్రం వెల్లడించలేదు.ఖాన్

మిగతా 2లో..

## సోనియాతో హేమంత్ సోరెన్ దంపతుల భేటీ

**మర్యాద పూర్వకంగా కలిసినట్లు వెల్లడి**



వార్త 2లో

## రైల్వేకోచ్ ఫ్యాక్టరీ హామీ ఏమైంది?

### ఎప్పుడిస్తారు?: వినోద్



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఎప్పుడిస్తారని మాజీ ఎంపీ వినోద్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు."తెలంగాణలో భాజపాకు ఎనిమిది ఎంపీలున్నారు. వారిలో ఇద్దరు కేంద్ర మంత్రులు. తెలంగాణకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కావాలని ఎప్పటి నుంచో అడుగుతున్నాం. విభజన చట్టంలో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావన ఉంది. విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి ఇవ్వాల్సినవి ఇవ్వాలి. పదేళ్లలో భారాస ఈ విషయంపై పార్లమెంటులో చాలా సార్లు మాట్లాడింది.కేసీఆర్ ప్రధాని నరేంద్రమోదీని కలిసి కూడా మాట్లాడారు. వ్యాగన్ రిపేర్ ఫ్యాక్టరీ ఇచ్చి కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చినట్లుగా చెబుతున్నారు. అదో

మిగతా 2లో..

## రాజ్యాంగాన్ని రాజకీయంగా వాడుకోవడం బీజేపీకి అలవాటే..

**కేంద్ర సర్కారు నిర్ణయంలో ఆశ్చర్యం లేదు**

**రాజ్యాంగ హత్యాదినంపై ప్రియాంక గాంధీ**



**దిల్లీ(జనంసాక్షి):** దేశంలో అత్యవసర పరిస్థితిని విధించిన జూన్ 25ను ఇకపై ఏటా 'రాజ్యాంగ హత్యాదినం' గా జరుపుకో వాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయంపై కాంగ్రెస్ అగ్రనాయ కురాలు ప్రియాంక గాంధీ స్పందిం చారు.మోదీ సర్కార్ తీసుకున్న

మిగతా 2లో..

## ఒకటో తేదీన వేతనాలు ప్రకటనలకే పరిమితం

**మోడల్ స్కూల్ టీచర్లకు అందని జీతాలు**

**మాజీమంత్రి హరీశ్ రావు విమర్శలు**



**హైదరాబాద్(జనంసాక్షి):** ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఆచరణలో మాత్రం

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
14.07.2024



# షాక్‌పై భారాసకు మరో షాక్

నడుస్తున్నట్లు తెలుస్తోంది. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో గాంధీ చేరారు. ఉదయం 10 గంటలకు జూబ్లిహిల్స్‌లోని సీఎం నివాసంలో ఎమ్మెల్యే... కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అరికపూడి గాంధీతో పాటు పలువురు కార్పోరేటర్లు, నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ఆదివారంఎమ్మెల్సీ నవీన్ కుమార్ రావు కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. అరికెపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరగా, సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పలువురు అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో హస్తం పార్టీలో చేరిన భారాస ఎమ్మెల్యేల సంఖ్య 9కి చేరింది. ఇప్పటికే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్, భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరారు. అరికెపూడి గాంధీతో పాటు పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్.. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత వలసలతో హస్తం పార్టీ దూకుడు పెంచింది. ఓ వైపు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల చేరికలతో శాసనసభ, మండలిలో తన బలాన్ని పెంచుకుంటున్న కాంగ్రెస్ అటు జీహెచ్ఎంసీ కౌన్సిల్ లోనూ కార్పొరేటర్లను చేర్చుకుని నగరంపై పట్టు సాధించాలని చూస్తోంది. ఈ క్రమంలోనే పలువురు కార్పొరేటర్లను కాంగ్రెస్ లో చేర్చుకుంటుంది. దీంతో జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో బీఆర్ఎస్ కార్పొటర్ల సంఖ్య 56 నుంచి 41 కి చేరింది. జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో ప్రస్తుతం కాంగ్రెస్ కార్పొరేటర్లు సంఖ్య 3 నుంచి 25 కు చేరింది. బీజేపీ కార్పొరేటర్ల సంఖ్య 39కి చేరింది

### అమరవీరుడి భార్యపై

# అభ్యంతరకర పోస్టు

**జాతీయ మహిళా కమిషన్ ఫిర్యాదు**

**అసభ్యకర పోస్ట్ పెట్టిన అహ్మద్‌పై కేసు నమోదు**

**న్యూఢిల్లీ,జూలై13(జనంసాక్షి):**అమరవీరుడి భార్యపై అభ్యంతరకర పోస్టు పెట్టిన ఓ నెటిజన్‌పై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. శనివారం దీనిపై కేసు నమోదైంది. జాతీయ మహిళా కమిషన్ చేసిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. ఆ కామెంట్లు చేసిన నెటిజన్ అకౌంట్ వివరాల కోసం సంబంధిత సోషల్ మీడియా సంస్థను సంప్రదించినట్లు తెలిపారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన భారత సైనికుడు అంశుమాన్ సింగ్ త్యాగానికి గుర్తుగా భారత ప్రభుత్వం కీర్తి చక్ర అవార్డును ప్రకటించింది. ఇటీవల ఆయన సతీమణి స్మృతిసింగ్ రాష్ట్రపతి చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఆ వీడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో యావత్ భారతదేశం అమరవీరుడి కుటుంబాన్ని కీర్తించింది. అవార్డు స్వీకరించే సమయంలో స్మృతి ముఖం చూసిన దేశ ప్రజల కళ్లూ చెమర్చాయి. కానీ కొందరు మాత్రం ఆ వీడియోపై అభ్యంతరకర కామెంట్లు పెట్టడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఢిల్లీకి చెందిన అహ్మద్ అనే వ్యక్తి అసభ్యకరంగా చేసిన కామెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు జాతీయ మహిళా కమిషన్ ను కోరారు. దీనిపై స్పందించిన మహిళా కమిషన్ ఆ యువకుడి చర్యను తీవ్రంగా ఖండించింది. ఢిల్లీ పోలీసులు తక్షణమే అతడిని అరెస్టు చేయాలని ఆదేశించింది. ఈ క్రమంలోనే ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 26వ బెటాలియన్ పంజాబ్ రెజిమెంట్‌కు చెందిన కెప్టెన్ అంశుమాన్ సింగ్ గతేడాది జులై 19న విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారు. సియాచిన్‌లో వారు ఉంటున్న బేస్ క్యాంప్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో చిక్కుకొన్న జవాన్లను కెప్టెన్ ధైర్యంగా కాపాడి బయటకు తీసుకొచ్చారు. అగ్నికీలలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తూ తీవ్ర గాయాలపాలై మరణించారు. ఆయన శౌర్యానికి గుర్తుగా కేంద్ర ప్రభుత్వం కీర్తిచక్ర అవార్డును అందించింది.

# లారీని ఢీకొన్న అంబులెన్స్

**బెంగాల్‌లో రోడ్డు ప్రమాదం..ఆరుగురు మృతి,**

**జనంసాక్షి:**బంగాల్ లో లారీని అంబులెన్స్ ఢీకొన్న ఘటనలో ఆరుగురు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సిమెంట్? లోడుతో వెళ్తున్న లారీని ఓ అంబులెన్స్ ఢీ కొనడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కొద్ది రోజుల క్రితం కడుపు నొప్పితో ఘటల్ ఆస్పత్రిలో చేరిన ఓ రోగిని శుక్రవారం రాత్రి మేదీనిపుర్‌కు అంబులెన్స్‌లో తరలిస్తున్నారు. కేశపుర్ పంచమి సమీపంలోకి రాగానే అంబులెన్స్, సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీని ఢీ కొట్టింది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు సహా ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారిలో ముగ్గురు మహిళలు ఉన్నారు. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. శవ పరీక్ష నిమిత్తం మృతదేహాలను ఆస్పత్రికి పంపించారు. అంబులెన్స్‌లో డ్రైవర్‌తో సహా మొత్తం 8 మంది ఉన్నారని పోలీసులు తెలిపారు.


**80 ఏళ్ల వృద్ధురాలికి పెన్షన్ వాపస్ నోటీసులు**

# కాంగ్రెస్ సర్కార్‌వి వింత చేష్టలు

**కెటిఆర్ ఎద్దేవా..**

**హైదరాబాద్,జూలై13(జనంసాక్షి):**హామీల అమలు, సంక్షేమ పథకాలు ఇవ్వడం పక్కనపెట్టి.. ఇతర పార్టీల నేతల్ని చేర్చుకోవడంపైనే సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫోకస్ చేస్తున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడినట్టు తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ సెటైర్స్ పేల్చారు. తాము వస్తే కొత్తగా అనేక పథకాలు ఇస్తామని, ఇదివరకే ఉన్న సంక్షేమ పథకాలకు వచ్చే డబ్బును పెంచుతామని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్దిదారుల నుండి సొమ్మును వెనక్కి తీసుకుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో లబ్దిదారుల నుండి సొమ్మును వెనక్కు రాబట్టే వింత చేష్టలు కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏవో కారణాలు చెబుతూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్దిదారుల నుండి డబ్బును ప్రభుత్వానికి వెనక్కు పంపాలని నోటీసులు ఇస్తోందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన 80 ఏళ్ల ముసలమ్మ దాసరి మల్లమ్మకు ఆసరా పెన్షన్ కింద వచ్చిన ఒక లక్షా రూ.72 వేలు వెనక్కు కట్టాలని నోటీసులు ఇచ్చారు. ఒంటరి మహిళ, పక్షవాతంతో బాధపడుతూ ఉన్న ఇలాంటి వృద్ధుల నుంచి గతంలో కేసీఆర్ సర్కారు ఇచ్చిన ఆసరా పెన్షన్ సొమ్మును తిరిగి లాక్కోవడానికి ప్రయత్నించడం అమానవీయమని అన్నారు

# ఇంజినీరింగ్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్




విద్యార్థులతో పోటీ పడే విధంగా టెక్ని కల్ కోర్సులు సిలబస్ మారాలని రేవంత్ రెడ్డి కోరారు. ప్రభుత్వానికి భేషజాలు లేవు,నిరుద్యోగులకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. నోటిఫికేషన్ల ప్రకారమే ప్రభుత్వం పరీక్షల నిర్వహణ ఉంటుందని అన్నారు. విద్యాసంస్థలు రాజకీయ పునరావాస కేంద్రా లుగా మారకూడదు అనేదే మా ప్రభుత్వ విధానమని వివరించారు. ప్రపంచంలో అద్భుతాలు సృష్టించేది ఇం జనీర్లు మాత్రమేనని... సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులను ప్రస్తుతం కాలేజీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంక్షేమమే ఫస్ట్ ప్రియారిటీగా ఉందని ఆ తర్వాతే అభివృద్ధి అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఏఐ సమ్మిట్ హైదరాబాద్ - 2024 లోగోను విడుదల చేశారు.ఇంజనీరింగ్ కాలేజీలు అంటే నిరుద్యోగులను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలుగా ఉండకూడదని సిఎం సూచించారు. గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించలేదని.. ఈ అకాడమిక్ ఈయర్ నుంచి బకాయిలు లేకుండా ఫీజు రీయింబర్స్ చెల్లిస్తామన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకొచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో నాడు ఐడిపిఎల్‌ను ఇందిరా గాంధీ పెట్టడం వల్లే నేడు ఫార్మారంగం అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరవాత హైదరాబాద్‌లో ఫార్మా రంగం బాగా అభివృద్ధి చెంది, కోవిడ్ వ్యాక్సిన్ ఉత్పత్తి చేసే స్థాయికి ఎదిగామని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశానికి అత్యంత అవసరమైంది సివిల్ ఇంజినీరింగ్. కొన్ని కళాశాలల్లో సివిల్ ఇంజినీరింగ్‌ను లేకుండా చేసే విధంగా ప్రణాళికలు చేస్తున్నారు. కళాశాలల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులను కచ్చితంగా నడపాలి. ఈ కోర్సులు లేకపోతే దేశం ప్రమాదాన్ని ఎదుర్కొంటుందని హెచ్చరించారు. గత సీఎంలు తీసుకున్న విధానాల వల్ల మనం ఐటీ, ఫార్మా రంగాల్లో ముందున్నాం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని కోర్సులు ఉండాలి. ఫార్మా, ఐటీ తర్వాత ఏఐ ప్రపంచాన్ని నడిపించ బోతోంది. రాష్ట్రంలోని కళాశాలల్లో ఏఐకి సంబంధించిన కోర్సు ప్రవేశపెట్టాలి. ప్రభుత్వం కూడా అందుకు ప్రోత్సహిస్తుంది. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అటానమస్ హోదా ఇస్తాం. ప్రపంచంతోనే పోటీ పడే విధంగా మనం తయారు కావాలి. మా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకా శాలు కల్పించేందుకు కృషి చేస్తోంది. అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది' అని సీఎం వివరించారు. 2030 నాటికల్లో ఐటీ రంగంలో కర్ణాటకని అధిగమిస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో ఏఐ సిటీని నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. మంచి సలహాలు ఇస్తే అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని శ్రీధర్ బాబు విద్యావేత్తలను కోరారు. రాబోయే రోజుల్లో సాఫ్ట్ వేర్ రంగంలో మనమే ముందుంటామని మంత్రి అన్నారు. జేఎన్‌టీయూ వీసీ వెంకటేశం, ఇంజినీరింగ్ కాలేజీల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

### హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక గ్లోబల్ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సు

కార్యదర్శి జయేశ్ రంజన్ తో పాటు ఐటీ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ గ్లోబల్ అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సదస్సును హైదరాబాద్ వేదికగా నిర్వహించటం గర్వంగా ఉందని అన్నారు. సాంకేతిక ఆవిష్కరణలతో మన రాష్ట్రాన్ని మరింత ముందంజలో ఉంచేందుకు ఈ సదస్సు దోహద పడుతుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కృత్రిమ మేథా రంగ నిపుణులు, ఐటీ ఆవిష్కర్తలెందరినీ ఈ సందర్భంగా హైదరాబాద్ కు ఆహ్వా నిస్తు న్నామని చెప్పారు. 'మేకింగ్ ఏఐ వర్క్ ఎవ్రీ వన్..' అనే ఇతి వృత్తంతో ఈ ఏడాది సదస్సును ఏర్పాటు చేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమాజానికి ఎలా ప్రయోజనం చేకూరుస్తుందో.. ఎలా సాధికారత కల్పిస్తుందో అన్వేషించటమే లక్ష్యంగా ఈ సదస్సు జరుగుతుంది. దాదాపు రెండు వేల మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్?బాబు మాట్లాడుతూ ఈ సదస్సు ఏఐ పరిజ్ఞానంతో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, ప్రపంచంలో ఉన్న సవాళ్లను పరిష్కరించేందుకు వీలుగా ఏఐ సామర్థ్యాలను అన్వేషించేందుకు ఈ సదస్సు కీలక వేదికగా ఉపయోగ పడుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో జరిగే ఈ సదస్సు అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ రంగంలో తెలంగాణ భవిష్యత్తుకు, కొత్త ప్రాజెక్టులకు నాంది పలుకనుంది. ఈ సదస్సుకు సంబంధించిన వెబ్‌సైట్‌ను త్వరలోనే ప్రారంభించనున్నారు.






# డ్రగ్స్ నిర్మూలనకు సహకరించండి

కారణం.చిన్నారుల మానసిక దృఢత్వానికి ఉమ్మడి కుటుంబం తోడ్పడుతుంది..పిల్లలను మానసికంగా సంసిద్ధం చేయాల్సిన అవసరం ఉంది.ఇందుకోసం పిల్లలకు సోషల్ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ నేర్పించాల్సిన అవసరం ఉంది.డ్రగ్స్ నిర్మూలనపై సీరియస్ గా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది...స్కూల్స్,కాలేజెస్ లో సబ్జెక్ట్ నేర్పించడమే కాదు... మోరల్ పోలీసింగ్ కూడా నేర్పించాలి.పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించే వ్యవస్థ ఉండాలని నిర్వాహకులకు సూచించాం..స్కూళ్లు, కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అవసరం ఎంతో ఉంది..పోలీసులకు సమాచారం చేరవేసేలా వ్యవస్థను తయారు చేసుకుంటే.. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చవచ్చు.డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోను ఏర్పాటు చేసింది.డ్రగ్స్ పై ప్రభుత్వం యుద్ధమే ప్రకటించింది.మీ అన్నగా పిలుపునిస్తున్నా... డ్రగ్స్ నిర్మూలనకు సహకరించండి.ఉద్యమాల గడ్డ తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి. అన్ని ఇంటర్ , డిగ్రీ కళాశాలల్లో కేరళ మాదిరిగా మోరల్ పోలీసింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నా... మోరల్ పోలీసింగ్ తో అన్ని రకాల సమస్యలను పరిష్కరించొచ్చు..రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలని నిర్ణయించింది.ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్ లో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది.ప్రజాప్రతినిధి అనేది అత్యంత పవిత్రమైన బాధ్యత...ప్రజా సమస్యలపై ఫోకస్ గా పనిచేయడం వల్లే నేను ఈ స్థాయికి చేరా..సమస్యలకు భయపడి పారిపోవద్దు... నిలబడి సమస్యలపై పోరాడాలి.జీవితంలో ఫోకస్ గా పనిచేయండి.. లక్ష్యాలను సాధిస్తారు. నరేంద్రమోదీకైనా, బిల్ గేట్స్ కైనా, రేవంత్ రెడ్డికైనా రోజుకు 24 గంటలే..రోజుకు 16గంటలు మీరు ఎంత ఫోకస్ గా పని చేస్తారో... అది మీ లక్ష్యాన్ని అంత చేరువ చేస్తుంది..మన జీవితం మన చేతుల్లోనే ఉంది... మన జీవితాన్ని ఎలా డిజైన్ చేసుకోవాలో మన చేతుల్లోనే ఉంటుంది..గొప్ప వ్యక్తులు ఎవరూ గొప్ప కుటుంబాల నుంచి రాలేదు..ఎవరూ ఎవరికంటే తక్కువ కాదు" అని అన్నారు.

# బైడెన్‌కు ప్రపంచ నేతల మద్దతు

వాషింగ్టన్(జనంసాక్షి):అమెరికా అధ్యక్ష రేసులో ఉన్న జో బైడెన్ వయసు ఎన్నికల్లో కీలకాంశంగా మారింది. ఆయన దిగిపోవాలని స్వపక్షం నేతలే డిమాండు చేస్తున్నారు.ఈనేపథ్యంలో ఆయనకు ప్రపంచస్థాయి నేతల నుంచి మద్దతు దక్కింది. మూడు రోజుల పాటు జరిగిన నాటో దేశాధినేతల సదస్సులో వారు ఆయన్ను గమనించారు.రేసు నుంచి బైడెన్ వైదొలగాలంటూ వస్తోన్న విమర్శలపై బ్రిటన్ కొత్త ప్రధాని కీర్ స్టార్మర్ మాట్లాడుతూ.. "తమ అధ్యక్షుడిగా ఎవరుండాలో అమెరికా ప్రజలు నిర్ణయించుకోవాలి. చర్చల సమయంలో ఆయన మంచి ఫామ్‌లో కనిపించారు" అని అన్నారు. "డిన్నర్‌లో భాగంగా బైడెన్‌తో సుదీర్ఘంగా మాట్లాడాను. బాధ్యతాయుతమైన అధ్యక్షుడిని చూశాను. ఆయనకు తెలిసిన విషయాలపై మంచి స్పష్టతతో ఉన్నారు. కొన్నిసార్లు పొరపాట్లు జరుగుతుంటాయి. అలా నాక్కూడా జరిగాయి. భవిష్యత్తులోనూ అలా జరగొచ్చు" అని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మేక్రాన్ అభిప్రాయపడ్డారు. జర్మనీ అధ్యక్షుడు ఒలాఫ్ స్కాల్జ్ కూడా ఇదే తరహాలో స్పందించారు. "మీరు ఒక వ్యక్తిని తదేకంగా గమనిస్తే.. ఆ పొరపాట్లు ఎక్కువగా కనిపిస్తుంటాయి" అని వ్యాఖ్యానించిన ఆయన అవేం పెద్ద విషయాలు కాదన్నారు.ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన టీవీ చర్చలో తడబడిన బైడెన్.. వాషింగ్టన్‌లో జరిగిన నాటో శిఖరాగ్ర సదస్సు సందర్భంగా కూడా తన పొరపాట్లను కొనసాగించారు. ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ అనబోయి ట్రంప్ అన్నారు. అలాగే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని పుతిన్ అంటూ పరిచయం చేశారు. 81 ఏళ్ల వయసులో బైడెన్ మానసిక సామర్థ్యం సన్నగిల్లుతోందని విమర్శలు వస్తోన్న తరుణంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. తాను రేసు నుంచి వైదొలగనని, ట్రంప్ ప్రమాదకర ముప్పు అని తాజా ఎన్నికల ర్యాలీలో అమెరికన్ పౌరులను బైడెన్ హెచ్చరించారు.



# ఒకటో తేదీన వేతనాలు ప్రకటనలకే పరిమితం

అలసత్వం ప్రదర్శిస్తున్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నమనే మాటలు కేవలం పత్రికా ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నాయని తెలిపారు. మోడల్ స్కూల్ టీచర్లకు గత 7 నెలల నుండి ఏ నెలలో కూడా 1వ తేదీన వేతనాలు చెల్లించకపోవడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిదర్శనం అని మండిపడ్డారు. ఈనెల 13 రోజులు గడిచినప్పటికీ మోడల్ స్కూల్స్ రెగ్యులర్ టీచర్స్ జీతాలు అందక అనేక ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నెల 8వ తేదీన సగం మంది ఉద్యోగులకు మాత్రమే వేతనాలు చెల్లించిన సర్కారు, రంగారెడ్డి, నిజామాబాద్, వనపర్తి, సూర్యపేట, సంగారెడ్డి, సిద్దిపేట, సిరిసిల్ల, పెద్దపల్లి మొత్తం 8 జిల్లాలో పని చేస్తున్న వెయ్యి మందికి పైగా రెగ్యులర్ టీచర్లకు ఇంకా వేతనాలు చెల్లించలేదు. వీరితో పాటు మోడల్ స్కూల్స్‌లో పని చేసే ఔట్ సోర్సింగ్, హవర్లీ బేస్డ్ టీచర్స్ (ఊః÷) దాదాపు 2వేల మందికి ప్రభుత్వం వేతనాలు చెల్లించలేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులను గౌరవించి ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేసే గెస్ట్ లెక్చరర్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పడం బాధాకరం అని హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి రాగానే రూ. 42 వేల వేతనం చెల్లిస్తామని అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ పార్టీ, వారి ఉద్యోగ భవిష్యత్‌ను దెబ్బతీసేలా కేవలం మార్చి 31 నుంచి జులై 31 వరకే కొనసాగింపు ఉత్తర్వులు ఇవ్వడం దుర్మార్గం. ఇందులో ఏప్రిల్, మే నెలల్లో సెలవులే ఉండగా, కేవలం జూన్, జులై నెలకు మాత్రమే పొడిగింపు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఈ నిర్ణయం వల్ల గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న1654 మంది గెస్ట్ లెక్చరర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకమయ్యే పరిస్థితి వచ్చింది అని హరీశ్‌రావు తెలిపారు. విద్యాసంవత్సరం మధ్యలో ఉద్యోగాలు నిలిపివేస్తే, ఎలా బతికేది అని లెక్చరర్లు, వారి కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి విద్యాసంవత్సరానికి పొడిగింపు ఉత్తర్వులు ఇచ్చింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. గెస్ట్ లెక్చరర్ల వ్యవస్థను ఎత్తేసేందుకు కుట్ర చేస్తున్నట్లు వారు ఆందోళనలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం స్పందించి సమస్యలు పరిష్కరించాలి. అభయహస్తం మేనిఫె స్టోలో హామి ఇచ్చినట్లుగా గెస్ట్ లెక్చరర్లకు భరోసా ఇవ్వడంతో పాటు, నెలకు రూ. 42 వేల వేతనం చె ల్లించి, విద్యాసంవత్సరం చివరి వరకు ఉద్యోగ కాలాన్ని పొడగించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



### రాజ్యాంగాన్ని రాజకీయంగా వాడుకోవడం

# బీజేపీకి అలవాటే..

చర్యలపై మండిపడ్డారు. రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చి ప్రతికూల రాజకీయా లకు పాల్పడేవారు ఇలా చేయడంలో వింతేమీ లేదని అని విమర్శలు గుప్పించారు."దేశంలోని గొప్ప వ్యక్తులు కలిసికట్టుగా స్వాతంత్ర్యాన్ని మాత్రమే కాకుండా రాజ్యాంగాన్ని రూపొందించుకున్నారు. కానీ, కేంద్రంలోని మోదీ సర్కార్ ఎప్పటి నుంచో రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నిస్తోంది. దాన్ని రద్దు చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ప్రతికూల రాజకీయాలకు పాల్పడేవారు 'సంవిధాన్ హత్యాదివస్' ప్రకటించడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. రాజ్యాంగంపై విశ్వాసం ఉన్నవారు మాత్రమే పరిరక్షణ కోసం పోరాడుతున్నారు" అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.నాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 1975 జూన్ 25న దేశంలో ఎమర్జెన్సీ విధించిన సంగతి తెలిసిందే. ఆమె ప్రజాస్వామ్యం గొంతు నులిమేశారని.. కారణం లేకుండా లక్షలాది మందిని జైల్లో పెట్టారని ఎన్డీయే సర్కార్ గుర్తు చేసింది. ఆ చీకటి రోజులకు నిరసనగా ఇక నుంచి ఏటా జూన్ 25ను 'సంవిధాన్ హత్యాదివస్'గా నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. దీనిపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇదంతా ప్రధాని మోదీ ఆధ్వర్యంలో జరుగుతున్న మరో కపట ప్రచార ఎత్తుగడ అని పేర్కొంది.

# దద్దరిల్లిన గాజా..

**హమాస్ మిలిటరీ చీఫ్ లక్ష్యంగా దాడులు ఇజ్రాయెల్ దాడులు**

**71 మంది మృతి!.. మరో 289 మందికి గాయాలు**

యూనిస్‌లోని అల్–మువాసీలో తాజా దాడులు జరిగినట్లు గాజా ఆరోగ్య విభాగం తెలిపింది. ఉత్తర రఫా నుంచి ఖాన్ యూనిస్ వరకు విస్తరించి ఉన్న ఈ ప్రాంతంలో ప్రస్తుతం వేలాదిమంది పాలస్తీనీయులు ఆశ్రయం పొందుతున్నారని వెల్లడించింది. ఇజ్రాయెల్ సైన్యమే గతంలో ఈ ప్రాంతాన్ని సేఫ్ జోన్‌గా గుర్తించి, నిరాశ్రయులు అక్కడే ఆశ్రయం పొందాలని సూచించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. గత ఏడాది ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపు దాడుల వెనుక ప్రధాన సూత్రధారి మహమ్మద్ డెయిఫేనన్న వాదనలు ఉన్నాయి.

# రైల్వేకోచ్ ఫ్యాక్టరీ హామీ ఏమైంది?

చిన్న పరిశ్రమ. ఏపీకి రూ.60 వేల కోట్లు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం. అక్కడో ప్రాంతీయ పార్టీని గెలిపించినందుకే అవన్నీ వచ్చాయి. చంద్రబాబు, తెదేపా అవసరం ఉంది కాబట్టే మోదీ అలా చేశారు. తెలంగాణకు కూడా ఇవ్వాల్సినవి తప్పకుండా ఇవ్వాలి. అందరినీ సమానంగా చూడాల్సిన భాజపా ఇచ్చిన హామీని ఎందుకు నిలబెట్టుకోవడం లేదు" అని వినోద్ ప్రశ్నించారు.

### సోనియాతో హేమంత్ సోరెన్

# దంపతుల భేటీ

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తిరిగి పదవీ బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజులకు శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్ సోనియా గాంధీతో భేటీ అయ్యారు. భార్య కల్పనతో కలసి హేమంత్ సోరెన్ ఢిల్లీలో 10 జన్‌పథ్ నివాసంలో సోనియాతో సమావేశం అయ్యారు. ఇది మర్యాదపూర్వక సమావేశమేనన్న సోరెన్ లోక్‌సభ ఎన్నికల తరువాత, తాను జైలులో నుంచి విడుదల అయిన పిమ్మట సోనియాను కలుసుకోలేదు కనుక ఆమెతో భేటీ కోసం వచ్చినట్లు తెలియజేశారు. ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల గురించి సోనియాతో చర్చించారా అని విలేకరులు ప్రశ్నించినప్పుడు, 'ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి చర్చలు కొనసాగుతాయి/ ఎన్నికల గురించి చర్చించలేదు' అని సోరెన్ సమాధానం ఇచ్చారు. 'భారతీయులు అత్యంత సున్నిత మనస్కులు, సహనశీలురు. వారు వీలైనంత వరకు సహనం వహిస్తారు. సహనం కోల్పోతే వోటింగ్ ద్వారా తమ మాట వినిపిస్తారు' అని ఆయన చెప్పారు, ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌కు కూడా త్వరలో బెయిల్ మంజూరు అవుతుందని సోరెన్ ఆశాభావం వెలిబుచ్చారు. భూ కుంభకోణంతో ముడిపడిన మనీ? లాండరింగ్ కేసు సందర్భంగా ఇడి జనవరి 31న అరెస్టు చేయడానికి ముందు జెఎంఎం ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడు హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. జైలులో సుమారు ఐదు మాసాలు గడిపిన అనంతరం సోరెన్ బెయిల్ సంపాదించి ఈ నెల 4న తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ శనివారం ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్‌తో కూడా సమావేశం అయ్యారు. ఢిల్లీ సిఎం అధికార నివాసంలో జరిగిన ఆ సమావేశానికి ఆప్ రాజ్యసభ ఎంపి సంజయ్ సింగ్ కూడా హాజరయ్యారు. 'నియంతృత్వానికి వ్యతిరేకంగా ఇండియా సంఘటితంగా ఉంది' అనే వ్యాఖ్యతో ఆప్ ఆ సమావేశం వీడియోను 'ఎక్స్'లో పోస్ట్ చేసింది.

# ఒడిశా బస్సు దుర్ఘటనపై బండి సంజయ్ ఆరా

- ఒడిశా అధికారులతో మాట్లాడిన హెూంమంత్రిత్వశాఖ కార్యాలయం
- గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచన



హైదరాబాద్, జూలై 13 (జనంసాక్షి) : ఒడిశాలో జరిగిన బస్సు దుర్ఘటనపట్ల కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బండి సంజయ్ ఆదేశాల మేరకు ఢిల్లీలోని హెూంమంత్రిత్వ శాఖ కార్యాలయం ప్రమాద ఘటన, గాయపడిన ప్రయాణీకుల పరిస్థితిపై మయూర్ బంజ్ జిల్లా మెజిస్ట్రేట్ తోపాటు సీడీఎంఓ, ఆసుపత్రి సూపరిండెంట్ తోపాటు మెడికల్ కాలేజీ అధికారులతో ఆరా తీసింది. ఈ ఘటనలో ముగ్గురు మరణించగా, 6గురు తీవ్రంగా గాయపడగా, మరో 14 మందికి గాయాలయ్యాయని ఆసుపత్రి అధికారులు వెల్లడించారు. ప్రమాదంలో మరణించిన వారి మృత దేహాలను తక్షణమే వారి స్వస్థలానికి తరలించాలని, గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని ఈ సందర్భంగా హెూంమంత్రిత్వ శాఖ కార్యాలయం కోరింది.

# ప్రయివేట్ కోచింగ్ సెంటర్ల మాఫియాను కట్టడి చేయాలి

- నిరుద్యోగులు ప్రభుత్వ స్టడీ సర్కిల్స్ ను వినియోగించుకోవాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ కాప్రా జూలై 13 (జనంసాక్షి) : పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ కోచింగ్ సెంటర్లను కట్టడి చేయాలని, నిరుద్యోగులు స్టడీ సర్కిల్స్ ను వినియోగించుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ అన్నారు. ఉప్పల్ మండల సమావేశం ఈసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో నిర్వహించారు. ఈ సమావేశం లో నెర్లకంటి శ్రీకాంత్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల ఆగడాలు అధికమయ్యాయని, ఒక్కో సెంటర్లలో లెక్కకు మించి, ఒకే గదిలో నిరుద్యోగులకు కోచింగ్ ఇస్తున్నారని వారు అన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ అభ్యర్థుల నుండి అధిక ఫీజులను వసూళ్లు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నో ఏళ్ళుగా ఉద్యోగ నోటిఫికేషన్ ల కోసం వేచి చూసి, పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులు చేదు అనుభవాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వేల రూపాయలు కోచింగ్ ల పేరిట వసూళ్లు చేస్తున్నా నిరుద్యోగులకు, మెరుగైన సేవలు అందించడంలో విఫలం అవుతున్నారని ధ్వజమెత్తారు. అదే విధంగా నేడు కొన్ని పోటీ పరీక్షలను వాయిదా వేయాలని, నిరుద్యోగులు కోరుతున్నారని, అయితే మెజారిటీ అభ్యర్థుల నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని వారు కోరారు. కొన్ని కోచింగ్ సెంటర్ల యాజమాన్యాలు నిరుద్యోగులను పావులుగా వాడుకుని వారి భవిష్యత్ ను అంధకారంలోకి నెట్టి వేయడానికి కుటిల నీచ పద్ధతులను ఎంచుకుంటున్నారని, వాటి పట్ల నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా ఉన్న స్టడీ సర్కిల్స్ ను వినియోగించుకోవాలని వారు సూచించారు. ఈ స్టడీ సర్కిల్స్ లో ఉచితంగా మెటీరియల్స్ పంపిణీ చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, నోటిఫికేషన్ ల ద్వారా ఉద్యోగాలను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు గిరిబాబు, చంద్రశేఖర్, రవి కుమార్, స్వప్న, సంధ్యారాణి, కిరణ్, ప్రణవ్, సూర్య, భరత్ పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఉన్న పవర్ వల్లనే రిఫైనరీ

- తెలంగాణకు మొండిచేయి చూపిన కేంద్రం
- ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన ఒరిగేదేమీ లేదు
- మాజీ ఎంపి వినోద్ కుమార్ విమర్శలు



హైదరాబాద్, జూలై 13 (జనంసాక్షి) : 8 మంది ఎంపీలను గెలిపించినా బీజేపీ తెలంగాణ ప్రజలకు మొండి చేయి చూపిస్తోందని మాజీ ఎంపి , బిఆర్ఎస్ నేత వినోద్ కుమార్ విమర్శించారు. తెలంగాణకు కేంద్రం ఐటీఐఆర్ ఇవ్వలేదని.. కేసీఆర్ కొత్తగా జిల్లాలు ఏర్పాటుచేస్తే ఒక్క నవోదయ విద్యాలయం కూడా ఇవ్వలేదని బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. ఎన్నికల తర్వాత బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాజకీయాల గురించి తప్ప రాష్ట్ర అభివృద్ధిపై ఒక్క చర్చ లేదని అన్నారు. ఏపీకి ఆయిల్ రిఫైనరీ ఇచ్చినట్లుగానే.. తెలంగాణకు విభజన చట్టంలో పేర్కొన్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్‌లో గెలిచి వేరే పార్టీలో చేరుతున్న వాళ్లను చూసి బాధ పడాల్సిన పనిలేదని మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ అన్నారు. వాళ్లు అప్పుడు అభివృద్ధి కోసమే బీఆర్‌ఎస్‌లో చేరుతున్నామని చెప్పారని.. ఇప్పుడు కూడా అదే చెప్పి పార్టీ మారుతున్నారని విమర్శించారు. పార్టీలు మారే ఎమ్మెల్యేలపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వాళ్లు తిరిగి వస్తామంటే ప్రజలు రానివ్వరని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. త్వరలోనే పార్టీ సమావేశాలు పెట్టుకుందామని.. కొత్తతరం నేతలను కేసీఆర్ ప్రోత్సహిస్తారని చెప్పారు. బీజేపీకి కేంద్రంలో సొంతంగా మెజారిటీ రాలేదని బీఆర్‌ఎస్ నేత, మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్ అన్నారు. టీడీపీ, జేడీయూ తదితర పార్టీల మద్దతుతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిందని తెలిపారు. ఏపీ విభజన చట్టంలో ఉన్న అంశాలపై ఇటీవల చంద్రబాబు ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రధాని మోదీతో మాట్లాడారని చెప్పారు. ఆ తర్వాత విభజన చట్టం షెడ్యూల్ 13లో ఉన్న పెట్రో, కెమికల్, ఆయిల్ రిఫైనరీ హబ్ ఏపీకి ఇస్తున్నట్లుగా ప్రముఖ పత్రికలో వార్తలు వచ్చాయని అన్నారు. ఇదే షెడ్యూల్ 13లో తెలంగాణకు కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఉందని తెలిపారు. పదేళ్లుగా అడుగుతున్నా తెలంగాణకు ఏమీ ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఏపీలో పెట్రో కెమికల్స్ రిఫైనరీ ఏర్పాటుకు తాము వ్యతిరేకం కాదని.. మాకు రావాల్సినవి కేంద్రం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నామని బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ తెలిపారు. చంద్రబాబుపై కేంద్రం ఆధార పడింది కాబట్టే ఏపీకి పెట్రో, కెమికల్ హబ్ ఇస్తున్నారని.. ఇక్కడ తెలంగాణపై ఆధారపడలేదు కాబట్టే ఏమీ ఇవ్వడం లేదా అని ప్రశ్నించారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం 30 ఏళ్లుగా పోరాటం జరుగుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అదే మోదీకి ఏపీలో సొంతంగా సీట్లు వచ్చి ఉంటే అక్కడ కూడా ఏమీ ఇచ్చేవాళ్లు కాదని విమర్శించారు. ఏపీలో ప్రాంతీయ పార్టీ గెలిచింది కాబట్టే చంద్రబాబు అడిగినవన్నీ ఇస్తున్నారని అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బోయిన్‌పల్లి వినోద్ కుమార్ తెలిపారు. కొన్నిసార్లు కొన్ని కారణాలతో ఓడిపోతుండవచ్చని ఆయన అన్నారు. వచ్చే ఐదేళ్ల తర్వాత బీఆర్ఎస్ బ్రహ్మాండమైన మెజార్టీతో మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



# తాగునీటి కోసం మహిళల ధర్నా

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): భూపాలపల్లి మున్సిపల్ పరిధి వేశాలపల్లిలో త్రాగునీటి కోసం శనివారం మహిళలు ధర్నా చేసి, నిరసన వ్యక్తం చేశారు. వివరాలిలా ఉన్నాయి. భూపాలపల్లి మున్సిపల్ పరిధి వేశాలపల్లిలో గత ప్రభుత్వం 500 డబుల్ బెడ్రూం ఇండ్లను నిరుపేదలకు కేటాయించారు. అయితే ఇండ్లలో తాగునీరు సౌకర్యం లేక పోవడంతో రోడ్డుపై ఖాళీ బిందెలతో ధర్నా చేశారు. త్రాగునీటి కోసం మిషన్ భగీరథ నీళ్లను ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల చుట్టుపక్కల ప్రహరీ గోడ నిర్మించాలని, మురికి కాల్వలను క్లీన్ చేయాలని, కాలినీలో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, అన్ని సౌకర్యాలను కల్పించాలని ఈ సందర్భంగా బాధిత మహిళలు కోరారు.

# హైదరాబాద్‌లో రెచ్చిపోతున్న రౌడీమూక

- కిడ్నాప్ కేసులో పోలీసులపైకి దాడికి రౌడీల యత్నం



హైదరాబాద్, జూలై 13 (జనంసాక్షి) : హైదరాబాద్‌లో రౌడీ మూకలు, దొంగల ముఠాలు రెచ్చిపోతు న్నాయి. వారి ఆగడాలను అడ్డుకునేందుకు యత్నించిన పోలీసులపైనే దాడులకు తెగబడుతున్నాయి. ఇటీవల అంబర్‌పేట వద్ద పార్థి గ్యాంగ్ ముఠా సభ్యులను పట్టుకోవడానికి పోలీసులు యత్నించగా.. నిందితులు కత్తులతో దాడి చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి మరీ వారిని అరెస్టు చేశారు. మరో రౌడీ మూక గండిపేట బృందావన్ కాలనీలో పోలీసులపై దాడికి యత్నించింది. గురువారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ కిడ్నాప్ కేసులో నిందితులను పట్టుకునేం దుకు వెళ్లగా ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులపై కత్తులు, హాకీస్టిక్స్‌తో రౌడీ మూక దాడికి యత్నిం చింది. వారిని కట్టడి చేయడానికి అక్కడున్న పోలీసులు స్టేషన్‌కు సమాచారం ఇచ్చి అదనపు బలగాలను రప్పించారు. దీంతో రౌడీ మూక పరార య్యేందుకు యత్నించింది. పారిపో తున్న వారిలో నలుగురిని పోలీసులు పట్టుకున్నారు. భూ వివాదం నేపథ్యంలో ఈ నెల 10న నరేందర్, ప్రవీణ్‌ను ఈ ముఠా సభ్యులు కిడ్నాప్ చేశారు. రూ.25 కోట్ల విలువైన స్థలంలో వీరు తిష్టవేశారు. దీంతో బాధితులు కబ్జా విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారిని అరెస్టు చేసే సమయం లో ప్రతిఘటన ఎదురైంది. ఎట్టకేలకు అరెస్టు చేసిన వారిని పోలీసులు శుక్రవారం ఉప్పర్‌పల్లి కోర్టులో హాజరు పర్చగా నిందితులకు న్యాయస్థానం ఏడు రోజులు రిమాండ్ విధించింది.

# రియల్టర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

- కన్నకొడుకే కాలయముడని నిర్ధారణ
- ఆస్తికోసం తండ్రిని చంపించిన తనయుడు

హైదరాబాద్, జూలై 13 (జనంసాక్షి) : కన్నకొడుకే తండ్రి పాలిట కాలయముడయ్యాడు. ఆస్తికోసం తండ్రిని ముట్టు పెట్టాడు. చేతికి మట్టి అంటకుండా సుపారీ ఇచ్చి మరీ హత్య చేయించాడు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో సంచలనం సృష్టించిన హత్యకేసు చిక్కుముడిని పోలీసులు ఛేదించారు. రియల్టర్ కమ్మరి కృష్ణను అతడి కుమారుడే హత్య చేయించినట్లు పోలీసులు నిర్ధారించి నిందితుడిని అరెస్టు చేశారు. నిందితుడు మొదటి భార్య కుమారుడని పోలీసులు తెలిపారు. ఆస్తి మొత్తం మూడో భార్యకు రాసిస్తున్నాడనే కక్షతో ఈ దారుణానికి ఒడిగట్టాడని పేర్కొన్నారు. రూ.25 లక్షల సుపారీ ఇచ్చి ముగ్గురితో హత్య చేయించినట్లు వివరించారు. నిందితుల నుంచి 3 కత్తులు, 2 కార్లు, ఓ బైక్ స్వాధీనం చేసుకున్నామని శంషాబాద్ డీసీపీ రాజేశ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. కృష్ణ మొదటి భార్య, ఆమె పిల్లలను పట్టించుకోకుండా రెండో వివాహం చేసుకోగా ఆమె మృతి చెందిన తర్వాత మూడో వివాహం చేసుకున్నాడు. మూడో భార్య పావనికి 16 నెలలు కుమార్తె ఉంది. ఆమె పేరిట దాదాపు రూ.16 కోట్ల విలువచేసే ఆస్తిని కేకే రిజిస్ట్రేషన్ చేశారు. తన తండ్రిని ఇలాగే వదిలేస్తే ఆస్తి మొత్తం పావనికే రాసి ఇస్తాడని ఉద్దేశంతో ఎలాగైనా కృష్ణను చంపాలని అతని కుమారుడు పథకం వేశాడు. కృష్ణ వద్ద పని చేసే అంగరక్షకుడు బాబా శివానంద్ అలియాస్ బాబాకు 25 లక్షలు, ఒక ఇల్లు ఇస్తానని ఆశ చూపాడు. ఇందుకు అంగీకరించిన బాబా శివానంద్ రూ. 2లక్షలు అడ్వాన్స్ తీసుకొని ఈ నెల 10వ తేదిన సాయంత్రం 5.30 గంటలకు బాబా, జీలకర్ర గణెలిష్ అలియాస్ లడ్డు, మైనర్ బాలుడితో కలిసి కమ్మదనంలోని కేకే ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు. జీలకర్ర గణెలిష్, మైనర్ బాలుడు ఇద్దరు కలిసి కమ్మరి కృష్ణ చేతులు వెనక్కి పట్టుకోగా... బాబా తనతో పాటు తెచ్చుకున్న కత్తితో గొంతు కోసి, పొట్టలో పొడిచి పరారయ్యారు. అతని అరుపులు విని పైఅంతస్తులో ఉన్న భార్యవచ్చి కృష్ణను శంషాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. ఈ హత్యపై మృతుడు కమ్మరి కృష్ణ మూడో భార్య పావని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరిపి నిందితులను అరెస్టు చేసి రెండు కార్లు, ఒక ద్వి చక్ర వాహనం, మూడు కత్తులు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని డీసీపీ రాజేష్ తెలిపారు. మృతుడు కృష్ణకు రూ.వంద కోట్లకుపైగా ఆస్తులున్నాయి. ఇతని మొదటి భార్యకు ఇద్దరు కుమారులున్నారు. మూడో భార్య సంతానం మొదటి పుట్టినరోజు వేడుకలు 4 నెలల క్రితం నగరంలో చేశారు.

# నిరుద్యోగులను మోసగించిన షాదాబ్ అలాం

- అరెస్ట్ చేసిన సైబర్ సెక్యూరిటీ పోలీసులు

హైదరాబాద్, జూలై13 (జనంసాక్షి) : భారత్‌కు చెందిన నిరుద్యోగ యువతను ఉద్యోగం పేరుతో కాంబోడియా పంపించి మోసాలు చేయిస్తోన్న కీలక నిందితుడిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్టు చేశారు. దిల్లీలో షాదాబ్ అలాంను అరెస్టు చేసిన పోలీసులు నగరానికి తీసుకొచ్చి నాంపల్లి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించగా చంచల్‌గూడ జైలుకు తరలించారు. సిరిసిల్లకు చెందిన బాధితుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సిరిసిల్ల పోలీసులు గతంలో ఏజెంట్ సాయిప్రసాద్, దిల్లీకి చెందిన మరో ఏజెంట్ అన్సారీని అరెస్టు చేశారు. దుబాయ్‌లో ఉండి చైనీయులకు సహకరిస్తున్న షాదాబ్ దిల్లీకి వచ్చినట్టు తెలుసుకుని అరెస్టు చేశారు. దుబాయ్‌లో ఉంటున్న షాదాబ్.. కాంబోడియా దేశంలో చైనీయుల కోసం పనిచేస్తున్న దీపు అనే వ్యక్తికి ఏజెంటుగా ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. చాలా మంది యువతను మోసం కాంబోడియా పంపినట్టు గుర్తించారు. మే 16న సిరిసిల్ల పీఎస్‌లో నమోదైన ఈ కేసు సైబర్ సెక్యూరిటీ బ్యూరోకి బదిలీ అయింది.

# 1.5 క్వింటాల్ గంజాయి పట్టివేత

నల్లగొండ, జూలై 13 (జనంసాక్షి) : జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో రూ. 35 లక్షల విలువ గల 1 క్వింటాల్నర గంజాయిని పట్టుకున్నారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూనవత్ జగన్ అనే వ్యక్తి ని అరెస్ట్ చేశామని చెప్పారు. రెండు కార్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో నలుగురు నిందితులు పరారిలో ఉన్నారని తెలిపారు. నూనావత్ మంచ్యా నాయక్, ఆంగోతు నాగరాజు,బాణోతు సాయి, భూక్యా రాము కోసం పోలీస్ టీం వెతుకుతున్నారని తెలిపారు. జిల్లా పై నిరంతర నిఘా పెట్టామని గంజాయి లాంటి మాధకద్రవ్యాలు తెస్తే కఠినంగా ఉంటామని చెప్పారు.

# అడ్డూఅదుపులేని బ్రిక్స్ వ్యాపారుల అక్రమాలు





- నాణ్యతలేని సిమెంటు ఇటుకలు
- ఇసుకకు బదులు కాలువల్లో లభించే మట్టి వాడకం

జయశంకర్ భూపాల పల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బ్రిక్స్ వ్యాపారుల అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. నాణ్యతలేని సిమెంటు ఇటుకలను తయారు చేస్తూ వినియోగదారులకు అంటగడు తున్నారు. విచ్చలవిడిగా ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇటుకల తయారీకి వాడుతున్న ఇసుక, కంకర, సిమెంట్ తో పాటు వివిధ రకాల ముడి సరుకుల్లో నాణ్యత పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు జిల్లా కేంద్రంలో వినిపిస్తున్నాయి. అమాయక ప్రజలనుండి అడ్డగోలుగా దోపిడికి పాల్పడుతున్నారని, జిల్లా కేంద్రంలో సుమారు 15 బ్రిక్స్ తయారీ కేంద్రాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. అధికారులు ఈ విషయంపై పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది.

## సులువుగా సిమెంట్ ఇటుకల తయారీ..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సిమెంట్ ఇటుకల తయారీ కేంద్రాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. సిమెంటు ఇటుకల తయారీ సులభతరంగా ఉండడంతో వ్యాపారులు సిమెంటు ఇటుకల తయారీ వ్యాపారం వైపు మొగ్గ చూపుతూ అడ్డదారులు తొక్కుతున్నారు. కొంతమందికి స్టీల్, ఇంటి నిర్మాణానికి కావాల్సిన సామాగ్రి విక్రయించే దుకాణం, మరొకరికి బార్ అండ్ రెస్టారెంట్ లాంటి పెద్ద పెద్ద వ్యాపారాలు ఉన్నా, సిమెంట్ ఇటుకల వ్యాపారాన్ని మానేయలేక పోతున్నారు. ఎన్ని బడా వ్యాపారాలున్నా, అక్రమంగా నిర్వహించే సిమెంట్ ఇటుకల వ్యాపారంతో అడ్డగోలుగా దోచుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నాణ్యతకు తూట్లు పొడుస్తూ అడ్డగోలు రేట్లకు విక్రయిస్తూ సొమ్ము చేసకుంటూ తక్కువ సమయంలోనే కోట్లకు ఎదిగినట్లు స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. భూపాలపల్లిలో ఇతర సొంత వ్యాపారాలు ఉన్నా సిమెంట్ ఇటుకల వ్యాపారాన్ని ఎందుకు వదిలిపెట్టట్లేదో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే నాణ్యత పాటించని సిమెంట్ ఇటుకల తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# అపార్ట్‌మెంట్ నుంచి దూకి యువతి ఆత్మహత్య

హైదరాబాద్, జూలై 13 (జనంసాక్షి) : హైదరాబాద్‌లో దారుణం జరిగింది. మియాపూర్ జనప్రియ అపార్ట్ మెంట్ పై నుండి ఓ యువతి దూకి ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే జనప్రియ అపార్ట్‌మెంట్‌లో నివసాం ఉంటున్న 25 ఏళ్ల శృతి పై అంతస్తు నుంచి కిందకు దూకింది. దీంతో తీవ్ర రక్త స్రవంతో యువతి కొట్టిమిట్టాడింది. స్థానికులు యువతిని గమనించి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి తీసుకెళ్లే క్రమంలోనే శృతి మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు యువతి మృతిపై కేసు నమోదు చేసుకున్నారు. డిప్రెషన్ కారణంగానే ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులు భావిస్తున్నారు.

# జల్సాల కోసం దొంగతనాలు

- మూడు టీవీఎస్ ఎక్సెల్ వాహనాలు స్వాధీనం
- నిందితులను రిమాండ్‌కు తరలించిన పోలీసులు



డోర్నకల్, జూలై 13 (జనంసాక్షి) : కామేపల్లి మండలం పండితపురం గ్రామానికి చెందిన బద్దల వీరబాబు అనే అతను ఈనెల ఏడో తారీఖున పోలీస్ స్టేషన్ కు వచ్చి తన టీవీఎస్ ఎక్సెల్‌పై డోర్నకల్ వచ్చి ట్రైన్ లో వరంగల్ వెలుదామని ఈ నెల 4న ఉదయం 09.00గంటలకు డోర్నకల్ కు వచ్చి డోర్నకల్ పాత పోలీస్ స్టేషన్ ఏరియా రోడ్డు పక్కన పార్క్ చేసి టీ తాగుటకు టీ స్టాల్ దెగ్గరికి వెళ్లి టీ తాగి తిరిగి వచ్చేసరికీ టీవీఎస్ ఎక్సెల్ కన్పించలేదు. వాహనం దొంగలించబడిందని ఫిర్యాదు ఇచ్చాడు. విచారణ చేపట్టగా శనివారం ఉదయం 10.00గంటల సమయం లో డోర్నకల్ పట్టణ శివారులోని ఇండియన్ గ్యాస్ గోడౌన్ వద్దగల చెట్ల పొదల్లో అదే రోజున కన్పించింది. ధారావత్ శీను, చొప్పరి నాగరాజు హమాలి కార్మికులు ఈ వాహనాన్ని తీస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. దొంగతనం చేసిన టీవీఎస్ ఎక్సెల్ బండి ఇదేనని చెప్పగా డోర్నకల్ పోలీస్ వారు స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వెళ్ళి విచారించారు. జల్సాలకు, తాగుటకు డబ్బులు లేక టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని మేము ఇరువురము కలిసి దొంగలిచ్చినామని మరియు మరొక రెండు (2) టీవీఎస్ ఎక్సెల్ వాహనాలు కూడా ఖమ్మం ఏరియాలో దొంగిలిలించామని ఒప్పుకున్నారు. నిందితుల నుండి 3 టీవీఎస్ ఎక్సెల్-100 వాహనాలను స్వాదినం చేసుకోవడం జరిగిందని సిఐ బంధం ఉపేంద్ర రావు తెలిపారు. నిందితులను రిమాండ్ నిమిత్తం మహబూబాబాద్ జెఎఫ్సిఎం కోర్ట్ జడ్జి ముందు హాజరుపర్చారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
14 జూలై 2024

# ఫ్రెంచ్ బాస్టిల్ రోజు ప్రపంచ స్వేచ్ఛకు చిహ్నం



బాస్టిల్ కోట గోడలు కూలిపోయాయి, స్వేచ్ఛ యొక్క జ్వాలలు ఎగిరిపోయాయి. ఫ్రాన్స్ లో కొత్త యుగం ప్రారంభమైంది, బాస్టిల్ రోజు స్మరణీయమైంది. రాజుల పాలనకు ముగింపు పలికింది, ప్రజాస్వామ్యం విజయం సాధించింది, సమానత్వం, స్వేచ్ఛ, ఐక్యత, బాస్ స్టిల్ రోజుకు సందేశమైంది. శతాబ్దాలుగా బానిసత్వం భరించి, ప్రజల చేసిన తిరుగుబాటు, స్వేచ్ఛ కోసమై పోరాటం, అణిచివేత వ్యతిరేక ఉద్యమం, న్యాయం సమానత్వం కోసం పిలుపు ప్రపంచానికి ఒక దిక్సూచి అయింది. ప్రతి సంవత్సరం ఫ్రాన్స్ లో జులై 14న ఫ్రెంచ్ సంబరాలు బాస్కెట్ రోజు వేడుకలు అగ్ని టపాసులతో ఊరేగింపులతో స్వేచ్ఛ యొక్క గీతాలతో స్వేచ్ఛ ఆనంద ఉత్సాహముతో జరుగుకునే వేడుకలు ప్రపంచం దేశాల స్వేచ్ఛ సమానత్వం సిద్ధాంతాలకు పునాదులు వేశాయి. బాస్టిల్ రోజు, ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం, ప్రతి సంవత్సరం జులై 14న జరుపుకుంటారు. 1789లో బాస్టిల్ కోటను ఆక్రమించడం యొక్క వార్షికోత్సవాని ఇది గుర్తు చేస్తుంది, ఇది ఫ్రెంచ్ విప్లవానికి ఒక ప్రధాన మైలురాయి. స్వేచ్ఛ, సమానత్వం, మరియు సోదర భావం యొక్క విలువలను జరుపుకునే రోజుగా చరిత్రలు నిలిచింది.

బాస్టిల్ కోట 14వ శతాబ్దంలో నిర్మించబడింది, మొదట ఒక కోటగా ఉపయోగించబడింది. 17వ శతాబ్దంలో, రాజకీయ ఖైదీలను నిర్బంధించడానికి ఒక జైలుగా మార్చబడింది. ఈ జైలు దుర్వినియోగం, అన్యాయానికి చిహ్నంగా మారింది. 1789లో ఫ్రాన్స్ రాజకీయ శాంతి మరియు ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయింది. లూయి XVI నిరంకుశ పాలన ప్రజలలో విస్తృతమైన అసంతృప్తికి దారితీసింది. జూలై 14న, కోపోద్రిక్తమైన జన సమూహం పారిస్ లోని బాస్టల్, రాజు ఎక్కడ చిహ్నమైన దుర్గంపై దాడి చేశారు. ఫ్రెంచ్ ప్రజలలో రాజుల పట్ల కోపాన్ని రగిలించింది. జూలై 14, 1789 న, ఫ్రెంచ్ ప్రజలు బాస్టిల్ కోటను బద్దలుకొట్టారు, ఖైదీలను విముక్తి చేసి, కోటను నాశనం చేశారు. ఈ సంఘటన ఫ్రెంచ్ విప్లవానికి ఒక మలుపు సూచించింది, రాజరికానికి వ్యతిరేకంగా ప్రజల తిరుగుబాటు యొక్క శక్తిని చూపించింది. ఈ సంఘటన ఫ్రెంచ్ విప్లవానికి ప్రారంభ బిందువుగా మారింది, ఇది చివరికి రాజరిక పాలనను పడగొట్టి రిపబ్లిక్ స్థాపనకు దారితీసింది. బాస్టిల్ రోజు ఫ్రాన్స్‌లో ఒక ముఖ్యమైన జాతీయ సెలవుదినం. పారిస్‌లో, ఒక భారీ సైనిక ఊరేగింపు జరుగుతుంది, చాంప్స్-ఎలిసీస్‌లో రాష్ట్రపతి, ఇతర అధికారులతో సహా ప్రముఖులు పాల్గొంటారు. రాత్రిపూట, అద్భుతమైన మంటలు ఆకాశాన్ని వెలిగిస్తాయి, ప్రజలు సంగీతం మరియు నృత్యంతో సంబరాలు చేస్తారు. బాస్టిల్ రోజు కేవలం ఒక సెలవుదినం కంటే ఎక్కువ. ఇది స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదరభావం విలువలను స్మరించుకునే సమయం. ఇది ఫ్రెంచ్ చరిత్రలో ఒక ముఖ్యమైన క్షణాన్ని గుర్తు చేస్తుంది, మరియు ప్రజాధిపత్యం, మానవ హక్కుల కోసం ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న పోరాటానికి స్ఫూర్తినిస్తుంది.

## భారతదేశంలో బాస్టిల్ రోజు

భారతదేశంలో, బాస్టిల్ రోజును ఫ్రెంచ్ రాయబార కార్యాలయాలు మరియు సంస్కృతి కేంద్రాలలో జరుపుకుంటారు. ఈ వేడుకలలో సాధారణంగా సినిమా ప్రదర్శనలు, సంగీత కచేరీలు మరియు చర్చలు ఉంటాయి. బాస్టిల్ రోజు ఫ్రాన్స్‌కు ఒక ముఖ్యమైన రోజు, మరియు ప్రపంచవ్యాప్తంగా స్వేచ్ఛ మరియు ప్రజాస్వామ్యం యొక్క విలువలను జరుపుకునే రోజు. గోవా, పాండిచ్చేరి, యానం వంటి ప్రదేశాలలో ఫ్రెంచ్ సంస్కృతి మరియు వారసత్వాన్ని తెలియజేసే వేడుకలు జరుగుతాయి. ఫ్రెంచ్ లో ప్రారంభమైన స్వేచ్ఛ సమానత్వం సోదర భావం భారతదేశానికి కూడా ఆదర్శమైనది. భారతదేశ రాజ్యాంగంలో కూడా చాలా బలమైన అంశాలుగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, రాజ్యాంగ పీఠికలో పొందుపరచుకున్నాము అంటే భారతదేశ పై ఫ్రెంచ్ విప్లవము, బాస్టల్ ప్రభావము ఏ మేరకు ఉందో అర్థమవుతుంది. భారతదేశం, ఫ్రాన్స్ మధ్య దశాబ్దాల పాటు స్నేహపూర్వకమైన సహకార సంబం ధాలు నెలకొని ఉన్నాయి. ఫ్రాన్స్ భారతదేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. భారతదేశ మరియు ఫ్రాన్స్ ల మధ్య సంబంధాలు ప్రస్తుతం మరియు రాబోయే సంవత్సరాలలో కూడా మరింత బలపడే అవకాశం ఉంది. జీ 20 సభ్య దేశాల లో ఫ్రాన్స్ మరియు భారతదేశ రెండు కూడా భవిష్యత్తు ప్రపంచ ఆర్థిక మానవ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర వహించటం విశేషం. ఏమైనాప్పటికీ ఫ్రెంచ్ బాస్టిల్ రోజు ప్రపంచంలో అనేక దేశాలకు స్వేచ్ఛ సమాన త్వాన్ని తెలియజేసిన రోజుగా గుర్తించవచ్చు

(జులై 14 ఫ్రెంచ్ విప్లవం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా)



పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

# 'నైని'తో సింగరేణికి మరింత ఆదాయం!





ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

ఒడిశా లోని 'నైని ' బొగ్గు బ్లాక్ తో సింగరేణి కి మరింత ఆదాయం పెరుగనున్నది. రానున్న మూడు నెలల్లో, అంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లోనే నైని నుంచి బొగ్గు ఉత్పత్తి, రవాణా కానున్నది. ఇందుకు సంబందించిన ఏర్పాట్లు సింగరేణి యాజమాన్యం వేగవంతం చేసింది. సింగరేణి సీఎండీ, ఐఆర్ఎస్ అధికారి ఎన్. బలరాం ఆ మేరకు చేస్తున్న కృషి ఫలితాన్ని ఇచ్చింది. తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా నైని ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్నారు. సీఎండీ బలరాం తో కలిసి ఒడిశా సీఎం ను కలిసి చర్చించారు. నైనికి కూడ బట్టి వెళ్లి అక్కడి ఎమ్మెల్యే ఇతర అధికారులతో, స్థానిక ప్రజలతో కలిసి మాట్లాడారు. మన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సింగరేణి విస్తరణ మీద చూపుతున్న శ్రద్ధ, గత ప్రభుత్వం హయాంలో లో ఒక్క మంత్రి చూపినా, కనీసం ఇప్పటి సీఎండీ బలరాం చూపిన శ్రద్ధ గత సీఎండీ నడిమెట్ల శ్రీధర్ చూపినా పది ఏండ్ల జాప్యం ఉండకపోయేది.

2015లో సింగరేణి కేటాయించిన ఒరిస్సా రాష్ట్రం అంగుల్ జిల్లాలోని నైని బొగ్గు గనుల్లో తవ్వకాలు చేపట్టడానికి సహకరించాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఒడిస్సా సీఎంను కోరగా ఆయన వెంటనే స్పందించారు. నైనీ బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తామని ఒడిస్సా సీఎం భరోసా ఇవ్వడం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆ రాష్ట్ర ఉన్నతాధికారులకు వెను వెంటనే ఆదేశాలు జారీ చేశారు. నైని బ్లాక్ లో సింగరేణి కార్యకలాపాల ప్రారంభానికి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని కోరెందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారుల బృందంతో కలిసి ఒడిస్సా సీఎంను ఆ రాష్ట్ర సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణికి బొగ్గు బ్లాకుల ఆవశ్యకతను వివరించారు. 2017 లోనే సింగరేణికి నైని గనులను కేటాయించారు తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయాలకు సంబంధించి గత ప్రభుత్వంలో నాటి బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద జోషిని కలిసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని వివరించారు. నాడు అందచేసిన వినతి పత్రాల ను అందజేశారు. తాడిచర్ల బ్లాక్, నైని బ్లాక్ లకు సంబంధించిన అడ్డంకులను తొలగించాల్సిందిగా గతంలోనే విజ్ఞప్తి చేసినట్టు వివరించారు. నైనీ బ్లాకు లో గనుల తవ్వకానికి పారిశ్రామిక, పర్యావరణ అనుమతులు సైతం వచ్చాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఒడిస్సా సీఎంకు వివరించారు. అటవీ, ప్రైవేటు భూములను సింగరేణికి బదలాయించాల్సిన అంశం పెండింగ్లో ఉంది, ఈ సమస్య పరిష్కారం అయితే సింగరేణి తవ్వకాలను ప్రారంభిస్తుందని వివరించారు.

## ఒడిశాకు 600 కోట్ల ఆదాయం!

నైని బ్లాక్లో తవ్వకాలు చేపట్టడం మూలంగా ఒరిస్సా రాష్ట్ర యువకులకు పెద్ద సంఖ్యలో ఉపాధి, పన్నుల రూపంలో 600 కోట్ల వరకు ఒరిస్సా సర్కార్ కు ఆదాయం సమకూరుతుందని వివరించారు. దేశంలో విద్యుత్ సరఫరా సమస్యను పరిష్కరించడానికి, ప్రభుత్వ సంస్థ సింగరేణి మనుగడకు నైనీ బొగ్గు గనులు అత్యంత ఆవశ్యకమని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ మేరకు అన్ని వివరాలతో కూడిన లేఖను ఒడిస్సా సీఎంకు అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విన్నపం తో ఒడిస్సా సీఎం వెంటనే స్పందించారు. నైని బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి బృందానికి స్పష్టం చేశారు. భూముల బదలాయింపు, విద్యుత్తు, రహదారుల సమస్యలను వెను వెంటనే పరిష్కరించాలని స్థానికంగా ఉన్నత అధికారులకు ఒడిస్సా సీఎం ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చొరవతో సింగరేణి సంస్థ ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తిని వీలైనంత త్వరలోనే ప్రారంభించే అవకాశాలు నెలకొన్నాయి. నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తికి ఆలస్యం కలిగిస్తున్న అంశాలపై ఒడిస్సా సీఎంతో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ పనులు వెంటనే పూర్తయినట్లైతే మరో మూడు నెలల్లోపే సింగరేణి సంస్థ నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభిస్తుందని, దీనికి పూర్తి సహకారం అందించాలని కోరారు. దీనికి ఒడిశా ముఖ్యమంత్రి పూర్తి సానుకూలంగా స్పందిస్తూ ఈ అంశాల పై తక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నైని బొగ్గు బ్లాక్ ప్రారంభానికి సంబంధించి ఐదు అంశాలు ప్రధానమైనవి గా ఉన్నాయి. వాటి మీద సింగరేణి ఒక నిర్ణయానికి వచ్చింది.

## ఏటా కోటి టన్నుల ఉత్పత్తి!

ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగే నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి సంస్థకు గొప్ప వరం లాంటిది. 2015లో ఈ బొగ్గు బ్లాక్ ను సింగరేణి సంస్థకు కేంద్ర బొగ్గు శాఖ కేటాయించినప్పటికీ పలు రకాల అనుమతుల విషయంలో ఇప్పటివరకు తీవ్ర జాప్యం జరిగింది. సింగరేణి సంస్థ నుండి ఎటువంటి లోపం లేకుండా ఎప్పటికప్పుడు కావలసిన పత్రాలను సమర్పించడం, చెల్లించాల్సిన సొమ్మును జమ చేయటం జరుగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో గని అటవీ భూమి సేకరణకు సంబంధించి స్టేజీ-1 ,స్టేజీ-2 అనుమతులు కూడా లభించాయి.

## స్టేజీ - 2 అనుమతులు!

స్టేజీ-2 అనుమతుల్లో భాగంగా సింగరేణి సంస్థకు కేటాయించిన 783.27 హెక్టార్ల అటవీ భూమినీ సింగరేణికి కేటాయించే ముందు ఆ స్థలంలో ఉన్న చెట్ల లెక్కింపు జరగాల్సి ఉంది. చెట్ల లెక్కింపు తర్వాత ఆ చెట్లను తొలగించి భూమిని సింగరేణి సంస్థకు ఆ రాష్ట్ర అటవీశాఖ అప్పగించాల్సి ఉందని, కనుకు తక్షణమే ఒడిశా రాష్ట్ర అటవీ శాఖ ఈ పనిని పూర్తి చేసి భూమిని అప్పగించేలా ఆదేశించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నైనీ బొగ్గు బ్లాక్ కు సంబంధించి ఒక గ్రామాన్ని తరలించాల్సి ఉండగా ఆ గ్రామస్తులకు చెల్లించాల్సిన ఆర్ అండ్ ఆర్ తదితర అంశాలపై చర్చించడానికి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రిహాబిలిటేషన్ కమిటీ సమావేశం జరగవలసి ఉంది. దీనిని తక్షణమే నిర్వహించాలని, కమిటీలో నిర్ణయించిన పునరావాస కార్యక్రమాలను మరియు ఈ ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలను సింగరేణి సంస్థ చేపడుతుందని వివరించారు. దీనికి కూడా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. నైనీ బొగ్గు బ్లాక్ కు మొత్తం 912.79 హెక్టార్ల భూమి అవసరమైనప్పటికీ దీనిలో ప్రభుత్వ భూమి కేవలం 17.69 హెక్టార్లు మాత్రమే. ఈ భూమిని కూడా తక్షణమే సింగరేణి సంస్థకు బదలాయిస్తూ నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరారు.

## రవాణా కాంట్రాక్టు ఖరారు!

నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఉత్పత్తి అయ్యే బొగ్గును అతి సమీపంలో ఉన్న జరపడ అనే రైల్వే సైడిరగ్ ద్వారా రవాణా చేయాలని సింగరేణి సంస్థ నిర్ణయించింది. దీనికి సంబంధించి రవాణా కాంట్రాక్టు కూడా ఖరారు చేసింది. అయితే నైనీ బొగ్గు బ్లాక్ కు పక్కనే ఉన్న చండీ పడ అనే గ్రామం నుండి జరపడ సైడిరగ్ వరకు ఉన్న ఇరుకు ఆర్ అండ్ బి రోడ్డును విస్తరణ జరిపి మరియు బలోపేతం చేపట్టవలసి ఉంది. దీనికి సంబంధించి సంస్థ ఇప్పటికే 35.23 కోట్ల రూపాయలను ఆర్ అండ్ బి శాఖకు చెల్లించింది.అయిన పనులు ప్రారంభం కాలేదు. కనుక ఈ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కోరారు. దీనికి కూడా ఒడిశా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. నైనీ బొగ్గు బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తి జరగాలంటే హై టెన్షన్ విద్యుత్ అవసరం ఉంది. దీనికి సంబంధించి జరపడ నుండి చండి పడ వరకు హై టెన్షన్ విద్యుత్తు లైను నిర్మాణం కోసం సింగరేణి సంస్థ ఇప్పటికే 9.35 కోట్ల రూపాయలను 2022 సంవత్సరంలోనే చెల్లించి ఉంది. ఈ పనులు కూడా ఇంకా ప్రారంభం కాలేదు. కనుక వెంటనే ఈ విద్యుత్తు లైను నిర్మించి ఇవ్వాలని కోరారు.

## 1600 మెఘావాట్ల పవర్ ప్రాజెక్ట్!

1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కర్మాగార ఏర్పాటుకు సహకారం కోరారు. నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఉత్పత్తి అవుతున్న బొగ్గును సింగరేణి థర్మల్ విద్యుత్ ఉత్పాదనకు వినియోగించాలన్న నిబంధన ఉన్న కారణంగా నైనీ బ్లాకుకు సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో 1600(2×800) మెగావాట్ల సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన స్థల కేటాయింపు, ఇతర అనుమతులు కూడా మంజూరు చేయాలని ఇదే సమావేశంలో భట్టి విక్రమార్క కోరగా దానికి కూడా ఒడిశా ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించారు. పై అంశాలపై ఒడిశా ముఖ్యమంత్రి అక్కడే ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇతర శాఖల ఉన్నతాధికారులను తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యుత్ శాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ఇంధన శాఖా ఓ.యస్.డి సురేందర్ రెడ్డి సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్, 'పా 'ఎన్ వి కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గని ప్రారంభానికి సూచనలు!

బొగ్గు గని ప్రారంభానికి పలు సూచనలు చేసిన డిప్యూటీ సీఎం, స్థానిక ఎమ్మెల్యే, నిర్వాసితులతో భేటీ పూర్తి సహకారం అందిస్తామన్న ఆ ప్రాంత ఎమ్మెల్యే అగస్తీ బెహరా,ఒడిస్సా రాజధాని భువనేశ్వర్ లో ఆ రాష్ట్ర సీఎం మోహన్ మాంజీ తో భేటీ ముగిసిన అనంతరం.. 140 కిలోమీటర్ల దూరంలోని 'నైనీ' ప్రాంతానికి డిప్యూటీ సీఎం రోడ్డు మార్గంలో తన బృందంతో కలిసి పర్యటించారు.

## 950 హెక్టర్లలో గని!

దాదాపు 950 హెక్టార్లలో ఏర్పాటు చేయనున్న నైనీ బొగ్గు బ్లాకు ప్రదేశాన్ని, ఆ ప్రాంతానికి ఉన్న రోడ్డు రవాణా సౌకర్యాలు తదితర అంశాలను స్వయంగా పరిశీలించడం భట్టి విక్రమార్క మల్లు పర్యటన ఉద్దేశం. ప్రాజెక్టుకు సంబంధించిన విషయాలను సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరామ్ వివరించారు. ఏడాదికి కోటి టన్నుల బొగ్గును ఇక్కడి నుండి ఉత్పత్తి చేయవచ్చని, నాణ్యమైన బొగ్గు ఇక్కడ లభిస్తుందని, సింగరేణి సంస్థకు ఇది ఒక వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు బ్లాకు విస్తరించి ఉన్న అసెంబ్లీ నియోజకవర్గ (ఛెండిపడ) ఎమ్మెల్యే అగస్తి బెహరా కూడా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అగస్తి, భట్టి విక్రమార్కకు స్వాగతం పలికారు. సింగరేణి సంస్థ చేపట్టనున్న నైనీ బొగ్గు బ్లాక్ కు తన తరపున తన నియోజకవర్గ ప్రజల తరఫున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ చేపట్టే మైనింగ్ వల్ల స్థానికులకు ఉపాధితోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీ, డివిడెండ్ రూపంలో కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని భరోసా ఇచ్చారు. ఎక్కడ భవనాలు నిర్మించాలి, మౌలిక సదుపాయాల కల్పన, నిర్వాసితులకు పరిహారం చెల్లింపు తదితర అంశాలను నైనీ ప్రాంతంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నిర్వాసితులతో డిప్యూటీ సీఎం చర్చించారు. ఇది ఒక పరిణామం! భవిష్యత్తులో మంచి సంబంధాలకు శ్రీకారం గా పేర్కొనవచ్చు, మన డౌన్ టూ ఎర్త్ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు, అన్ని రకాల చొరవ చూపిన సింగరేణి సీఎండీ ఎన్. బలరాం కు అభినందనలు!

# టచ్‌లో ఉండాల్సింది జనాలు..



ఇటీవల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కేంద్ర మంత్రి బండి సంజయ్ వంటివారితోపాటు ఏ పార్టీ నాయకుడి నోటి నుండి విన్నా ..మాతో 20 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు..అని అంటే మరో నాయకుడు మాతో 26 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని అంటున్నారు. అంటే ఇప్పుడు ప్రజలు ఇష్టపూర్వకంగా ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూలదోసి దొడ్డిదారిలో అధికారం చేజిక్కించుకోవడమే పరమావధి..అన్నట్లు కనిపిస్తోంది. అంటే వీరికి అధికారం తప్ప ప్రజల బాగోగులు..సమస్యలు పట్టవా.. పదేండ్లు అధికారంలో ఉన్న నాయకులకూ ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతకాలం మనుగడ సాగించలేదని, మళ్లీ అధికారం మాదేనని ఢంకా భజాయించి చెబుతున్నరు. వాస్తవానికి ప్రజలకు మంచి చేస్తే వారే టచ్‌లో ఉంటారు. వారే ముందుండి ఎన్నుకుంటారు. ఇది గుర్తించలేక, ప్రజలు మనని ఎందుకు కాదనుకున్నారో ఆత్మవిమర్శ చేసుకోలేక ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని ఇప్పుడున్న ప్రభుత్వానికి బూచీ చూపెడుతుండడం ఎంతవరకు సమంజసం. ఇది విజ్ఞత కలిగిన పార్టీలకు, నాయకులకు తగునా. గత పదేండ్లలో బీఆర్ఎస్ ఎన్నో మంచి పథకాలు అమలు చేసింది. కానీ ప్రజలు ఎందుకు కాదనుకున్నారు. బాగా పనిచేసి ఉంటే ప్రజలే టచ్‌లో ఉంటే ఇప్పుడీ పరిస్థితి ఎందుకొచ్చేది. నేలవిడిచి సాము చేసిన చందంగా పాలన సాగిందనేది వాస్తవం. ఇప్పుడైనా ఆత్మవిమర్శన చేసుకుని క్షేత్రస్థాయిలోకి వచ్చి ప్రజల సమస్యలు ఆలకించడం..వాటిపై పోరాటాలు చేయడం..వారి ముందున్న కర్తవ్యం. పత్రికా ప్రకటనలు కాకుండా ప్రజల కన్నీళ్లు తుడిచే విధంగా ఒకవైపు ప్రజల్లో ఉంటూ మరోవైపు ప్రభుత్వానికి సమస్యలను తెలియజేస్తూ ప్రజల మన్ననలు పొందాలి. ప్రజలకు టచ్‌లో లేకుండా ప్రజలకు ఏది కావాలో అది కాకుండా ఎమ్మెల్యేలు టచ్‌లో ఉంటే అప్పటికి మాత్రమే అధికారం లభిస్తుంది.. ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండాలంటే ప్రజల్లోనే ఉండాలి.

## బీఆర్ఎస్ పెద్దన్న పాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత అనుభవజ్ఞుల చేతుల్లోనే పాలన ఉండాలని ప్రజలు భావించారు. అందుకే బీఆర్ఎస్‌కు పట్టం కట్టారు. మంచి పాలన అందిస్తున్నారనే పదేండ్లు అధికారం కట్టబెట్టారు. కానీ గడిచిన ఐదేండ్లలో బీఆర్ఎస్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేకపోయింది. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అంతరం పెరిగిపోయింది. సంక్షేమ పథకాలపైనే పూర్తిగా ఆధారపడడంతో ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లింది. ఉద్యోగాల కల్పన ద్వారా నిరుద్యోగులకు న్యాయం చేయలేకపోయారు. ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేయించినా వాటి ద్వారా నీరందించడంలో విఫలమయ్యారు. ఇంటికి అల్లుడొస్తే పడుకోవడానికి కూడా ఇబ్బంది అవుతోందని చెప్పి డబుల్‌బెడ్‌రూంలు కట్టిస్తామని చెప్పి ఇయ్యలేదు. ఇది ప్రజలపై పెను ప్రభావం చూపింది. కేవలం ఆసరా పెన్షన్లు,, రైతు బంధు, రైతు బీమా, సన్న బియ్యం అంటూ వీటికే పరిమితమయ్యారే తప్ప ప్రజలు ఎదుర్కొంటున్న శాశ్వత సమస్యలకు పరిష్కారం చూపలేదన్నదని జగమెరిగిన సత్యం. ధరణి తీసుకొచ్చి భూముల సమస్యలకు పరిష్కారం చూపెడతామని చెప్పి వాటిని పట్టించుకోలేదు. రుణమాఫీని ఐదేండ్లు కొనసాగించారు. చివరకు లక్ష రూపాయల రుణమాఫీపైనా రైతులకు భరోసా లేకుండా పోయింది. ఉద్యోగులకు సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడంతో వారిలోనూ నైరాశ్యం ఏర్పడిరది. మరోవైపు రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న కౌలు రైతుల సమస్యలను పట్టించుకోలేదు. ఇప్పటికీ మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు నీళ్లు అందని దుస్థితి ఉంది. క్షేత్రస్థాయిలో నీరందించే విషయంలో దృష్టిపెట్టలేదు. ఇలాంటి సమయంలో ప్రజలు ప్రత్యామ్నాయంవైపు మళ్లారు. కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఇలాంటి సమయంలో ఒకవైపు తెలంగాణ రాష్ట్రం తెచ్చినందుకు, మరోవైపు పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన అనుభవంతో ప్రజల బాగోగులను పట్టించుకుని క్షేత్రస్థాయి పో రాటాలతో ఒకవైపు ..అసెంబ్లీలో చర్చల ద్వారా ప్రభుత్వానికి పెద్దన్న పాత్ర పోషించి అనుభవాన్ని రాష్ట్ర ప్రజల కోసం వెచ్చించాల్సిన అవసరం ఉంది. కేటీఆర్ కూడా ప్రజల మధ్యకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారానే ప్రజల్లో అభిమానం సంపాదించుకుంటే వచ్చే ఎన్నికల్లో అధికారం బీఆర్ఎస్‌దే అని అనడంలో ఎటువంటి సంశయం ఉండబోదు.

## ప్రజల కోసం పనిచేయాల్సింది బీజేపీ..

కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డీఏలోని బీజేపీ ఇక్కడ ఆదరణ క్రమంగా పెంచుకుంటూ పోతోంది. ప్రజల్లో గత పదేండ్లలో పోలిస్తే ఓట్లు, సీట్ల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఇలాంటి సమయంలో ప్రజల ఆదరణ మరింత పెరగాలంటే కేంద్రంలో మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి అత్యధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వంతో అభివృద్ధిలో పరస్పర సహకారంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఇలా చేస్తేనే భవిష్యత్‌లో బీజేపీకి రాష్ట్రంలో మరింత బలపడే అవకాశం ఉంటుంది. కానీ ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ 26 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని చెప్పారు. గతంలోనూ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ఇలా చేయడం వల్ల ప్రజల్లో వ్యతిరేకత భావం ఏర్పడడమే తప్ప ఆదరణ పెరగదు. ప్రజల పక్షాన ఉండి ఎల్లవేళలా పోరాడుతుంటే వారే గుండెల్లో పెట్టుకుని ఎన్నికల్లో అధికారం కట్టబెడతారు. ఇప్పటి వరకు మూడు సార్లు కేంద్రంలో అధికారం కట్టబెట్టిన విషయం రాష్ట్ర బీజేపీ నాయకత్వం గమనించాలి. అభివృద్ధికి పాటుపడే నాయకులని ప్రజలు ఎప్పుడూ గుండెల్లో పెట్టుకుంటారు. ఇందుకు ఇటీవల బండి సంజయ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా మళ్లీ పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించడమే. నాయకులకు ఓపిక ఎంతో అవసరం. ఎమ్మెల్యేలను నయానో, భయానో తమవైపు తిప్పుకోవడం ద్వారా అధికారం చేజిక్కించుకోవచ్చేమో గానీ అది కేవలం అప్పటి విజయం మాత్రమే. ఎప్పటికీ అధికారంలో ఉండాలంటే ప్రజలకు మంచి చేయడమొక్కటే మార్గం. ఇప్పటి వరకు బీజేపీకి అసెంబ్లీ సీట్లు 8కి పెరగడం, పార్లమెంటు స్థానాలు పెరగడం రాష్ట్రంలో బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులవడమే. అంతేగానీ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి అడ్డు పడడం గానీ, అభివృద్ధికి మోకాలడ్డడం చేస్తే ప్రజలు సహించరనేది నాయకులు గుర్తించాల్సిన అంశం. ప్రజా పోరాటాల ద్వారా, వారి సమస్యలు పరిష్కరించడం ద్వారానే తప్ప దొడ్డిదారిన ప్రభుత్వం ఏర్పాటు చేస్తే అధికారం శాశ్వతం కాదు. రానున్న రోజుల్లో పార్టీని మరింత విస్తరించి ప్రజల సమస్యలపై పోరాడితే భవిష్యత్ బీజేపీదే.

## అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రీరామరక్ష

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడు నెలలు పూర్తయ్యాయి. అయితే ప్రతిపక్షాలు ఈ ప్రభుత్వం ఎంతో కాలం ఉండదని, ఆ పార్టీ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని పదే పదే అనడం, ప్రభుత్వాన్ని కూల్చితే ప్రజలు ఊరుకోరని సీఎంతో సహా మంత్రులు పలుమార్లు చెబుతూ వచ్చారు. కానీ వాస్తవానికి గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు ఈ ప్రభుత్వం అవలంబించడం మానుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని అధికారం చేజిక్కించుకుంది. ఇందుకు ప్రజలు తెలంగాణ ఇచ్చినందుకు కృతజ్ఞతగా కావచ్చు. బీఆర్ఎస్ మీద వ్యతిరేకత కావచ్చు. ప్రజల ఆకాంక్షలు గత ప్రభుత్వంలో నెరవేరలేదని కావచ్చు. ఇలాంటి సమయంలో ప్రజా పాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆ మాట నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అప్పుడే సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా మరో పదేండ్లు అధికారం కాంగ్రెస్ పక్షాన ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏడు నెలల్లో రైతు రుణమాఫీపై ఇంకా స్పష్టత రాలేదు. మరోవైపు రైతు భరోసా డబ్బులు ఎప్పుడు పడతాయా అని ఎదురుచూడాల్సి వస్తోంది. మరోవైపు వేతనాలకు ఇబ్బందులు తప్పడం లేదు. నిధుల లేమి ప్రభుత్వాన్ని కొంత ఇరుకున పెడుతున్నది వాస్తవమే అయినా నిధుల సమీకరణకు కృషి చేయాల్సిన అవసరం ఉంది. దీంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను త్వరగా అమలు చేయాల్సిన అవసరం కనిపిస్తోంది. లేకపోతే ప్రతిపక్షాలకు ఇది అస్త్రంగా మారడం ఖాయం. మరోవైపు నిరుద్యోగుల వైపు నిలబడి జాబ్ క్యాలెండర్ త్వరగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. సంక్షేమ పథకాల అమలులో వేగం, అభివృద్ధి పనుల ప్రారంభంలోనూ చిత్తశుద్ధి కనబర్చడం కావాలి. మరోవైపు ప్రభుత్వం ప్రతిపక్షాల ఆరోపణలకు అభద్రతా భావానికి లోనై బీఆర్ఎస్ నుండి వచ్చిన ఎమ్మెల్యేలను చేర్చుకోవడంతో సొంత పార్టీలో ఆదినుండి కష్టపడిన వారికి సముచిత స్థానం దక్కకపోయే పరిస్థితి ఉంది. ఇదే జరిగితే పార్టీలో వ్యతిరేకత పవనాలు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తాయి. పార్టీలో ముందునుండి కష్టపడిన వారికి ప్రాధాన్యత కల్పిస్తేనే మళ్లీ పార్టీకి మనుగడ ఉంటుందే తప్ప తమ స్వార్థం కోసం పార్టీ మారే వారికి అందలం ఎక్కించడం సరికాదనే విషయం పార్టీ పెద్దలు గమనించాల్సిన అవసరం ఉంది.



మామిళ్ల వామన్
సీనియర్ జర్నలిస్ట్
9908556358

# ప్లాస్టిక్ వద్దు పేపర్ బ్యాగు ముద్దు

సుస్థిరాభివృద్ధి
లక్ష్య సాధనకు
కాగితపు సంచులు
వినియోగిద్దాం
ప్రకృతి
పర్యావరణ
పరిరక్షణకు
పాటు
పడుదాం
జన జీవనం సమస్తం
ప్లాస్టిక్ పీడన మయం
పల్లె నుండి పట్నం
వరకు పేదవాడి
నుండి ధనికుని
వరకు కార్మికుని
నుండి కర్షకుని వరకు
సౌకర్యంపేరున
ప్లాస్టిక్ కవర్ల
వినియోగం
జీవన శైలి
అయ్యింది
మానవ స్వార్థం
పడగ
విప్పింది
సింగిల్ యూజ్
ప్లాస్టిక్
కవర్లతో
భూకాలుష్యం
పర్యావరణ
కాలుష్యం
జల కాలుష్యం
పెరిగి
జల చరాలు
మృత్యువాత
పడుతున్నాయి
ప్లాస్టిక్ వినియోగం
అణ్వాయుధాల
కంటే ప్రమాదం
కరోనా వైరస్
కంటే
భయంకరం
ప్రజారోగ్యం
ప్రమాదంలో
పడింది
వింత వ్యాధులు
ప్రబలిజి
వైద్య ఆరోగ్య
రంగానికి
సవాలుగా
మారింది
సముద్ర జీవులు
అంతరిస్తున్నాయి
కలుషిత
కారకాలను
నిషేదించాలి
ప్లాస్టిక్ బ్యాగ్
వద్దుజి
గోనె సంచే
ముద్దుజి
పేపర్ బ్యాగ్
వాడుధాం
భూమి
ఆరోగ్యాన్ని
రక్షిద్దాం
పర్యావరణాన్ని
రక్షిద్ధాం
క్లాత్ బ్యాగ్
వాడుధాం
కాలుష్యాన్ని
అరికడదాం
పేపర్ బ్యాగు
వాడుదాం
ప్రకృతి సహజ
వనరులను
కాపాడుదాం
కుండ ఆరోగ్యానికి
ఆయువుపట్టు
మట్టి పాత్రలు
వాడుధాం
ప్రజారోగ్యాన్ని
సంరక్షిద్దాం
పర్యావరణ
హిత పద్ధతులు
పాటిద్దాం
పునరుత్పాదక శక్తి
వనరులను వాడుదాం
బయో టెక్నాలజీ ఎనర్జీ
పవన విద్యుత్ శిలాజ
ఇంధనాలు
ప్రత్యామ్నాయ
శక్తి వనరుల
సద్వినియోగంతో
కాలుష్య రహిత
పరిశ్రమలు
పచ్చదనం
పరిశుభ్రత
ప్రకృతి సేంద్రీయ
వ్యవసాయాన్నిజి
ప్రకృతిని
భవిష్యత్
తరాలకు
కానుకగా ఇద్దాం
గో గ్రీన్ నో ప్లాస్టిక్
జీవన విధానం
కావాలి
సింగిల్ యూజ్
ప్లాస్టిక్ కవర్ల
నిర్మూలనకు
ప్రతిజ్ఞ చేద్దాం
ఆరోగ్య భారత్ ను
ఆవిష్కరిద్ధాం



నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
కరీంనగర్
9440245771

## అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తా



### ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్ జూలై 13 ( జనం సాక్షి)**
నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి తాను శాయశక్తుల కృషి చేస్తానని నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శనివారం గాజులరామారం డివిజన్ పరిధిలోని షిరిడి హిల్స్ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కార్యాలయంలో సిసి రోడ్లు, వీధి దీపాలు, యు జిడి మరమ్మతుల తదితర మౌలిక వసతుల కల్పనపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలోని అన్ని డివిజన్లో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా సిసి రోడ్లు, యుజిడి లాంటి మౌలిక సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గత పది సంవత్సరాల కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో షిరిడి హిల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు బ్రహ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యబాబు, సంయుక్త కార్యదర్శి వేణుగోపాల చారి, కోశాధికారి బాలకిషన్, సభ్యులు శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్తు

### తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఈవీ వేణుగోపాల్ రావు

**మొయినాబాద్,13(జనం సాక్షి):**
ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు ఉందని ప్రపంచంలో పోటీతత్వాన్ని ఎదుర్కొంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోగలుగుతారని తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి ఈ.వి.వేణుగోపాల్రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అమ్డాపూర్ చౌరస్తాలో గల జేబీఐఈటీ ఇంజనీరింగ్ కళాశాలలో 13వ గ్రాడ్యుయేషన్ డేను జేబీ గ్రూప్ విద్యా సంస్థల కార్యదర్శి కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా గురువారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఈవీ వేణుగోపాల్రావు పాల్గొని ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీ పట్టాలతో పాటు గోల్డె, సిల్వర్ మెడల్సు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్యను అభ్యసించి ఉంటేనే విజయాలు వరిస్తారన్నారు. అనుకున్నది సాధించాలనుకుంటే క్రమ శిక్షణ, విజ్ఞానంతో కూడిన విద్యను



అభ్యసించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం ఉన్నత విద్యను పోటీ పడుతు చదువుతున్నారని తెలియజేశారు. ఉన్నత విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని దానిని సద్వినియోగ పరుచుకొని ఉన్నత ఉద్యోగాలతో పాటు ప్రజా సేవా అంకితంతో పని చేయాలని పేర్కొన్నారు. అనంతరం టాలెంట్ ఎక్రిజిషన్ లీడర్, యాప్ అసోసియేట్ మదన్మోహన్ బంగారి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ప్రాజెక్టులు ఆవిష్కరణల ప్రదర్శన ఈవెంట్లు ఎంతో అవసరమని సూచించారు. కవరేజి గ్రాడ్యుయేట్ల విజయాలను హైలెట్ చేయడమే కాకుండా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా స్ఫూర్తినిస్తాయని అన్నారు. అనంతరం జేబీ విద్యా గ్రూప్స్ సంస్థ కార్యదర్శి కృష్ణారావు మాట్లాడుతూ జేబీఐటి ఇంజనీరింగ్ కళాశాలలో 13వ గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు. 2024 సంవత్సరంలో 430 మంది బీటెక్, ఎంటెక్, ఎంబీఏ విభాగాల్లో డిగ్రీల పట్టాలు పొందడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఈ విద్యా సంస్థలను మా నాన్న, అమ్మలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నాలుగు సంవత్సరాల పాటు ఉన్నత విద్యలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఇటూ విద్యా సంస్థలు, అటూ తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉందని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు కృషి చేసినప్పుడే వారు ఉన్నత స్థాయికి వెళతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహిత ఎస్వి విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కొలకలూరి ఇనాక్, జేబీ ఐటీ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ సి.హెచ్. సంజయ్, ప్రిన్సిపల్ డాక్టర్ పి.సి. కృష్ణమాచారి, రాజశేఖర్రెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వివిధ కళాశాలల హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో దరఖాస్తులకై మరో అవకాశం

- గృహజ్యోతి 200 యూనిట్ల లోపు విద్యుత్కై దరఖాస్తు చేసుకోవచ్చు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా బ్యూరో జులై 11 (జనం సాక్షి):**
గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని అర్హత ఉండి గృహజ్యోతి (200 యూనిట్ల లోపు విద్యుత్తు) పథకం అందని లబ్ధిదారులు ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. లబ్ధిదారులు ఇల్లు మారినప్పుడు, విద్యుత్తు మీటర్ యూనిక్ సర్వీస్ నంబర్ అనుసంధానంలో లోపాల వల్ల ప్రయోజనాలు పొందలేని వారు వివరాలు సవరించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఆయన తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఏవైనా



తప్పులు దొర్లినట్లు అయితే మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో వివిధ పథకాలకు ప్రజా పాలనలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, కొందరు అర్జీదారులు దరఖాస్తుల్లో తప్పులు పూరించిన యెడల లబ్ధి పొందకుండా ఉన్నారని ఆయన తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రజా పాలన పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు వీలుగా తప్పులను సరి చేసేందుకు ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గృహ జ్యోతి కింద విద్యుత్ బిల్లు, గ్యాస్ సిలిండర్కు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అందనట్లు అయితే రేషన్ కార్డు, విద్యుత్ బిల్లు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు లు, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రసీదు తో పాటు ప్రజాపాల సేవా కేంద్రాల వద్దకు వెళ్లి తమ దరఖాస్తులో ఉన్న తప్పులను సరి చేసుకొని అర్హులైన అర్జీదారులు ప్రజా పాలన పథకాల ఫలితాలను పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల, జులై 13 (జనంసాక్షి)**
ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 80 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ..చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన 80 మంది లబ్ధిదారులకు 26 లక్షల 97 వేల రూపాయలు అందించడం జరిగిందన్నారు. వేలాది మందికి పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందన్నారు. పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలను పక్కగా అమలు చేస్తామన్నారు. వచ్చే నెలలో రెండు లక్షల రుణమాఫీ మాఫీ చేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ



వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల, షాబాద్ మండలాల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, కావలి చంద్రశేఖర్, డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పాండు, మాజీ సర్పంచులు, లబ్ధిదారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

### కనీస వేతనం 26000 ఇవ్వాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రయ్య

**శంషాబాద్, జూలై 13 (జనంసాక్షి)**
శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా అధ్యక్షులు కే రామస్వామి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రయ్య పాల్గొన్నారు. చంద్రయ్య మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి కార్మికులందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలి అని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కనీస వేతనాల జీవోను విడుదల చేయాలని కాంట్రాక్టు కార్మికులు అనే తేడా లేకుండా కార్మికులందరికీ కనీస వేతనం 26000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లాలో వందలాది పరిశ్రమలు ఉన్నాయి, పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు భద్రత లేకుండా పోయిందన్నారు. సేఫ్టీ పరికరాలు యజమాన్యం ఇవ్వకపోవడం వల్లే ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందన్నారు. ప్రతి పరిశ్రమలో సేఫ్టీ పరికరాలు యాజమాన్యం కార్మికులకు కల్పించాలన్నారు. ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి పెద్దపీట

- ఈనెల 17న కేజీబీవి పాఠశాల భవన ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి
- ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రులు రాక
- డిసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మ



**కద్తాల్ జూలై 13(జనంసాక్షి):**
కద్తాల్ మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నర్సింహ్మ ఆధ్వర్యంలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మ, నాయకులు మాట్లాడుతూ కద్తాల్ మండల కేంద్రంలోని రూ3 కోట్ల 50 లక్షలతో అధునాతన సదు పాయాలతో నూతనంగా నిర్మిం చిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాల భవనాన్ని ఈనెల 17న బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఎక్సైజ్ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కేజీబీవీ పాఠశాల భవన ప్రారంభోత్సవ అనంతరం సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమానికి మంత్రులు రానున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని ఈనాటి విద్యార్థులే రేపటి భావి భారత భవిష్యత్ పౌరులని అన్నారు. అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థుల అనునగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. కల్వకుర్తి నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు.కల్వకుర్తి ప్రాంతంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకూ కుడా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. రానున్న రోజుల్లో కల్వకుర్తి ప్రాంతం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

### మేయర్ లతా ప్రేమ్ గౌడ్

**రాజేంద్రనగర్ జూలై 13(జనం సాక్షి)**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్నానని బిజెఎంసి మేయర్ ఎం.లతా ప్రేమ్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ పాత మసీదు ప్రాంతం వద్ద డ్రైనేజీ లీక్ సమస్యను ఆమె అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఎర్రకుంటలోని త్రాగునీటి సమస్య పరిష్కరించాలని, లో ప్రెజర్ వాటర్ రాకుండా ప్రెజర్ని పెంచి నీటి సమస్య తీర్చాలని హెచ్ఎమ్డబ్ల్యూఎస్ జిఎంతో చర్చించారు.



## ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను నాటాలి

### మేయర్ నీలాగోపాల్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ జూలై 13 (జనం సాక్షి)**
ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను నాటాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలాగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం నాలుగవ డివిజన్ లోని నందనవనం పార్కులో ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమానికి కమిషనర్ కృష్ణారావు, స్థానిక నాయకులకు కలిసి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నందనవనం పార్కులో మొక్కలను నాటారు. అనంతరం నీలా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మనిషికి ప్రాణవాయువును అందించే చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. పర్యావరణ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటడం అలవాటు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ శ్రీరాములు, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, గంగయ్య లా శ్రీనివాస్ యాదవ్, మహిళా నాయకురాలు సబితా జలంధర్ రెడ్డి, ప్రగతి నగర్ సీనియర్ నాయకులు సురేంద్ర కుమార్ యాదవ్, సుబ్బు, యుగంధర్ రెడ్డి, మేడ శ్రీనివాస్, భాస్కరాచారి, ఓంకార్, శివకుమార్, వెంకట్రావు, మహమూద్, స్వాతి పాల్గొన్నారు.

## ప్రజా అభివృద్ధే ప్రథమ కర్తవ్యం..!

### శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి

**శేరిలింగంపల్లి, జూలై 13 (జనంసాక్షి) :**
శేరిలింగంపల్లి రాజకీయాలు తనకు కొత్త కాదని, తనను నమ్మి ఓటేసిన ప్రజల అదృష్టమే తన ప్రథమ కర్తవ్యమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి సమక్షంలో శనివారం ఎమ్మెల్యే లాంఛనంగా కాంగ్రెస్ పార్టీలో చేరి కండువాను కప్పుకున్నారు. అనంతరం శేరిలింగంపల్లి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శేర్లింగంపల్లి రాజకీయాలలో ఎప్పటినుండో తను క్రియాశీల పాత్రను పోషిస్తున్నానని, ప్రస్తుత రాజకీయాలు తనకేమీ కొత్త కాదని ఎమ్మెల్యే తెలిపారు. శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టడంద్వారా ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానీయకుండా నిలబెట్టుకుంటానని ఆయన ఆ శాభావం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ఓట్లు వేసి గెలిపించిన ప్రజల అభీష్టమే తన అంతిమ కర్తవ్యమని, కొంతమంది స్వార్థపరుల ఆలోచనతో తనకు అవసరం లేదని... కోరుకున్న అభివృద్ధిని



ప్రజలు సాధిస్తే చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతుందని, గత ఎనిమిది నెలలలో రాష్ట్రంలో చేటు చేసుకున్న మార్పులు, జరిగిన అభివృద్ధిని పరిగణలోకి తీసుకొని నియోజకవర్గ పరిధి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో స్పష్టమైన సమీక్షను నిర్వహించి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముహూర్తం ఫిక్స్ చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తన చేరిక పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం హర్షం వ్యక్తం చేశారని, నిరంతరం ప్రజాసంక్షేమం కోరుకునే తనలాంటి ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీకి అవసరమని కూడా ఆయన చెప్పడం జరిగిందన్నారు. రానున్న నాలుగు సంవత్సరాలలో వీలైనంత నిధులు నియోజకవర్గానికి మంజూరు చేయించుకోవడం ద్వారా నియోజకవర్గం లోని అన్ని మౌలిక వసతుల కల్పన, పెండింగ్ పనులు పూర్తి, ఉద్యోగ, ఉపాధి విషయంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలు చేయడం జరుగుతుందన్నారు. వ్యక్తిగత స్వార్థం, అనుచరుగణం సంక్షేమంకోసం తాను మంకుపట్టు పట్టి కూర్చోలేనని, అంతిమంగా ప్రజల సౌలభ్యమే తనకు సురక్షితమని ఎమ్మెల్యేగాంచి పునరుద్ఘాటించారు. కాగా ఎమ్మెల్యే తో పాటు మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి, సీనియర్ నేత మొవ్వ సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నగరానికి భారీగా తరలి వెళ్లి ఎమ్మెల్యే అరికెపూడి సంఘీభావం ప్రకటిస్తూ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు

## న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

### హైకోర్టు న్యాయమూర్తులు మాధవి దేవి, అనిల్ కుమార్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 13( జనం సాక్షి)**
న్యాయవాదులు ఎదుర్కొంటున్న పార్కింగ్, అదనపు మెజిస్ట్రేట్ కోర్టు, అన్ని కోర్టులలో తగిన సిబ్బందిని మంజూరు కోసం కృషి చేస్తామని హైకోర్టు న్యాయమూర్తులు టి. మాధవి దేవి, అనిల్ కుమార్పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో అదనపు సబ్ కోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీమతి టి. మాధవి దేవి, అనిల్ కుమార్ హాజరైనారు. అంతకుముందు సంగారెడ్డి సమీపంలోని వైకుంఠ పురంలోని వెంకటేశ్వర స్వామి వారి దర్శించుకున్నారు. ఐబి గెస్ట్ హౌస్లో న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గం ఘనంగా సత్కరించింది. అనంతరం అదనపు సబ్ కోర్టు ప్రారంభోత్సవం తర్వాత బార్ అసోసియేషన్ లోని గ్రంథాలయానికి ఇరువురు న్యాయమూర్తులు ప్రారంభం చేసినారు. బార్ అసోసియేషన్ హాలును సందర్శించి, అసోసియేషన్ అధ్యక్షుని ఆధ్వర్యంలో న్యాయవాదులకు ఉచిత భోజన వసతి కల్పిస్తున్న భోజనశాలను సందర్శించి దానికి కితాబునిచ్చినారు. తదనంతరం న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఇబ్బందులైన పార్కింగ్, అదనపు మెజిస్ట్రేట్ కోర్టు మరియు అన్ని కోర్టులలో తగిన సిబ్బందిని మంజూరు చేయూటకై వ్రాతపూర్వకంగా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికై న్యాయమూర్తులు సానుకూలంగా స్పందించారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి , ఉపాధ్యక్షులు సూరిరెడ్డి , ప్రధాన కార్యదర్శి అంబరీష్, సంయుక్త కార్యదర్శి రమేష్ రాజ్,




కార్యవర్గ సభ్యులు మాధవి, అశోక్, ఆంజనేయులు, రమాదేవి, విజయ్, వినోద్, నిజాముద్దీన్, లలిత, పెంటయ్య పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలి



**జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ, జూలై 13 (జనం సాక్షి)**

ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీలు పొందేందుకు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బిఎం. సంతోష్ ఆదేశించారు. శనివారం ఐడి ఓసిలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఆరు గ్యారెంటీల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన దరఖాస్తులు ఎన్ని వచ్చాయని, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. మహలక్ష్మి క్రింద రూ. 500కే గ్యాస్ సిలిండర్ పొందేందుకు వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు ఎంతమందికి ఇచ్చారని అడిగారు. గృహ జ్యోతి పథకంను ఇప్పటివరకు ఎంతమందికి అమలు చేశారు, దరఖాస్తు చేసుకున్న వారిలో ఇంకా జీరో బిల్లు రాని వాళ్లకు నిబంధనల ప్రకారం అమలయేల కృషి చేయాలి అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి, ఇందుకోసం ఎన్ని బస్సులు వినియోగిస్తున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా సవరణలు ఎన్ని చేసుకున్నారని, మిగతా దరఖాస్తు దారులు సవరణలు చేసుకునేలా ఎంపిడిఓలు విస్తృత ప్రచారం గావించాలన్నారు. మహిళా శక్తిలో భాగంగా మహిళా శక్తీ కాంటీన్ , ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్, ఈవెంట్ మేనేజ్మెంట్, స్విచింగ్ సెంటర్లు, మైక్రో ఎంటర్ ప్రైసేస్, కస్టమ్ హైరింగ్ సెంటర్స్, మహిళా శక్తి మీ సేవ సెంటర్ల మరియు మిగిలిన అంశాలపై ఎన్ని యూనిట్స్ ఉన్నాయి, ఎంత ఇన్వెస్ట్మెంట్ అవుతుంది, ఎన్ని యూనిట్స్ ఐడెంటిఫై చేశారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి క్రింద 20 మీ సేవ కేంద్రాల వివరాల నివేదిక ఇవ్వాలన్నారు. సోమవారం రోజున మహిళా శక్తీ అంశాలపై అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎపియంలతో సమావేశం నిర్వహించాలన్నారు. గద్వాల, ఐజలో సాధ్యమైనంత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు సిద్ధం చేయాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల, గ్రామాల వారిగా వివిధ శాఖలకు జిల్లాకు కేటాయించిన లక్ష్యలను పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు ఎన్ని మొక్కలు పంపిణీ చేశారు, ఎన్ని నాటారో అడిగి తెలుసుకున్నారు. నాటిన మొక్కల రోజు వారి వివరాలను టిజిఎఫ్ ఎంఐఎస్‌లో నమోదు చేసి డైలీ రిపోర్ట్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మునిసి వెంకటేశ్వర్లు, నర్సింగరావు, జెడ్పి సిఈఓ కాంతమ్మ, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ విమల, డిపిఓ వెంకట్ రెడ్డి, ఏడిఈ రమేష్ బాబు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రక ఒప్పందం కుదిరిస్తాం

## సీఐటీయు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు



కోహీర్, జులై13 (జనం సాక్షి)

కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయును గెలిపిస్తే చారిత్రక వేతన ఒప్పందం కుదుర్చుకుంటామని సీఐటీయు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు పేర్కొన్నారు. మండలంలోని దిగ్వాల్ గ్రామ శివారులోని ఫిరమల్ కర్మాగారం కార్మిక సంఘం ఎన్నికల్లో భాగంగా శనివారం నిర్వహించిన గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. ఎర్ర జెండా అంటే నిప్పు అన్నారు. సీఐటీయు కార్మికుల కోసం పుట్టిందన్నారు. సర్వదా కార్మిక శ్రేయస్సు కోసం కృషి చేస్తుందన్నారు. తమను ఒడిస్తే నష్టపోయేది కార్మికులే అన్నారు. గెలిపిస్తే సేవ చేసే అవకాశం కల్పించిన వారౌతారన్నారు. ఫిరమల్ కర్మాగారం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అయినా పర్మనెంట్ ఉద్యోగుల సంఖ్యను తగిస్తుందన్నారు. కర్మాగారం యాజమాన్యం మెడలు వంచి కార్మికులకు లాభం చేకూరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా అధ్యక్షులు మల్లేశం, అడ్వైజర్ రాంచందర్ నాయకులు నర్సయ్య, రాజిరెడ్డి కార్మికులు పాల్గొన్నారు.

# గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులకు సహకరించాలి



**జిల్లా ఎస్పీ డి. జానకి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, గంజాయి లాంటి మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు. జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపల్ లతో మరియు పోలీసు అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా, క్రయవిక్రయాల వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందని, మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారిందని, యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయి రవాణాకు పాల్పడుతున్నారని, ఇలాంటి యువత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసు అధికారులకు ఆమె సూచించారు. అలాగే ప్రతి కాలేజీలో యాంటి డ్రగ్ కమిటీలను నియమించాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి ఇతర మత్తు పదార్థాలను గతంలో విక్రయాలు, రవాణా కు పాల్పడిన నేరస్తులతో పాటు, మత్తు పదార్థాలను వినియోగించే వ్యక్తుల సమాచారాన్ని సేకరించి వారిపై నిరంతరం ప్రత్యేక నిగా ఉంచాలని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆమె కోరారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా అమ్మకాల సమాచారాన్ని జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712659360కి సమాచారం ఇవ్వలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, డిఎస్పి వెంకటేశ్వర్లు, డి సిఆర్‌బి డిఎస్పి జివి.రమణా రెడ్డి, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్‌లు, సిఐలు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి సాయంపై ప్రభుత్వ కుట్రలు

## తూతూ మంత్రంగా రైతు భరోసా అభిప్రాయ సేకరణ

- కాంగ్రెస్ కార్యకర్తలు ఏసీ హాల్‌లో
- అసలైన రైతులు ఆరుబయట
- బీఆర్ఎస్ నేతల ధ్వజం



**వనపర్తి జూలై 13 (జనంసాక్షి)**

రైతు భరోసా అమలుపై వనపర్తి ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన అభిప్రాయ సేకరణ తూతూ మంత్రంగా కొనసాగిందని, రైతులకు అందజేసే పెట్టుబడి సాయాన్ని కుదించడానికే కుట్రలు పన్నుతున్నా రని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేశ్ బాబు ధ్వజమెత్తారు. శనివారం స్థానిక పట్టణ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఏసీ హాలులో కూర్చోబెట్టుకొని సకల మర్యాదలు చేశారని, అసలైన రైతులను కలెక్టరేట్ ముఖద్వారం వద్ద కూర్చోబెట్టి అవమాన పరిచారని అన్నారు. ముందస్తుగా ఎంపిక చేసిన కాంగ్రెస్ కార్యకర్తలతో మాత్రమే మాట్లాడించి మాత్రమే మాట్లాడించి, ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించిన మేరకే చెప్పాలని కట్టడి చేసి రైతు భరోసాపై వారి అభిప్రాయా లు సేకరించారని ఆరోపించారు. రైతులనబడే వారి కంటే ముందే మంత్రులు ఉపన్యాసాలిచ్చి వెల్లడించిన అంశాలనే అభిప్రాయాలుగా చెప్పించారని అన్నారు. మీటింగ్ హాల్‌లో జర్నలిస్టులు పాల్గొనకుండా నిరోధించి, మీడియా పట్ల చూపుతున్న ప్రభుత్వ నిర్బంధాలను చాటుకున్నారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని మానిఫెస్టోలో ప్రకటించినప్పుడు ఎన్ని ఎకరాలకు ఇవ్వాలో, ఎవరెవరికి ఇవ్వాలో తెలియలేదా అంటూ ప్రశ్నించారు. పంట పెట్టుబడి ఇవ్వడానికి చేతగాక కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ కు రైతుల ఉసురు తగులుతుందని అన్నారు. ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన రైతులు 92 శాతం ఉన్నారని, 10 ఎకరాల నుంచి 30 ఎకరాల వరకు భూములున్న రైతులు 6% ఉన్నారని, జాకీర్దారులు, జమీందారులు, 100 ఎకరాలపై ఉన్న వాళ్ళు కేవలం 2 శాతమే ఉన్నారని వివరించారు. 8 శాతం ఉన్న ధనికుల కోసం 92 శాతం ఉన్న పేద రైతుల పొట్ట కొట్టడం న్యాయమా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో 71 వేల రైతు కుటుంబాలు ఉండగా, గత ప్రభుత్వం 69 వేల రైతు కుటుంబాలకు రైతుబంధు ఇచ్చిన సంగతి మీకు గుర్తు లేదా అన్నారు. కాలయాపన చేయకుండా పెంచి ఇస్తామన్న రైతు భరోసా సాయాన్ని వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసాపై తమ అభిప్రాయాలను తెలియజేస్తామని వచ్చిన ప్రతిపక్ష నాయకులను రానివ్వక పోవడం దుర్మార్గమని అన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు నాగన్న యాదవ్, కంచ రవి, బీఆర్ఎస్ నాయకులు యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము, మన్యం నందిమల్ల రాము, కడుకుంట్ల వెంకటేష్, తోట శ్రీను, వజ్రాల రమేష్ పాల్గొన్నారు.



## పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం

### డిఎస్పి ఎన్ లింగయ్య

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి)**

మక్తల్ సర్కిల్, కోస్గి సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు డిఎస్పి ఎన్ లింగయ్య సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ ఉన్న(అండర్ ఇన్వెస్టిగేషన్) కేసుల లో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి సిఐ, ఎస్ఐలను అడిగి తెలుసుకొని, ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతు గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి ఏ ఏ అంశాలు క్రోడీకరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి,కేసులు ఛేదించాలి. కేసుల్లో శిక్షల శాతం పెంచాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి. పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలి. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి. గంజాయి, గుట్కా,పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలి. ఫోక్సో,ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి,60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్కు తెలిసి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐలు చంద్ర శేఖర్, దస్రు నాయక్, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, ఎండి నవీద్, అబ్దుల్ ఖాదర్, బాల వెంకట రమణ, రామ్ లాల్ పాల్గొన్నారు.

# పాత మఖ్తల్‌కు పూర్వ వైభవం తీసుకువస్తాం



- ఆస్పత్రికి అనుబంధంగా నర్సింగ్ కాలేజీకి కృషి
- సంత, డిగ్రీ కళాశాలకు శాశ్వత పరిష్కారం
- కలెక్టర్‌తో కలిసి సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మఖ్తల్ జూలై 13 (జనంసాక్షి)**

మఖ్తల్ పట్టణంలోని పాత బజార్, పరిసర ప్రాంతాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. శనివారం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. తొలుత మఖ్తల్ పెద్ద చెరువును పరిశీలించారు. ఆ తర్వాత పాత బజార్ వద్ద సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కోసం ఇప్పటికే ఫైల్ పంపించామని, త్వరగా అనుమతి ఇస్తే వెంటనే పాత బజార్ వద్ద సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభించుకుంటామని అన్నారు. ఆ తర్వాత మఖ్తల్ ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. పట్టణానికి మంజూరైన150 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం యూ ఆకారంలో నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నామని, దీంతో రాబోయే రోజుల్లో నర్సింగ్ కళాశాల సైతం మఖ్తల్‌కు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇక ఎస్సీ బాలికల హాస్టల్, బాలుర ఉన్నత పాఠశాల వెనుక డ్రైనేజీ, రహదారి దారుణంగా ఉండటంతో వెంటనే సీసీ రోడ్డు, డ్రైనేజీ కి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆ తర్వాత సంత బజార్ వద్ద నిర్మాణాన్ని పరిశీలించారు. డిగ్రీ కళాశాల కోసం సొంత భవనం లేదని, అదే విధంగా క్రీడా మైదానంకు, పశువుల సంత నిర్వహించేందుకు సైతం స్థలం కావాలని తహసిల్దార్ ను కోరినట్లు చెప్పారు. ఇక మఖ్తల్ కు మంజూరైన కోర్టు కోసం మహిళా సమాఖ్య భవనం, క్యాంప్ కార్యాలయాలను పరిశీలించారు. వీలైనంత త్వరగా కోర్టును ప్రారంభించాలని సూచించారు. దీంతోపాటు ఎంపీపీ ఆఫీస్



ముందు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పూర్తి వివరాలతో ఫైల్ ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి తోపాటు కలెక్టర్ కు అందించామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై త్వరగా నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సువర్ణరాజ్, ఎంపీడీవో గోవింద్ రావు, మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్, వైస్ చైర్మన్ అఖిల రాజశేఖరరెడ్డి, లక్ష్మారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, ఆనంద్ గౌడ్, గోలపల్లి నారాయణ, బల్ రాం రెడ్డి, బాల్చేడ్ మల్లిఖార్జున్, వల్లంపల్లి లక్ష్మణ్, కావలి రాజేందర్, ఫయాజ్ , వాకిటి శ్యామ్, లొడ్డ అంజి, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదీ



**వనపర్తి బ్యూరో జూలై 13 (జనంసాక్షి)**

ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, అన్నారు. జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా జాతీయ పార్టీ పిలుపు మేరకు శనివారం వనపర్తి పట్టణంలోని 25 వార్డులో నాయకులు పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్, ఆధ్వరంలో మొక్కలు నాటడం జరిగింది. వనపర్తి పట్టణ అధ్యక్షులు బచ్చు రామ్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మాట్లాడుతూ అడవులు తరిగిపోతున్నాయని దీనివల్ల వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతూ వర్షపాతం తగ్గుతున్న పక్షంలో మానవ జీవితమే అల్లకల్లోలం అయ్యే పరిస్థితి ఏర్పడే ప్రమాదం రాకుండా ఉండాలంటే ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి అని కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సుమిత్రమ్మ,ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శామ్యూల్, పట్టణ నాయకులు చిలుక లక్ష్మీనారాయణ ,కడమంచి శివ, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్ సాగర్, కార్యకర్తలు కాలనీవాసులు చంద్రుడు, జమున, అలివేలమ్మ, ఆనంద్ కుమార్, విజయ,నాగమణి ఇతరులు కాలనీలో మొక్కలు నాటారు.

# అభాగ్యులని ఆదుకోవాలి



**డాక్టర్ ప్రేమ్ కుమార్**

**గద్వాల నడిగడ్డ, జులై 13 (జనం సాక్షి)**

ఆపదలో ఉన్నవారిని, అభాగ్యులకు 108, 104 మరింత చేరువై ఆదుకోవాలని, సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ కోరారు. కొత్తగా వచ్చిన డిస్ట్రిక్ కో ఆర్డినటర్ రత్నంను గద్వాల జిల్లా ఆసుపత్రిలో మర్యాద పూర్వకంగా కలిసి, గద్వాల డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్‌గా వచ్చినందుకు శుభాకాంక్షలు తెలుపుతూ, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. నాగర్ కర్నూలు, హైదరబాద్ డిస్ట్రిక్ట్ లో పని చేసి గద్వాల జిల్లాకి వచ్చిన సందర్భంగా జిల్లాకి మరిన్ని సేవలు అందించాలని, ప్రజల మన్ననలు పొందాలని,108, మరియు 104 సేవలు మరింత విస్తరించాలని, ప్రజల సంక్షేమం మే లక్ష్యంగా పనిచేయలని, గద్వాల జిల్లాలో మారుమూల ప్రాంతాలకి కూడా ఈ సేవలు ఎంతో అవసరమని, బాలింతలు, ప్రమాదాల్లో గాయపడ్డ వారికి మీ సేవలు, తక్షణ అవసరంగా ఉపయోగపడుతూ వారి ప్రాణాల ను రక్షిస్తున్నాయని, జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరికీ సహాయపడుతూ వారి ప్రశంసలు పొందాలని ఈ సందర్భంగా సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.

# కాలుష్యం వెదజల్లుతున్న కార్మగారం

- దిగువున ఉన్న చెరువులోకి కాలుష్య నీరు
- వెదజల్లుతున్న దుర్వాసన దెబ్బతింటున్న పంటలు
- పట్టీంచుకొని సంబంధిత అధికారులు



**ఝరాసంగం, జులై 13 (జనం సాక్షి):**

రసాయన కర్మాగారం యాజమాన్యం పచ్చని పల్లెలను కాలుష్యంతో ముంచెత్తుతున్నాయి. దీన్ని అరికట్టాల్సిన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవరించడంతో కర్మాగార యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. భూగర్భ జలాలు, చెరువులు నీళ్ళు రంగు మారడంతో మూగజీవాలు వాటిని త్రాగడం వల్ల రోగాలబారిన పడుతున్నాయి. ఈ దుస్థితి..ఝరాసంగం మండలంలోని కుప్పానగర్ గ్రామ శివారులోని శ్రీత రసాయన కర్మాగార యాజమాన్యం ప్రతి రోజు కర్మాగారం నుంచి వెదజల్లుతున్న వ్యర్థాల వల్ల చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. ఈ కర్మాగారం ప్రధాన రహదారి దగ్గరలో ఉండడంతో వాహనదారులు దుర్వాసన భరించలేక ఆనారోగ్యాల పాలవుతున్నారు. ప్రతి రోజు ఝరాసంగం, రాయికోడ్, తుమ్మన్ పల్లి గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం ఈ రోడ్డు గుండా జహీరాబాద్ పట్టణంకు వెళ్ళుతుంటారు. ఫ్యాక్టరీ యాజమాన్యం వదులే వాసన వల్ల తలనొప్పి బాధకు లోనవుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఫ్యాక్టరీ చుట్టూ పరిసర ప్రాంతాల్లో రైతులు సాగు చేసుకున్న పత్తి పంట రసాయన వల్ల ఎదగడం లేదని రైతులు వాపోతున్నారు. సమీపంలోని గుండం చెరువులోకి కాలుష్య వ్యర్థాలను వదలడం వల్ల మూగజీవాలు ఆ నీటిని త్రాగడం వల్ల మృత్యువాత పడుతున్నాయి. వ్యవసాయ బోర్లలో నీరు రంగు మారుతున్నాయని ఆయా గ్రామాల రైతులు పేర్కొన్నారు. రాత్రి వెళ్ళలో ఒకేసారి దుర్వాసన వదలడం వల్ల చిన్న పిల్లలు శ్వాస కోశ వ్యాధులతో బాధపడుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పలుమార్లు స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఏలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కర్మాగార యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కర్మాగార యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### శంభుని జగదీశ్వర్, కుప్పానగర్



శ్రీత కర్మాగార యాజమాన్యం వదులుతున్న వ్యర్థాల వల్ల చుట్టూ ప్రక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కర్మాగార యాజమాన్యంపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోని, ఫ్యాక్టరీ ని ఇక్కడి నుంచి తరిలించాలి. రైతుల సాగు చేసుకున్న పంటలు ఎదగడం లేదు.

## వాసన భరించలేక పోతున్నాం

### బొగ రోహిత్, కుప్పానగర్



ఈ వాసన వల్ల తలనొప్పి వస్తుంది. ఈ కర్మాగారం వల్ల చుట్టూ ప్రక్కల గ్రామాలు కాలుష్యంతో నిండిపోయాయి. వర్షం కురిసేటప్పుడు రాత్రిలో వాసన ఒకేసారి వదులుతున్నాడు. దీంతో చిన్నారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత




**విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్**

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 13 (జనం సాక్షి)**

పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ పేర్కొన్నారు. శనివారంజిల్లా కేంద్రమైన సంగారెడ్డి శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. అలాగే శ్రీ చైతన్య విద్యాసంస్థల ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ బిఎస్ రావు ప్రథమ వర్ధంతి శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే అవసరం ఉందన్నారు. స్వచ్ఛమైన వాతావరణం కావాలంటే మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్, శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య ఏజీఎం వెంకట్, అకాడమిక్ కోఆర్డినేటర్ స్వామి, పాఠశాల ప్రిన్సిపల్ మల్లేశం, హై స్కూల్ డీన్ మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆయమ్మ అంతే!

## ఆమె ఒక మదర్ థెరీసా!



అంత మొత్తం అపరాధం కింద ఆయన జీతం మొత్తం ప్రభుత్వానికే కట్టేసే వాడు. చాలనిదానికి వాళ్ళ డిపార్ట్మెంట్ లోనే ఎవరివద్ద అయినా వడ్డీకి అప్పు తీసుకునే వాడు. " మేయ్ జయా.. ఈనెల ఇంకా జీతం రాలేదు. లేట్ అవుతుంది, ఎట్లో నువ్వే ఈనెల సర్దుకోవల్ల" అనే వాడు కుశాలగా నవ్వడానికి ప్రయత్నం చేస్తూ.. ఆయనకి కానీ మా అమ్మకి కానీ అపద్దాలు చెప్పేది తెలియదు. ఏది ఎట్లున్నా మాకు ఎప్పుడూ వాళ్ళు అపద్ధాలు చెప్పిందే లేదు. నిజాలే చెప్పేవాళ్ళు. మాకూ అపద్దాలు చెప్పే అలవాటూ అందుకే రాలేదు. ఒక నెల జీతం రాకపోతే అప్పో సప్పో చేసి ఇల్లు గడుస్తుంది కానీ, ఆరునెలలు పడుతుంది ఆ అప్పు వడ్డీ అంతా తీరి సరిగ్గా కుదురుకోవడానికి. "ఏం చేసేదమ్మా ఖర్మ..అందర్లాగా కాదు, మా ఆయన పదకొండు నెలల జీతగాడు" అని మాత్రం అనేది మా అమ్మ. మా నాయనకు మాయమ్మ చేతుల్లో జీతం డబ్బు పెట్టేయడమే తెలుసు. ఇంకేం తెలియదు. బీడిలు, టీలు తాక్కుంటా ఉండిపోతే సంసారం అంతా మాయమ్మే చూసుకునేది.

అయితే మా నాన్నకు ఒక అలవాటు ఉండేది. ఎప్పుడైనా సరే ఆయన వచ్చే సమయానికి ఇంట్లో మా అమ్మ ఉందంటేనే ఆయన ఇంట్లోపలకి వస్తాడు. మా అమ్మ ఇంట్లో లేదంటే, ఇంటి బయటే అరుగు పైన కూర్చునేస్తాడు. నేను, మా తమ్ముడు ఇద్దరం ట్యూషన్ కి వెళ్ళి ఉంటే, ఇంటి బయట మా అమ్మ తలుపుకు చిలుకు(గొళ్ళెం) పెట్టి వెళ్లి ఉంటుంది. చుట్టూ పక్కల ఇండ్లకు వెళ్ళినప్పుడు ఆమె ఇంటికి ఎప్పుడూ తాళం వెయ్యదు. ఆమెకు తాళంవేసి వెళ్ళే అలవాటు లేదు.

ఎస్టీ కాలనీలో మా బంధువుల ఇండ్లన్నీ పక్క పక్క లోనే, కొంచెం ముందూ వెనకా ఉంటాయి. ఇంటికి అటూ ఇటూ ఉన్న వాళ్ల ఇళ్లకు వెళ్లి రావాలంటే తాళం వేసి వెళ్లాల్సిన అవసరం లేదు కదా అని మా అమ్మ అంటుంది.

మా నాయనకు ఆమె లేకుండా ఇంట్లోపలకి వచ్చే అలవాటు లేదు. ఇంటికి రాగానే మాయమ్మ ఇంట్లో లేదంటే ఆయమ్మ కోసం ఎదురుచుస్తా మా నాయన మా ఇంటి బయటే కూర్చునేస్తాడు. మూడో నాలుగో బీడీలు ఊది పారేస్తాడు. అప్పటికే ఆయన బాగా అలసిపోయి ఉంటాడు. ఒళ్లంతా చెమటలు పట్టి ఉంటుంది. అడవి అంతా తిరిగి వచ్చినా, చెక్ పోస్టులో డ్యూటీ చేసి వచ్చినా, అటవీశాఖ ఉద్యోగిగా ఆయనకు శారీరక శ్రమ ఎక్కువ. అందునా డ్యూటీ అయిపోయిన తర్వాత ఆయన నేరుగా బస్సు ఎక్కి ఇంటికి చేరడు కదా.

బస్సు చార్జీలకోసం డబ్బు ఖర్చుపెట్టడం ఆయనకు నచ్చదు కదా, ఖర్చు లేకుండా ఫ్రీగా లారీలోనే ప్రయాణం చేసి వస్తాడు. ఆ మిగిలిన డబ్బులకి ఏ పండో, స్వీటో, జనరల్ నాలెడ్జ్ పుస్తకమో ఏదో ఒకటి మాకోసం తెస్తాడు కదా. ఖాకీ బట్టలు వేసుకుని ఫారెస్ట్ చెక్ పోస్టులో ఆయన చేయి ఊపితే చాలు, ఏ లారీ అయినా ఆగిపోవాల్సిందే. ఆయన లారీలో చాలా దూరం ప్రయాణించటం వల్ల, బస్టాండ్ వద్ద లారీ దిగిన తర్వాత ఆయన బరువైన బ్యాగ్ మోసుకుంటూ చాలా అలసిపోయి చెమటలు కక్కుకుంటూ ఇంటికి వస్తాడు. అప్పటికే అయన బాగా అలసిపోయివుంటాడు. వయసు కూడా ఎక్కువ కాబట్టి, దగ్గు, ఆయాసం, ఉబ్బసం వల్ల అయన అప్పటికే గసపోస్తా ఉంటాడు.

అంత అలసిపోయి ఇంటి ముందుకు రాగానే, తలుపులు మూసి ఉండటం గొళ్ళెం పెట్టి ఉండటం చూడగానే ఆయనకు ప్రాణం ఉస్సురుమంటుంది. ఎక్కడలేని నీరసం ముంచుకు వస్తుంది. విపరీతంగా కోపం వస్తుంది. మా నాయనకు అట్లా ఇంటికి ఆమె తాళం వేయకుండా వెళ్లడం అస్సలు నచ్చదు. ఆయన వచ్చే సమయానికి మాయమ్మ ఇంట్లో లేకపోవడంతో ఎప్పుడూ పెద్ద గొడవ మొదలవుతుంది. తను ఇంటికి వచ్చే సమయానికి, మాయమ్మ ఇంట్లో లేకపోవడం, ఆయనకు కోపం వచ్చే సవాలక్ష కారణాలలో ముఖ్యమైంది. ఆయనకు అసలే కోపం ఎక్కువ. ముక్కు మీదే వుండి, పిలిచీ పిలవగానే గభాలున వచ్చేస్తుంది కోపం.

మా అమ్మ ఎప్పుడూ అంటూ ఉంటుంది.." నీ కేమబ్బా.. ఊరికే ఊరికేనే కోపం వచ్చేస్తుంది. అయినా చీమ చిటుక్కుమన్నా కోపం వచ్చే ఇలాంటి ఆగింతం మొగవాడ్ని నేను ఇంతవరకు ఎక్కడా చూడలేదు. మొగుడు ఇంట్లో కూలి డబ్బులు అస్సలు ఇయ్యడమే లేదంటే , పిలకాయలు ఆయమ్మ పస్తులు ఉండారంటే ఆ కతేందో మాట్లాడదామని మా ఆడబిడ్డ పిలిస్తే వాళ్ళ ఇంటికి పోయింటిని అది కూడా తప్పేనా..సామీ" అని దీర్ఘాలు తీస్తుంది. చాలాసార్లు నెమ్మదిగానే తన గైర్హాజరికి మెత్తగానే జవాబు చెపుతుంది కానీ ఒక్కోసారి మా అమ్మకు కూడా ఉన్నట్టుండి కోపం ముంచుకు వచ్చేస్తుంది.

"ఇప్పుడు ఏమైందని అంత ఆగింతం చేస్తా ఉండావు? ఇంట్లో లబ్బి ఏమైనా పెట్టిండావా? బంగారం ఉందా? వెండి ఉందా? దుడ్లు ఉండాయా? ముడ్డి చుట్టూరా ముప్ఫయిఆరు అప్పులు పెట్టుకొని బతకతా ఉంటే ఎవురో వస్తారంట..ఈడుండే సొత్తు కోసం సామాన్ల కోసం..".

ఆమె కోపంగా చెప్పినా, ముక్కు చీదతా చెప్పినా, కరుగ్గా చెప్పినా, ఏడుపు గొంతుతో చెప్పినా మా నాయనకి ఆమె ఎప్పుడు ఏం చెప్పినా నచ్చేది కాదు. కానీ ఆమెకు బదులు చెప్పేవాడు కాదు. ఆయనకు ఎంత కోపం వున్నా సరే, ఆమెకు కోపం వచ్చినప్పుడు ఆయన పూర్తిగా తగ్గిపోయేవాడు. అట్లా ఆయన తగ్గిపోవడమే వాళ్లిద్దరి అన్యోన్యతకి కారణమేమో .

"మొగోడు అన్యంక చిలుకు తీసి తలుపు తోసి లోపలికి పోయి, బ్యాగు ఆ పక్కనేడో పడేసి, గుడ్డలు మార్చుకుని పంచ కట్టుకోవడం కూడా తెలీదా ఇంత పెద్ద మొగోనికి? నేనుండి ఏం చెయ్యాలంట? ప్యాంటు విప్పి పంచ కట్టించల్లనా?" అని ఆమె ఎదురుదాడి ప్రారంభించేస్తుంది.

మా అమ్మ గొంతు పెద్దదయ్యేకొద్దీ మా నాయన గొంతు మెత్తగా మారిపోతుంది. ఆమెకి నిజంగా కోపం వచ్చిన అన్ని సందర్భాలలో, ఆయన తప్పు వున్నా, లేక పోయినా ఆయన పూర్తిగా తగ్గిపోతాడు. "మేయ్ జయా.. టీ పెట్టు.." అని మాట మార్చేస్తాడు, ఇంటి ముందుకు వెడుతూ మా నాయన అశోకా బీడీనో, గణేష్ బీడినో వెలిగించుకుంటా .

ఆ గొంతులో అన్నీ పలుకుతాయి. ఆ గొంతులో వినయం ఉంటుంది. ఆ గొంతులోనే బ్రతిమాలడం ఉంటుంది. ఆ గొంతులోనే ప్రాధేయ పడటం ఉంటుంది. ఆ గొంతులోనే అభ్యర్థన ఉంటుంది. ఎందుకో మాయమ్మ ముందు అయన ఎప్పుడూ చాలా అణకువగా ఉండిపోతాడు. ఎందుకట్లా అయన తగ్గి ఉంటాడో మాకు చిన్నప్పుడు తెలిసేది కాదు. మా నాయన చదువు అంతంత మాత్రమే. మా అమ్మ బాగా చదువుకుంది కాబట్టి అది మా నాయన మా అమ్మ చదువుకి ఇచ్చే మర్యాద అని మాకు అర్థం కావటానికి ఎన్నో ఏళ్ళు పట్టింది. ఒకోసారి మాయమ్మ చుట్టుపక్కల ఇండ్లలో కాకుండా కొంచెం దూరం వెళ్లి ఉంటుంది. ఎస్టీ కాలనీలో పందులు మేపే వాళ్ళు ఉన్నారు. బాతులు మేపే వాళ్ళూ ఉన్నారు. ఎర్రమన్ను ముగ్గుపిండి అమ్మే వాళ్ళు ఉన్నారు. వెదురు దబ్బలు చీల్చి చేటలు గంపలు తట్ట లు బుట్టలు అల్లిక చేసి అమ్మే వాళ్ళు ఉన్నారు. సోది చెప్పేవాళ్ళు వున్నారు.

మాయమ్మ వాళ్ళ నాయనేమో అటవీశాఖలో అధికారి. మా నాయన వాళ్ళ నాయనేమో గాడిదలు మేపే వాడు. అదీ తేడా.! అడవి నుండి ఎండుకట్టెలు గాడిదల పైన తీసుకొని వచ్చి, ఊర్లో అమ్మడం మా నాయన వాళ్ళ నాయనకు వృత్తిగా ఉండేది. ఆయనకు పందుల వ్యాపారం కూడా ఉండేది. అయన అస్సలు ఏమీ చదువుకోని వాడు. ఎట్లో ఒగట్లా కష్టపడి మా నాయన వాళ్ళమ్మ బాలమ్మ దగ్గిర తన్నులు తిని, అంతో ఇంతో ఆ కాలంలో చదువుకున్నాడు కాబట్టి అప్పట్లో ఫారెస్ట్ గార్డ్ గా ఉద్యోగంలో చేరిపోయాడు. దాంతో ఆయనకి గాడిదలు కాసే పని తప్పోయింది. మామూలుగా స్కూల్లో సరిగ్గా చదవని పిల్లలని టీచర్లు తిడతా వుంటారు. "ఏమ్రా ..సరిగ్గా స్కూలుకు రాకపోతే చదువు ఎట్లా వస్తుంది మీకు ? సరిగ్గా సదువుకోక పోతే గాడిదలు, పందులు కాసే దానికి తప్ప ఇంక దేనికి మీరు పనికి రాకుండా పోతారు" అని .! మా కాలనీలో వుండే పిలకాయలకి భలే నవ్వు వస్తూ వుంటుంది.. ఆ మాటలు వింటా

➤ రేపటి సంచికలో

# పండుటాకులు



టప్..టప్.. ఇంకొక పండుటాకు కింద పడింది. వెంటవెంటనే మరికొన్ని పడ్డాయి. జనవరినెల తెల్లారగట్ల సూర్యుడు తూర్పుదిక్కున ఎర్రగా ఉదయిస్తున్నాడు. పచ్చనిచెట్ల కిందా, తనంత ఎత్తే ఉన్న మొక్కలకూ ఉన్న పండుటాకుల్ని ఆవిడ వేళ్ళు చురుగ్గా ఏరేస్తున్నాయి. వాటిని ప్రేమగా ఏరి జాగ్రత్తగా ఎడమచేతికి తగిలించుకున్న సంచీలో వేస్తోంది ఆమె. ఒక ఏడాదిగా ఆవిణ్ణి నేను దాదాపు ప్రతిరోజూ చూస్తున్నాను. నెరిసిపోయి చిందరవందరగా ఉండే జుట్టూ, అందంగా మెరిసే మొహం%ొ% ఏదో వెతుకుతున్నట్టు ఎటో చూస్తూ ఉంటుందావిడ. ఆవిడ కనబడగానే నేను ఒక్కక్షణం ఆగి, చిరనవ్వుతో పలకరించి ముందుకి సాగిపోతుంటాను.

పార్కు గేటు దగ్గరుండే వాచ్‌మాన్ చేత్తో సైగచేసి ఆ ముసలావిడకి మతిస్థిమితం లేదని నాకు చెపుతూ ఉంటాడు. అతనలా అన్నప్పుడల్లా నా మనసు చాలా బాధపడుతుంది. కళ్ళురిమి వాణ్ణి కోపంగా చూస్తాను, కానీ వాడి వంకరనవ్వూ, పార్కులో ఉండే చిన్నపిల్లల ముసిముసినవ్వులూ, 'ఏయ్, పిచ్చిదిరా.. అటువైపు వెళ్ళద్దు..' అంటూ ఆవిడని ఎగతాళి చెయ్యడం మాత్రం ఆగవు.

ఆ పిచ్చావిడ అటుగా వెళ్ళేవాళ్ళనెవరినీ ఆపదు, పలకరించదు, ఎవరి పనులకీ అడ్డురాదు. పార్కులో జారేబండ మీద జారుతూ కిలకిల నవ్వే పిల్లలవైపు ఆశగా చూస్తుంది. లేదా పచ్చని మొక్కల్లో పండుటాకుల్ని వెతికి మరీ తుంపుతూ ఉంటుంది. అయినా ఆ పార్కుకి వచ్చేవాళ్ళందరూ ఆవిణ్ణి పిచ్చావిడ అనే అంటుంటారు. కొన్నాళ్ళు గడిచాయి. ఒకరోజు ఆవిడ ఒంటరిగా లేదని గమనించాను. ఆవిడ వెంట ఒక ఆయాలాంటి మనిషి వచ్చింది. బహుశా ఇంట్లోవాళ్ళకి ఆవిణ్ణి పార్కుకి ఒంటిగా పంపకూడదన్న సంగతి ఇప్పటికి అర్థమైనట్టుంది. ఇద్దర్నీ చూసి ఆగాను. ఆవిడ నావైపు చూడగానే "నమస్కారమండీ!" అన్నాను. ఆవిడ ముందు బెదిరినట్టు కనిపించింది, 'నువ్వెవరు?' అన్నట్టు నాకేసి చూసింది, తరవాత నెమ్మదిగా ఆవిడ పెదవులమీద చిరునవ్వు లీలగా విచ్చుకుంది.

ఆయా ఆవిడ చెయ్యి పట్టుకుని నడిపించే ప్రయత్నం చేస్తోంది, కానీ ఆవిడకి బెంచి మీద కూర్చోవాలని ఉన్నట్టుంది, బెంచి వైపు వెళ్తోంది.

"మీ పేరేమిటండీ?" నెమ్మదిగా, మాటల్ని స్పష్టంగా పలుకుతూ అడిగాను. ఆవిడ ముందు ఆయావైపు చూసి, తర్వాత నావైపు చూసింది. మళ్ళీ అదే చిరునవ్వు, కానీ నోరు విప్పి ఏమీ అనలేదు.

మర్నాడూ, ఆ తరవాతి రోజూ మళ్ళీ అదే ప్రశ్న వేశాను. ఈసారి ఎన్నో ఏళ్ళ తరవాత ఆ పెదవులు విడిపడ్డట్టు, "మందాకిని" అంది తడబడుతూ. ఆ గొంతు తియ్యగా ఖంగుమంది. ఆయా ఆశ్చర్యంగా నావైపు చూసింది. ఇప్పుడావిడ పేరు తెలిసిపోయింది. మర్నాడు పార్కుకి చేరుకోగానే అప్పటికే ఆవిడ వచ్చి మామిడిచెట్టు దగ్గర నిలబడి ఉండడం చూశాను. దూరంనించే నన్ను చూసి నవ్వింది. చెట్టునుంచి రాలిన కొన్ని ఆకుల్ని ఏరుకుని బెంచి మీద కూర్చుంది. నన్ను వచ్చి తన పక్కన కూర్చోమని సైగ చేసింది. నన్ను వాకింగ్‌కి వెళ్ళనివ్వలేదు. నా కుర్తాని చేత్తో రాస్తూ కూర్చుంది. ఆ రంగూ డిజైనూ తనకి చాలా నచ్చిందని చెపుతున్నట్టు! ఉన్నట్టుండి, "చీర.." అంది. ఇంకా ఏమైనా అంటుందేమోనని ఆవిడవైపు చూశాను. నేనేమీ మాట్లాడకపోయేసరికి, తన చీర కొంగు తీసి పట్టుకుని, "చీర!" అంది మళ్ళీ. నేను చీర కట్టుకోలేదేమని అడుగుతోందనుకున్నాను. "చీర కట్టుకుని వాకింగ్ చెయ్యడం కష్టం," అన్నాను. నాకు ఆలస్యమవుతోంది. "ఒక రెండు రౌండ్లు అలా తిరిగి వస్తాను, సరేనా?" అన్నాను. వెంటనే ఆవిడ నా చెయ్యి గట్టిగా పట్టేసుకుంది. తన చేతిలో ఉన్న మామిడాకుల్ని బెంచి అంచున పెట్టి, ఆ చేతిమీద పట్టుని మరింత బిగించింది, చిన్నపిల్ల తల్లిని బైటికి వెళ్తానంటే గట్టిగా పట్టుకున్నట్టు. కాసేపటికి ఆవిడ పట్టు కాస్త సడలించినట్టనిపించి, "మందాకిని, మీరు కూర్చునుండండి, నేనొకసారి అలా తిరిగొస్తాను," అన్నాను.

నేను ఆ పార్కు చుట్టూ నాలుగు రౌండ్లు తిరిగి వచ్చేసరికి ఎండ ఇంకో బెంచి మీదికి మారిపోయింది. ఆవిడమాత్రం ఇందాకటి బెంచిమీదే నాకోసం ఎదురుచూస్తూ కూర్చునుంది. నేనావిడ చెయ్యిపట్టుకుని ఎండ పడుతున్న బెంచి దగ్గరకి తీసుకెళ్ళాను. లేచి వచ్చేప్పుడూ ఆ



## కాలనీల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా /కీసర, జులై 13 (జనంసాక్షి) :

కాలనీ సంక్షేమానికై తామూ ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శ్రీ భావనఋషి వెల్ఫేర్ అసోషియేషన్ పద్మశాలి టౌన్షిప్ నూతనంగా బ్యాలెట్ పద్ధతి ద్వారా ఎన్నికైన ప్యానెల్ సభ్యులు శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, కాలనీ లో ఉన్న పారిశుధ్య సమస్యలూ స్ట్రీట్ లైట్, సెంట్రల్ లైటింగ్ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే తక్షణం స్పదించి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, టౌన్షిప్ ప్రెసిడెంట్ ఎం. నరేంద్ర రెడ్డి, హెూనరరీ ప్రెసిడెంట్ నవీన్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాము, జనరల్ సెక్రటరీ నామాల సుగుణేశ్వర్, ట్రెజరర్ సదానందం గౌడ్, మాదిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎన్.లత నర్సింహ, శివారెడ్డి కుమార స్వామి, పరమేశ్, అఖిల్ రామన్న, అంద్రూస్, శ్రావణ్, రవి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## దొంగతనాలపై కాలనీవాసులకు పోలీసుల అవగాహన

కీసర, జులై 13 (జనంసాక్షి) :

పండగల నేపథ్యంలో ఊర్లకు వెళ్లే వారు జాగ్రత్తగా వ్యవహరించాలని, ముందస్తుగా పోలీసులకు సమాచారం అందించాలని సిఐ నాగరాజు సూచించారు. జవహార్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ 13వ వార్డులోని పలు కాలనీలలో దొంగతనాల నిర్మూలన పై సిఐ నాగరాజు, డిఐ శ్రీనివాస్, సెక్టార్ ఎస్ఐ నర్సిరెడ్డిలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో సిఐ నాగరాజు మాట్లాడుతూ.. చైన్ స్నాచింగ్, ఇండ్ల తాళాలు పగల గొట్టి, సైబర్ క్రైమ్, నకిలీ బంగారం, బైక్ దొంగతనాల పై అవగాహన కల్పించారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపించిన వెంటనే, స్థానిక పోలీసులకు గాని, 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. అంతేకాకుండా ఊరికి వెళ్లేటప్పుడు, పోలీసులకు సమాచారం అందించాలని. కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అడిగిన వెంటనే కాలనీ వాసులకు పలు సూచనలు, సలహాలు చేసిన జవహర్ పోలీస్ స్టేషన్ సిఐ,డిఐ, ఎస్ఐలకు కౌన్సిలర్ రమేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# వర్షాలు వస్తున్నా.. ముందస్తు చర్యలేవి





## అభివృద్ధికి నోచుకోని లోతట్టు కాలనీలు

జవహర్ నగర్ జులై 13: (జనంసాక్షి) :

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గత కొన్నేళ్లుగా వరద నీరుతో నిండి బురదమయంతో రోడ్లు నిండుతున్నాయి గత పాలకుల నిర్లక్షమో, ప్రస్తుత పాలకులు పట్టించుకోకపోవడమో కానీ వర్షాకాలమొస్తే కొన్ని కాలనీలల్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్న జవహర్ నగర్ లోతట్టు కాలనీల ప్రజలు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి ఊసే ఎరగని కాలనీలు ఎన్నో, గత కొన్నేళ్లుగా వర్షా కాలామొస్తే చాలు రోడ్ల నిండా నీళ్లు, బురదమయంతో నిండుతున్నాయి రాత్రానక, పగలనక పనులకు వెళ్లొచ్చే ప్రజలు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని ఇండ్లకు చేరుకోవల్సి వస్తుందంటూ, ఈ వర్షాకాలంలో పనులకు వెళ్లొచ్చే లోగ ఇంటి చుట్టుపక్కల బురదతో కానీ, వరద నీళ్లతో కానీ నిండి ఉంటాయని ప్రస్తుతానికి ఇప్పుడు కురుస్తున్న వర్షలకు శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ, బిజెఆర్ నగర్, సంతోష్ నగర్, వైఎస్సార్ నగర్, మల్లికార్జున నగర్ కెసిఆర్ నగర్ కాలనీలతో పాటు చాలా కాలనీలల్లో ఇదే పరిస్థితి నెలకొందని.

ఇలా ఉంటే మా పరిస్థులు ఏం కావాలని గత ప్రభుత్వ పాలకుల నిర్లక్షమో లేక ఇప్పుడున్న పాలకుల నిర్లక్షమో కానీ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో వర్షాకాలమొస్తే బతుకు భారంగా, భయంగా ఉంటుందనీ వర్షలు వస్తున్నా యి ముందస్తు చర్యలేవి అని మహేందర్ తో పాటు జవహర్ నగర్ స్థానికులు యాట రామకృష్ణ తమ గోడు విన్న వించుకున్నారు. జవహర్ నగర్ పాలకులు వర్షాకాలం కారణంగా లోతట్టు ప్రాంతాల లో కనీసం తాత్కాలిక మరమ్మతులు చేయాలనీ జవహర్ నగర్ ప్రజలు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ నాయకులు సోయిలేక మాట్లాడుతుండ్రు

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మచ్చలేని నాయకుడు
- కాంగ్రెస్ జోలికొస్తే చూస్తూ.. ఉరుకోము
- ఆరోపణలు చేసేముందు.. ఆలోచించి మాట్లాడాలి
- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



తాండూరు జులై 13(జనంసాక్షి) :

నియోజకవర్గ అభివృద్ధి చూసి ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ శ్రేణులు విమర్శించా రు. తాండూరు పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కేవలం 8 మాసాల్లోనే తాండూరును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని. దీన్ని ఓర్వలేకనే లేనిపోని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. బిఆర్ఎస్ ఆక్రమాలు ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ ఓట్లతో గెలిచి కాంగ్రెస్‌పై విమర్శలు తగదన్నారు. రోహిత్ రెడ్డి లేనిపోని ఆరోపణలు మనుకోవాలన్నారు. బిఆర్ఎస్ నాయకులకు మాట్లాడే నైతిక హక్కు లేదని, సోయిలేని మాటలు మాట్లోడోద్దన్నారు..మచ్చలేని మనో రెడ్డి ఎవరు సాటి రారని అన్నారు. చేసే అబివృద్ధి పనులు బావితరాలకు ఉపయోగపడతాయన్నారు. తాండూర్ నియోజకవర్గ రూపురేఖలను మార్చి చూపిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమళ్ ,డాక్టర్ సంపత్ కుమార్,టౌన్ ప్రెసెడెంట్ హాబీబ్ లాల, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, రాము,విజయ దేవి, బొంబిన, రవి గౌడ్ డిసిసిబి డైరెక్టర్, ఉత్తమ్ చంద్ ,బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి,మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,పెద్దేముల్ పార్టీ అధ్యక్షులు గోపాల్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి, లొంక నర్సింహులు ఎ బ్లాక్ ప్రెసెడెంట్, యాలాల్ మాజీ పార్టీ అధ్యక్షుడు భీమప్ప, అనీల్ భీం శెట్టి భీ బ్లాక్ ప్రెసెడెంట్, కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్న, వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి,బందయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ మాఫియాకు కట్టుబడే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జంప్

- అవినీతి ఆస్తులు, కబ్జాలను కాపాడుకునేందుకే ముఖ్యమంత్రితో డీల్
- భూ మాఫియా కబ్జాలపై సహించేది లేదు : భాజపా



రాజేంద్రనగర్, జులై 13(జనం సాక్షి) :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని వేల ఎకరాల భూములు కాజేయడం కోసం, సొంత ఆస్తులు, కబ్జాల భూములు కాపాడుకునేందుకే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారని ప్రజా సమస్యలు పట్టని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పదవికి రాజీనామా చేయాలని భాజపా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కాటేదాన్ భాజపా కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ పార్టీలోనే ప్రజలతోనే ఉంటానంటూ మీడియా సమావేశం పెట్టి నమ్మ బలికిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో
కలిసి ఒప్పందాలలో డీల్ కుదరక పలుమార్లు ముఖ్యమంత్రి కార్యాలయం చుట్టూ తిరిగి మాఫియా భూముల ఒప్పందాల డీల్ కుదిరిన అనంతరం పార్టీలో చేరారని ఆయన ఆరోపించారు. కేవలం నియోజకవర్గం అభివృద్ధి పేరుతో గత ఎనిమిది సంవత్సరాలుగా నియోజకవర్గానికి అభివృద్ధికి చేసింది ఏమీ లేదని, అభివృద్ధి పేరుతో పార్టీలు ఫిరాయించడం ఆయనకు పరిపాటిగా మారిందన్నారు. గత భారాస ప్రభుత్వంలో గండిపేట మండలం ప్రజలకు తీర్చాలని ఉద్దేశంతోనే పార్టీలో చేరానని పలుమార్లు మీడియాలో చెప్పినప్పటికీ ఇప్పటికీ కూడా అక్కడ నీరు లేకుండా ప్రజలు విలపిస్తున్నారని నియోజకవర్గం అభివృద్ధికి కోట్ల రూపాయలతో నిధులు తేలేక అసమర్ధత ఎమ్మెల్యేగా ఇక్కడి బుద్వేల్, కోకాపేట వందల ఎకరాల భూములు కెసిఆర్ ప్రభుత్వానికి దారా దత్తం చేసి ఇక్కడి ప్రజలకు మొండి చేయి చూపించారన్నారు. డబుల్ బెడ్రూం ఇప్పిస్తానని ప్రజలను మోసం చేశాడని
తన సొంత ప్రయోజనాలు, ఆస్తులు కాపాడడం కోసమే ఆనాడు టిఆర్ఎస్ పార్టీలో చేరాడని, ఇప్పుడు కాల్ చేసిన వేల ఎకరాల భూములు కాపాడుకునేందుకే డీల్ కుదిరి కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆయన తెలిపారు. శంషాబాద్ మండలంలోని చిన్న గోల్కొండ సర్వే నంబర్ 24 లో 200 ఎకరాలు పెద్ద గోల్కొండ సర్వేనెంబర్ 114 నుంచి 176 వరకు 185 ఎకరాలు అసైన్డ్ ల్యాండ్ ను రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేశారని ఆరోపించారు. అలాగే శంషాబాద్ లో హెచ్‌ఎండిఏ స్థలం 50 ఎకరాల భూమి ని కబ్జా చేశారని తెలిపారు. ఎయిర్ పోర్టు కాలనీలో 13 ఎకరాల భూమిని కబ్జా చేశారన్నారు. ప్రకాష్ గౌడ్ కబ్జా చేసిన, తక్కువ ధరకు కొనుగోలు అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసుకోవడానికి అధికార పార్టీలో చేరారని తెలిపారు. నియోజకవర్గన్ని అభివృద్ధి చేసే చేతగాక, నిధులు తేలేక కాలయాపన చేశారన్నారు. ఒకవేళ నిధులు వచ్చిన ఆ నిధులను పూర్తిగా సద్వినియోగం చేసుకోలేని అసమర్ధ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అని మండిపడ్డారు. కష్టపడి పనిచేసిన పాత కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రకాష్ గౌడ్ సరైన న్యాయం చేస్తారా అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ప్రశ్నించారు. ప్రకాష్ గౌడ్ వద్ద భూ కబ్జాలు, భూ మాఫియాలు చేసే నాయకులే అభివృద్ధి చెందుతారు తప్ప నిజమైన కార్యకర్తలకు న్యాయం జరగదన్నారు. ప్రకాష్ గౌడ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి పోటీ చేయాలని సవాల్ విసిరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే అవినీతి భూ మాఫియా, కబ్జాలు జరిగితే సహించేదని
అలాగే ఇలాంటి అవినీతి తరపున భారతీయ జనతా పార్టీ పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ పార్టీ అధ్యక్షుడు అడికె జనార్ధన్, జోగి రవి, శీలం తిరుపతిరెడ్డి, నరసింహారెడ్డి, బుచ్చిరెడ్డి, శివ, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణ, వెంకటరెడ్డి, శివశంకర్, రాజ్ కుమార్, గోపాల్ నాయక్, శంకర్ రెడ్డి, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 14 జులై 2024 తెలంగాణ

# నార్కెట్ పల్లి డిపోకు పునర్ వైభవం తీసుకొస్తాం

**దసరా లోపు ఉమ్మడి నల్గొండ జిల్లాకు 30 డీలక్స్ బస్సులు**

**30 ఎక్స్ప్రెస్ బస్సులను మంజూరు చేస్తాం**

**నార్కట్ పల్లి నుండి అన్ని ప్రాంతాలకు బస్సులు నడుపుతాం**

**నల్గొండ నుండి తిరుపతి, హైదరాబాద్ లకు ఏసీ బస్సులను మంజూరు చేస్తాం**

**రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ బి సి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



**నల్గొండ బ్యూరో, జులై 13, (జనంసాక్షి) :**
నూతన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నష్టాలలో నడుస్తున్న ఆర్టీసీ సంస్థను బలోపేతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బస్సు డిపోలో నల్గొండ-హైదరాబాద్ రూట్ కు ఒక ఏసీ బస్సును,4 డీలక్స్ బస్సులను,అలాగే పల్లె వెలుగు బస్సును రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను, కార్మికులను సంరక్షించేందుకు నూతన ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకున్నదని అన్నారు.రాష్ట్రప్రభుత్వం ఏర్పాటైన 48 గంటల లోపే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, నూతనంగా1000 బస్సులను కొనుగోలు చేశామని, మరో 1500 బస్సులను కొనుగోలు చేసేందుకు ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు.నల్గొండ జిల్లాకు వచ్చే దసరా నాటికి 30 డీలక్స్ బస్సులు,మరో 30 ఎక్స్ ప్రెస్ బస్సులను మంజూరు చేస్తామని,అలాగే హైదరాబాద్, తిరుపతి లకు ఏసి బస్సులను మంజూరు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.నల్గొండ జిల్లాలో 7 బస్సు డిపోలు ఉన్నాయని,645 బస్సులు రెండు లక్షల 55000 కిలోమీటర్ల ప్రయాణించి,3 లక్షల మంది ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరుస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.జిల్లా పరిధిలోకి వచ్చే నార్కెట్ పల్లి బస్సు డిపోకు పునర్ వైభవాన్ని తీసుకువచ్చి అక్కడి నుండి అన్ని ప్రాంతాలకు బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆర్టీసీ కార్మికుల సంక్షేమంలో భాగంగా 21శాతం డిఎని ఇచ్చామని,280 కోట్ల బకాయిలలో 80 కోట్లు ఇదివరకే ఇవ్వడం జరిగిందని,200 కోట్ల రూపాయలను ఈ నెలాఖరునాటికి వారి వారి ఖాతాలలో జమ చేస్తామని మంత్రి వెల్లడించారు.ఆర్టీసీ బలోపేతంలో భాగంగా నూతనంగా 3035 ఉద్యోగాలను భర్తీచేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.ఆర్టీసీ ని ఆపరేషన్ నష్టాల నుండి బయటకు తీసుకువచ్చే విధంగా ప్రభుత్వ సహకారంతో ముందుకు నడిపిస్తున్నామని చెప్పారు.అన్ని జిల్లాల నుండి హైదరాబాద్ కు ఏసీ బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నామని,అవసరమైతే అసెంబ్లీ నియోజకవర్గాల నుండి రాష్ట్ర రాజధానికి ఏసీ బస్సులను నడుపుతామని, ముందుగా జిల్లా కేంద్రాల నుండి ఏసి బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు వెల్లడించారు.రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు,జిల్లా కేంద్రాల నుండి హైదరాబాద్ కు ఎలాంటి లోటుపాట్లు లేకుండా బస్సులు నడిపి ప్రయాణికులను సురక్షితంగా చేరవేస్తామని చెప్పారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండవ రోజే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిందని,60 నుండి 70 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని తెలిపారు.టీజీ ఆర్టీసీని బలోపేతం చేసేందుకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.అప్పుల్లో ఉన్న ఆర్టీసీని పైకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.హైదరాబాద్ తర్వాత ఆరు అసెంబ్లీ నియోజక వర్గాలు, 35 లక్షల జనాభాను కలిగి అతి పెద్ద జిల్లాగా నల్గొండ ఉందని, అందువల్ల నల్గొండ జిల్లాకు ప్రత్యేకంగా 25 బస్సుల తో పాటు,నార్కెట్ పల్లి ఆర్టీసీ డిపోకి పునర్ వైభవం తీసుకురావాలని,ఉమ్మడి నల్గొండ జిల్లా మొత్తానికి 100 బస్సులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,ఆర్ టి సి ఆర్ ఎం రాజశేఖర్, డిప్యూటీఆర్ ఎం శివశంకర్, ఆర్టీసీ అధికారులు,( పజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న నిందితుల అరెస్ట్

**జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్**




**నల్గొండ, జులై 13 (జనంసాక్షి):**
నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో 35 లక్షల విలువ గల 140.585 కిలోల గంజాయి, రెండు కార్లు స్వాదీనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మికంగా తీసుకొన్న మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లాలో గంజాయి, మాదక'ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపి నిరంతర నిఘాలో బాగంగా నమ్మదగిన సమాచారం మేరకు మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో మిర్యాలగూడ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్సై రవి వారి సిబ్బంది పట్టణంలో గాలింపు చర్యలలో ఉన్న క్రమంలో తేదీ 12/7/2024 మధ్యాహ్నం అందాజ 2 గంటల ప్రాంతంలో మిర్యాలగూడ పట్టణ శివారు నందు అనుమానాస్పదంగా కనిపించిన రెండు వాహనాలు వెహికిల్ నెం. TS-08-D-0433 మహేంద్రా బోలెరో వాహనం, TS-29-F-6434 మహేంద్రా మేరాజో వాహనాలను తనిఖీ చేసే క్రమంలో అందులో ఉన్న దాదాపు నలుగురు వ్యక్తులు పోలీసు వారిని చూసి పారిపోగ ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా, అట్టి వాహనాలలో 140.585 కిలోల గంజాయి పట్టుబడింది.ఇట్టి గంజాయి అక్రమ రవాణా గురించి అదుపులోకి తీసుకున్న వ్యక్తి భూక్యా రాముని విచారించగా అతను చెప్పిన వివరాల ప్రకారం ఈరెండు వాహనాలు సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలానికి చెందిన నూనవత్ జగన్, నూనావత్ మంచ్యా నాయక్ల ఆదేశాల మేరకు ఒకటి హైదరాబాద్ నుండి, మరొకటి సూర్యాపేట నుండి దేవరకొండ ప్రాంతంలో మద్దిమడుగు వెళ్ళే దారిలో నిర్జన ప్రదేశంలో గుర్తుతెలియని వ్యక్తులు సరఫరా చేసిన గంజాయిని రెండు వాహనాలలో లోడ్ చేసుకుని జగన్, మంచ్య నాయక్ ఆదేశాల మేరకు రవాణా చేస్తున్నట్లు ఇట్టి రవాణాలో సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలానికి చెందిన మరికొంత మంది ఉన్నట్లు తెలిపినాడు.పరారీలో ఉన్న నిందితుల గురించి డీఎస్పి మిర్యాలగూడ ఆధ్వర్యంలో ముగ్గురు సిఐ లతో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. ఈ గంజాయి సప్లై చేసినది ఎవరు ఇది ఎటు రవాణా అవుతుంది అనే విషయమై పోలీసు వారు విచారణ చేస్తున్నారు. గంజాయి రవాణాలో పట్టుబడ్డ రాము పై మరియు ఇతర నిందితులపై గతంలో కేసులు ఉన్నాయి. అక్రమ గంజాయి, మాదకద్రవ్యాలు సరఫరా చేస్తే ఉపేక్షిం చేది లేదు జిల్లా యస్.పి అన్నారు.యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. గంజాయి విక్రయాల గురించి గాని, సేవించే వ్యక్తుల గురించి ఏ రూపంలోనైనా మాదక ద్రవ్యాలను సరఫరా చేసేవారి గురించి మీకు సమా చారం తెలిస్తే డయల్ 100 ద్వారా లేదా నేరుగా తెలియజేయవచ్చు.సమాచారం ఇచ్చేవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. మాదకద్రవ్యాల నివారణలో ప్రజలు, పోలీసు వారికి సహకరించి మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో అందరూ పాలుపంచుకోవాలని కోరుకుంటు న్నాము.ఈ కేసులో మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో మిర్యాలగూడ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, హాలియా ఇన్స్పెక్టర్ జనార్ధన్, హాలియా ఎస్సై సతీష్, మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్ఐరవి , సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.



# "రేషన్ రాబందులు" జనంసాక్షి కథనానికి స్పందించిన కలెక్టర్ ముజామిల్ ఖాన్

**తనిఖీలు నిర్వహించమని సివిల్ సప్లై అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**

**పెనుబల్లి, జులై 13 (జనంసాక్షి):**
పెనుబల్లి మండలంలో రేషన్ బియ్యం అక్రమదందా పై జనం సాక్షి దినపత్రికలో వచ్చిన కథనానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ స్పందించారు,శనివారం జనం సాక్షి దినపత్రికలో "రేషన్ రాబందులు "పేదల కడుపు కొట్టి రేషన్ బియ్యాన్ని గుంటనక్కల్లా తన్నుకు పోతున్న అక్రమ దందా గాళ్లు అనే కథనానికి జిల్లా కలెక్టర్ స్పందించారు, ఈ మేరకు కలెక్టర్ జిల్లా సివిల్ సప్లై అధికారి కె. చంద్రశేఖర్ రావు కి రేషన షాపులనుతనిఖీ నిర్వహించాలని ఆదేశాలు జా రిచేసారు,కలెక్టర్ ఆదేశాలతో జిల్లా సివిల్ సప్లై అధికారి, కె చంద్రశేఖర్ రావు,సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ స త్యన్నారాయణ, ఆర్.ఐ కిరణ్ కుమార్ మండలం లోరేషన్ షాపులలో తనిఖీలు నిర్వహించారు,అక్రమ రేషన్ దందా పై కేసులు బుక్ చేయాలనీ సివిల్ సప్లై అధికారులను జిల్లా కలెక్టర్ అదేశించినట్లు సమాచారం.

# మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు డ్రైనేజ్ సమస్యల పై వినతి పత్రం..




**ఖమ్మం టౌన్, జులై 13 (జనంసాక్షి) :**
ఖమ్మం నగరంలో స్థానిక మున్సిపాలిటీ కార్పొరేషన్ లో జరిగిన సమీక్ష సమావేశంలో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు 25వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు డివిజన్లో డ్రైనేజ్ సమస్యల గురించి వినతి పత్రాన్ని సమర్పించారు. వర్షాకాలం వస్తే డివిజన్లో అద్దంకి వారి వీధి ,రిక్క బజార్ ఏరియాలో మోకాళ్ళ లోతు నీరు చేరి ఇళ్లల్లోకి వెళ్తుందని ఆ ప్రాంతం లో నివసించే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కావున డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించి రోడ్డు వెడల్పు తగిన ఎత్తు పెంచాలని కోరారు. మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తారని అలాగే డివిజన్లో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురమ్మని అన్నారని 25వ డివిజన్ కార్పొరేటర్ పేర్కొన్నారు. ముత్యాలమ్మ గుడి జంక్షన్ నుండి రిక్కాబజార్ వరకు రోడ్డు కేవలం 10 అడుగుల నుండి 15 అడుగలు మాత్రమే ఉన్నది. కాని చుట్టు ప్రక్కల రోడ్డులు పాక బండ బజార్, ముస్తఫానగర్ , చర్చికాంపౌండు మొదలుగు రోడ్లు వెడల్పు చేయడం వలన 25వ డివిజన్ నందు రోడ్డు వెడల్పు తక్కువ అయి వచ్చివెళ్ళు వాహనములకు బాగా ట్రాఫిక్ అయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా అట్టి రోడ్డు నందు రెండు మూడు స్కూల్ ఉండటం వలన ట్రాఫిక్ ఇంకా ఇబ్బందిగా మారి ప్రజలు మరియు ప్రయాణీకులు అసౌకార్యమునకు గురి అవుతున్నారు. సదరు విషయముపై గతములో అనగా 2006వ సంవత్సరములోనే సదరు రోడ్డు అనగా పురపాలక సంఘం నుండి రిక్కా బజార్ ద్వారా ముత్యాలమ్మ గుడి జంక్షన్ వరకు 33 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు మంజూరు కొరకు నోటీసు యిచ్చియున్నారు అట్టి నోటీసును ప్రజలు అందరూ అంగీకరించి సదరు రోడ్డుకు ఇష్టపూర్వకముగా సంతకములు చేసియున్నారు . టౌన్ప్లనింగ్ వారు గత కొన్నిరోజుల క్రితం మార్కింగ్ చేసియున్నారు. కావున తమరు సదరు విషయమును పరిశీలించి రి క్కాబజార్ నుండి ముత్యాలమ్మ గుడి సెంటర్ వరకు 33 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డును వెడల్పు చేయగలరని కోరారు.

# గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ మేపిన ఎస్టీ కమీషన్ సభ్యులు



**ఖమ్మం రూరల్, జూలై 13 (జనంసాక్షి)**
ఆశ్రమ పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు తనిఖీ చేశారు. డార్మెటరీ, డైనింగ్, కిచెన్, టాయిలెట్లు పరిశీలించారు. 432 మంది విద్యార్థినులకు వసతికి భవనం సరిపోవడం లేదని, అదనపు గదుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కిచెన్ లో స్టీమ్ తదితర వస్తువులు పనిచేయక ఉండడం చూసి, వెంటనే మరమ్మత్తులు చేపట్టి, వినియోగం లోకి తేవాలన్నారు. త్రాగునీటి ఆర్వో ప్లాంట్ విషయమై మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణం పూర్తయి, వాడకంలో లేని టాయిలెట్ బ్లాక్ విషయమై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిశుభ్రతను పాటించాలని, పాఠశాల లోపల, ఆవరణలో నీరు నిల్వకుండా చూడాలని, వర్షాకాలం దోమల నియంత్రణకు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు. విద్యార్థినులతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం, బోధన గురించి అడిగారు. పిఇటి, తెలుగు ఉపాధ్యాయులు లేరని బాలికలు తెలుపగా వెంటనే చర్యలు తీసుకోవాలని కమీషన్ సభ్యులు అన్నారు. చదువు ప్రావఖ్యత వివరిస్తూ, చదువుపై దృష్టి పెట్టాలని, చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉజీద్బోధించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, ట్రైకార్ నోడల్ అధికారి శంకర్ రావు, సహాయ గిరిజన సంక్షేమ అధికారి జహీరోద్దీన్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ డిఇ రాజు, వార్డెన్ రమా కుమారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుంది

**సావిత్రిబాయి పూలే మహిళల చదువు కోసం ఎంతో కృషి చేశారు**

**మహాత్మ జ్యోతిబాపూలే,సావిత్రిబాయి పూలేల విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్**




**నలగొండ బ్యూరో, జూలై 13, (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందనీ రాష్ట్ర బీసీ సంక్షేమ,ట్రాన్స్పోర్ట్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ భవన్ (ఐ టి టవర్ వద్ద) ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేల విగ్రహాలను రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మహిళలకు చదువు ఉండకూడదనే మూఢనమ్మకాలు ఉన్న సమయంలోనే సావిత్రిబాయి పూలే మహిళా చదువు కోసం ఎంతో కృషి చేశారని,పాఠశాలలను స్థాపించారని అన్నారు. సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత బీసీ కార్పొరేషన్లకు నిదులు మంజూరు చేశామని తెలిపారు.రాబోయే కాలంలో బలహీనవర్గాలకు మంచి జరగాలన్న ఆలోచనతో కుల గణను చేపట్టేందుకు నిర్ణయించామని, అలాగే150 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.కుల వృత్తులను ప్రోత్సహిం చడమే కాకుండా,వృత్తులకు ఆర్థిక పరిపుష్టిని కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా కులవృత్తులకు ప్రోత్సాహం, బీసీ పారి శ్రామికవేత్తలకు సహకారం అందించేలా ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, గత ప్రభుత్వ హయాంలో ఉన్న బకాయిలను దశలవారీగా తీరుస్తున్నామని చెప్పారు. గురుకులాలు,వసతి గృహాలలో ఉండి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు భోజనం, వసతి, బట్టలు,సౌకర్యాలను కల్పిస్తున్నామని, ఇటీవలే గురుకులాలలో 6000 మందిని శాశ్వతంగా నియామకాలు చేపట్టి ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.సావిత్రిబాయి పూలే, జ్యోతిబాపూలేల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరిని విద్యావంతులను చేయాలన్నదే తమ లక్ష్యమని, ఇందుకోసం కృషి చేస్తున్నామని చెప్పారు. గ్రూప్1పరీక్షల్లో బీసీల నుండి 4,500 మంది ఎంపికయ్యారని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు 25వేల రూపాయల పెన్షన్ త్వరలోనే ప్రభుత్వం ఇవ్వనుందని,అదేవిధంగా 250 గజాల ప్రభుత్వ స్థలం ఇచ్చే ఎంపిక కార్యక్రమం త్వరలోనే చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.అలాగే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి సహకారం అందించే విషయం సైతం మంత్రివర్గంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ బీసీలు, అణగారిన వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 80 కోట్ల రూపాయలతో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లను నిర్మించనుందని తెలిపారు.నల్గొండలో ఎస్ఎల్బీసీ కాలనీ వద్ద ఈ హాస్టల్ ను నిర్మించనున్నామని,చదువుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, అందరూ బాగుపడతారని,మహిళలు చదివితే కుటుంబం బాగుపడుతుందని, ప్రఘాడంగా విశ్వాసించి మహిళలకు చదువు నేర్పించిన గొప్ప మహానుభావురాలు సావిత్రిబాయి పూలే అని మంత్రి అన్నారు.ఆంధ్రప్రదేశ్లో మొదటిసారిగా నల్గొండ జిల్లా కేంద్రంలోనే మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,మహాత్మ జ్యోతిబా పూలే,సావిత్రిబా పూలే ఆశయాలు,ఆదర్శాల కనుగుణంగా అందరు పనిచేయాలని,లింగ బేధం లేకుండా అందరూ చదువుకోవాలని కోరారు. జిల్లాలోని బిసి గురుకులాలు,సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి,ఫీజు రీయింబర్స్మెంట్ ఇతర సమస్యలకు తన ఎమ్మెల్యే నిధుల నుండి కోటి 20 లక్షల రూపాయలు మంజూరు చేసేందుకు మంత్రి సమ్మతి తెలిపారు. బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్,జిల్లా బీసీ సంఘం అధ్యక్షు చక్రధర్ రామరాజు తదితరులు మాట్లాడారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ.పూర్ణచంద్ర,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ గౌడ్ ,వివిధ కుల సంఘాల అధ్యక్షులు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల ఆచూకీ కోసం

# జాగిలాలతో తనిఖీలు



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 13 జనంసాక్షి :**
జిల్లా వ్యాప్తంగా బస్టాండ్లు,రైల్వే స్టేషన్లు, వ్యాపార సముదాయాలలో నిత్యం నిఘా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు నిషేధిత గంజాయి అక్రమ రవాణాను నిరోధించడానికి నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన రెండు పోలీస్ జాగిలాల తో జిల్లా వ్యాప్తంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, వ్యాపార సముదాయాలో తనిఖీలు నిర్వహించారు. జిల్లా డాగ్స్క్వాడ్లో కీలకంగా ఉన్న రీనా,గ్రేసీలు నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణను పొందాయి. గంజాయి ఇతర మత్తు పదార్థాలను కని పెట్టడంలో ఈరెండు జాగిలాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని ఇటీవల జిల్లా ఎస్పీ ప్రకటించారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తూ,అక్రమార్జనే ధ్యేయంగా నిషేధిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులను పట్టుకునేందుకు వాహన తనిఖీలు చేపట్టడంతో పాటు పోలీస్ జాగిలాల సహాయంతో కూడా వారిని పట్టుకోవడం జరుగు తుందని ఆయన స్పష్టం చేశారు..ఎవరైనా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ,విక్రయిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు..

# విపణి

# ఎస్‌యూవీల అమ్మకాలు అదుర్స్

**ఏప్రిల్-జూన్‌లో తొలిసారి 10 లక్షల మైలురాయికి: సియామ్**



దిల్లీ: ప్రయాణికుల వాహనాల (పీవీ - కార్లు, ఎస్‌యూవీ, వ్యాన్లు) టోకు విక్రయాలు ఏప్రిల్- జూన్ త్రైమాసికంలో 10,26,006గా నమోదయ్యాయి.

ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక అమ్మకాలపరంగా ఈ సంఖ్యే ఇప్పటివరకు అత్యధికం. 10 లక్షల విక్రయాల మైలురాయిని అధిగమించడమూ ఇదే మొదటిసారి. 2023-24 ఏప్రిల్- జూన్‌లో అమ్ముడైన 9,96,565 వాహనాలతో పోలిస్తే ఈ సంఖ్య 3% అధికం. వినియోగ వాహనాలకు అధిక గిరాకీ లభించడమే, అమ్మకాలు పెరిగేందుకు కారణమని వాహన తయారీదార్ల సంఘం (సియామ్) వెల్లడించింది. 'సమీక్షా త్రైమాసికంలో మొత్తం పీవీల విక్రయాల్లో యుటిలిటీ వాహనాల వాటా 63 శాతంగా ఉంది. సెడాన్ (డిక్కీ కలిగిన కారు) నుంచి యుటిలిటీ వాహనాల వైపు వినియోగదారులు మళ్లుతున్నారనే విషయాన్ని ఇది తెలియజేస్తోంద'ని సియామ్ జాతీయ అధ్యక్షుడు వినోద్ అగర్వాల్ తెలిపారు. ద్విచక్ర వాహనాల్లో స్కూటర్లు అధికంగా అమ్ముడయ్యాయి.

**జూన్ అమ్మకాలు ఇలా**

ఈ ఏడాది జూన్‌లో దేశీయంగా ప్రయాణికుల వాహన టోకు విక్రయాలు 3% పెరిగి 3,37,757 కు చేరాయి. ద్విచక్ర వాహన విక్రయాలు 13,30,826 నుంచి 21% అధికమై 16,14,154 గా నమోదయ్యాయి. త్రిచక్ర వాహన అమ్మకాలు 53,025 నుంచి 12% వృద్ధితో 59,544 కు చేరాయి.

**నిల్వలపై ఆందోళన అక్కర్లేదు..**

డీలర్ల వద్ద వాహన నిల్వలు ఎక్కువగా పేరుకున్నాయని వస్తున్న వార్తలపై సియామ్ ప్రెసిడెంట్ వినోద్ అగర్వాల్ స్పందిస్తూ.. 'ఈ విషయంలో ఆందోళన అక్కర్లేదు. ఆయా కంపెనీలు తగు చర్యలు చేపడతాయి. అన్ని కంపెనీల వాహనాలకు ఈ స్థితి లేదు. కొన్ని కంపెనీలు మాత్రమే అధిక విక్రయాలకు అవకాశం ఉందనే అంచనాతో, వాళ్ల డీలర్లకు ఎక్కువ వాహనాలను సరఫరా చేశాయ'ని తెలిపారు.

# ఉన్నత విద్యకు విద్యా రుణాలు ఎలా సహాయపడతాయి?



వ్యక్తిగత, వృత్తిపరమైన ఎదుగుదల విద్యతోనే సాధ్యం. ఇది వ్యక్తి ఎదుగుదలకు అవకాశాలను పెంచేలా చేస్తుంది. అయితే, విద్యా ఖర్చులు చాలా మంది విద్యార్థులకు, వారి కుటుంబాలకు గణనీయమైన అవరోధాన్ని కలిగిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో బ్యాంకుల ద్వారా పొందే విద్యా రుణాలు శక్తివంతమైన సాధనంలా ఉపయోగపడుతున్నాయి. విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవడానికి, నాణ్యమైన విద్యను యాక్సెస్ చేయడానికి, వృత్తిపరమైన ప్రపంచంలో వారి పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి తోడ్పడుతున్నాయి.

**విద్యా రుణాలు**

పాశ్చాత్య దేశాల్లో ఉన్నత చదువుల కోసం విద్యా రుణం తీసుకోవడం సర్వసాధారణం. ఈ ట్రెండ్ భారత్‌లో కూడా ఈ మధ్యకాలంలో బాగా పెరుగుతోంది. భారత్‌లో విద్యా రుణాలను అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, ప్రొఫెషనల్ కోర్సులతో సహా ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల కోసం రూపొందించారు. తల్లిదండ్రులు/సంరక్షకులు తమ పిల్లలు లేదా వారిపై ఆధారపడిన వారి తరఫున విద్యా రుణాలు తీసుకోవచ్చు. పార్ట్‌టైమ్ లేదా ఆన్‌లైన్ కోర్సుల ద్వారా తమ విద్య లేదా నైపుణ్యాన్ని పెంచుకోవాలని చూస్తున్న వర్కింగ్ ప్రొఫెషనల్స్ కూడా విద్యా రుణాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ రుణాలపై ప్రాథమిక దరఖాస్తుదారుడి అర్హత.. రుణ ప్రమాణాలకు అనుగుణంగా లేని సందర్భాల్లో బలమైన ఆర్థిక నేపథ్యం ఉన్న సహ-రుణగ్రహీత హామీ అవసరం కావచ్చు. ఇతర రుణాలతో పోలిస్తే విద్యా రుణాలపై వడ్డీ రేటు తక్కువే. కేవలం 8.10% ప్రారంభ వడ్డీ రేటుతో కూడా కొన్ని ప్రముఖ బ్యాంకులు విద్యా రుణాలిస్తున్నాయి.

**ఆర్థిక ప్రయోజనం**

విద్యారుణం వల్ల ఉన్నత విద్య చాలా మంది విద్యార్థులకు అందుబాటులోకి వచ్చింది. ముఖ్యంగా మధ్యతరగతి లేదా తక్కువ ఆదాయ నేపథ్యం ఉన్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు, జీవన వ్యయాలు, ఇతర సంబంధిత ఖర్చులు భారంగా ఉంటాయి. విద్యా రుణాలు ఈ ఖర్చులన్నింటికీ ఎంతగానో సహాయ పడతాయి. అర్హులైన విద్యార్థులకు ముందుగానే ఖర్చుల భారం పడకుండా వారి విద్యా ఆకాంక్షలను కొనసాగించే అవకాశం ఈ రుణాలిస్తాయి. అంతేకాకుండా, విద్యా రుణం అనేది భవిష్యత్‌లో సంపాదించే సామర్థ్యానికి పెట్టుబడి. ఇది ప్రారంభంలో రుణంలా కన్పించొచ్చు. కానీ, ఉన్నత విద్య ద్వారా పొందిన నైపుణ్యాలు, అర్హతలు.. మెరుగైన ఉద్యోగ అవకాశాలను, కాలక్రమేణా అధిక ఆదాయ స్థాయిలకు దారితీస్తాయి. పెరిగిన సంపాదన సామర్థ్యం వల్ల రుణగ్రహీతలు భవిష్యత్‌లో స్థిరమైన ఆర్థిక ప్రయోజనాన్ని పొందుతారు.

**నాణ్యమైన విద్య, గ్లోబల్ కెరీర్**

విద్యా రుణాలు విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను పొందేలా చేస్తాయి. ప్రతిష్ఠాత్మక సంస్థలు అధిక ట్యూషన్ ఫీజులను కలిగి ఉంటాయి. ఈ కళాశాలల్లో అగ్రశ్రేణి అధ్యాపకులు, ఉన్నతమైన మౌలిక సదుపాయాలు, విస్తృత శ్రేణి విద్యా వనరులతో పాటు మరెన్నో అందుబాటులో ఉంటాయి. కాబట్టి వీటిలో విద్యకు అధిక ఖర్చు అయ్యే అవకాశం ఉంది. విద్యా రుణాన్ని పొందడం ద్వారా, విద్యార్థులు ఈ సంస్థల్లో నాణ్యమైన విద్యను ఆర్జించవచ్చు. ఇది వారి కెరీర్ అభివృద్ధిని గణనీయంగా ప్రభావితం చేస్తుంది. అంతేకాకుండా విద్యా రుణాలు విద్యార్థులకు ప్రపంచ స్థాయి కెరీర్ అవకాశాలను కల్పిస్తాయి. ఇవి అంతర్జాతీయ విద్యకు సంబంధించిన చాలా ఖర్చులను కవర్ చేస్తాయి. అంతర్జాతీయ విద్యా సంస్థల్లో విద్యనభ్యసించడం వల్ల గ్లోబల్ జాబ్ మార్కెట్‌కు కూడా చేరువవుతారు.

**కోర్సుల ఎంపిక**

విద్యార్థులకు కొన్ని కోర్సుల పట్ల అభిలాష ఉంటుంది. ఈ విద్యా రుణాలు అందుబాటులో ఉండడం వల్ల వివిధ ప్రోగ్రామ్‌లను ఎంచుకునే స్వేచ్ఛను పొందుతారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్, ఆర్ట్స్ లేదా మరే ఇతర విభాగంలో డిగ్రీలను అభ్యసిస్తున్నా అవసరమైన ఆర్థిక సౌలభ్యాన్ని ఈ విద్యా రుణం అందిస్తుంది.

**ఆర్థిక ఒత్తిడి లేకుండా చెల్లింపులు**

విద్య ఒక వ్యక్తిని ఎంతో ఎత్తుకు తీసుకెళ్లడం నిజమే అయినప్పటికీ, ఆ విద్యకయ్యే ఖర్చులు చాలా ఉన్నత స్థాయిలో ఉంటాయి. విద్యకు సంబంధించిన ఆర్థిక భారం విద్యార్థులు, వారి కుటుంబాలకు విపరీతమైన ఒత్తిడిని కలుగజేస్తుంది. ఈ విద్యా రుణాలను తిరిగి చెల్లించేటప్పుడు.. ఎక్కువ కాలం పాటు చెల్లింపులు చేసే విధంగా ఉండడంతో ఆయా కుటుంబాలపై ఒత్తిడిని తగ్గిస్తాయి. ఇలాంటి ఆర్థిక ఉపశమనం వల్ల విద్యార్థులు తమ విద్యా ఖర్చులను ఎలా నిర్వహించాలనే బెంగ లేకుండా తమ చదువులపై మాత్రమే దృష్టి పెట్టడానికి అవకాశముంటుంది. విద్యా రుణాలు సాధారణంగా ఫ్లెక్సిబుల్ రీపేమెంట్ ఆప్షన్స్‌ను అందిస్తాయి. గ్రాడ్యుయేషన్ తర్వాత రుణ వాయిదా చెల్లింపులను వాయిదా వేయడానికి అనుమతిస్తాయి. జాబ్ కెరీర్ ప్రారంభమయిన తర్వాత ఆ సంపాదనతో విద్యా రుణాన్ని వాయిదాలుగా చెల్లించొచ్చు. దీనివల్ల ఆర్థిక ఒత్తిడి లేకుండా జాబ్ కెరీర్‌పై దృష్టిని కొనసాగించొచ్చు. అధిక ఆర్థిక సామర్థ్యం ఉన్న రుణగ్రహీతలు ముందుస్తుగా అదనపు చెల్లింపులను చేయొచ్చు. దీనివల్ల చెల్లించే వడ్డీ గణనీయంగా తగ్గడమే కాకుండా రుణ చెల్లింపులు వేగవంతమవుతాయి.

**నైపుణ్యాభివృద్ధి**

విద్యా రుణాలు..ట్యూషన్ ఫీజులకు మాత్రమే కాకుండా..పుస్తకాలు, పరికరాలు, జీవన వ్యయాలు వంటి ఇతర ముఖ్యమైన ఖర్చులను కూడా కవర్ చేస్తాయి. దీనివల్ల విద్యార్థులకు పాఠ్యేతర కార్యకలాపాలు, వర్క్‌షాప్‌లు, ఇంటర్న్‌షిప్‌లు, సమావేశాల ద్వారా నైపుణ్యాభివృద్ధికి అవకాశాలను అందిస్తాయి. కెరీర్ అభివృద్ధికి అమూల్యమైన వృత్తిపరమైన నెట్‌వర్క్‌లను విస్తరించుకోవడానికి అవకాశం ఉంటుంది. నేటి పోటీ ఉద్యోగ మార్కెట్‌లో, కెరీర్ వృద్ధికి నిరంతర అభ్యాసం అవసరం. విద్యా రుణాలు కేవలం అండర్ గ్రాడ్యుయేట్ విద్యకు మాత్రమే కాకుండా, పోస్ట్ గ్రాడ్యుయేట్, ప్రొఫెషనల్ కోర్సులకు కూడా రుణాలు లభిస్తాయి. గ్రాడ్యుయేట్లు వర్క్‌ఫోర్స్‌లోకి ప్రవేశించిన తర్వాత కూడా వారి విద్య, నైపుణ్యాభివృద్ధికి కూడా రుణాలు తీసుకోవచ్చు. దీనివల్ల వారి అర్హతలు, ఉద్యోగ అవకాశాలను పెంచుకోవచ్చు.

**క్రెడిట్ హిస్టరీ, పన్ను ప్రయోజనం**

విద్యా రుణాన్ని తీసుకోవడం, దాన్ని బాధ్యతాయుతంగా తిరిగి చెల్లించడం వల్ల ఇది విద్యార్థులకు సానుకూల క్రెడిట్ చరిత్రను నిర్మించడంలో సహాయపడుతుంది. విద్య పూర్తయిన తర్వాత జాబ్ కెరీర్ ప్రారంభమవుతుంది. అదే సమయంలో రుణ చెల్లింపులు మొదలవుతాయి. సక్రమమైన రుణ చెల్లింపుల వల్ల క్రెడిట్ హిస్టరీ మెరుగవుతుంది. ఆ తర్వాత కావలసిన అనేక ఇతర రుణాలైన (కారు లోన్, ఇంటి రుణం) వంటి వివిధ రుణాలకు మెరుగైన క్రెడిట్ హిస్టరీ చాలా కీలకమవుతుంది. బలమైన క్రెడిట్ చరిత్ర అనేది దీర్ఘకాలిక ఆర్థిక శ్రేయస్సుకు దోహదపడే ఆస్తి, అది విద్యా రుణం నుంచే మొదలవ్వొచ్చు. వాస్తవానికి, విద్యార్థులకు వారి సొంత ఆర్థిక నిర్వహణను నేర్పడానికి విద్యా రుణాలు ఒక గొప్ప మార్గం. అంతేకాకుండా, ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 80 ఈ ప్రకారం విద్యా రుణంపై వడ్డీకి పన్ను రాయితీ లభిస్తుంది.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.03 | ₹ 5.32 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

| | 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
|---|---|---|
| హైదరాబాద్ | ₹67,600 | ₹73,750 |
| చెన్నై | ₹68,050 | ₹74,240 |

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్ ₹1,00,000

# అంబానీ తనయుడి వివాహంలో లోకేశ్ దంపతులు

**అక్కడే బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో భేటీ**



**అమరావతి,జూలై 13 (జనంసాక్షి):** ముంబైలో జరుగుతున్న అనంత్ అంబానీ - రాధిక మర్చంట్ వివాహ వేడుకకు ఏపీ మంత్రి నారా లోకేశ్ సతీసమేతంగా హాజరయ్యారు. ఇదే పెళ్లి వేడుకకు బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ కూడా వచ్చారు. ఆయనను నారా లోకేశ్, బ్రాహ్మణి దంపతులు కలిశారు. టోనీతో పలు కీలక విషయాలపై చర్చించారు. పరిపాలన, విద్యా, ఆరోగ్యం, రాజకీయ రంగాల్లో ఏఐ సాంకేతికత వినియోగం, తదితర అంశాలపై చర్చించారు. వివిధ రంగాల్లో ఏఐ వినియోగం ద్వారా ఆదాయ సృష్టికరణపై అవకాశాల గురించి లోకేష్ ఆరా తీశారు. ఈ నేపథ్యంలో ట్విట్టర్(ఎక్స్)లో ఓ ట్వీట్ చేశారు. 'ఈరోజు నేను, నా భార్య బ్రాహ్మణీ యూకే మాజీ ప్రధానమంత్రి, టోనీ బ్లెయిర్‌ను కలుసుకున్నాం. ప్రభుత్వం, విద్యా, ఆరోగ్యం, రాజకీయాలు వంటి వివిధ రంగాల్లో ఏఐ దాని అనువర్తనాలపై మా మధ్య చర్చ జరిగింది. ఆదాయాలను పెంచడానికి మేము దానిని ఎలా ఉపయోగించవచ్చనే అంశంపై చర్చించాం. అర్థవంతమైన చర్చకు ఆస్కారం ఇచ్చిన టోని బ్లేయర్‌కు ధన్యవాదాలు. ఆయనతో ఉమ్మడి ఎజెండాలో కలిసి పనిచేయడానికి మేము ఎదురుచూస్తున్నాం' అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# నేరాల అదుపునకు ప్రత్యేక శ్రద్ధ సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటాం

**ఎపి డిజిపి ద్వరకా తిరుమల రావు**

**తిరుపతి,జూలై13 (జనంసాక్షి):** నేరాలను అదుపు చేయడం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమల రావు అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ అనంతపురం, కర్నూలు రేంజ్ ఫీల్డ్ విజిట్ చేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో సవాళ్ళను ప్రతి సవాళ్ళను పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామన్నారు. పోలీసు డిపార్ట్‌మెంట్‌లో వాహనాలు పాతబడ్డాయని.. వాటిని అప్ గ్రేడ్ చేయడం జరుగుతుందన్నారు. కింది స్థాయి సిబ్బందికి వెల్ఫేర్ ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. పౌరులకు మెరుగైన సేవలం దించి, పోలీసులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని అన్నారు. చట్టాన్ని గౌరవించాలని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. పోలీసులు పనితీరును పెంపొందించుకుని మెరుగు పరుచుకోవాలని సూచించారు. అమాయక గిరిజనులను వాడుకుని గంజాయి సాగు చేయిస్తున్నారని మండిపడ్డారు. దానిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరలోనే అరికడతామని స్పష్టం చేశారు. యాంటీ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో అరికడతామన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ పనిచేస్తోందన్నారు. ప్రస్తుతం గంజాయిపై ఎక్కువ ఫోకస్ పెట్టామని తెలిపారు. ప్రతి జిల్లాలో పోలీసులకు నేర పరిశోధనపై అవగాహన కల్పించామన్నారు. మైనర్ బాలికలపై అత్యాచారాలను అరికట్టేందుకు శ్రద్ధ పెడతామని డీజీపీ ద్వారకా తిరుమల రావు పేర్కొన్నారు.

# ఆరోగ్య శ్రీ ఇక ఎన్టీఆర్ ఆరోగ్య సేవ పేరు మార్పును ప్రకటించిన ప్రభుత్వం




**అమరావతి,జూలై 13 (జనంసాక్షి):** ఏపీలో ఆరోగ్యశ్రీ ట్రస్టుకు గతంలో ఉన్న 'నందమూరి తారక రామారావు వైద్య సేవ' పేరును ప్రభుత్వం పునరుద్ధరించింది. ఈ మేరకు వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఈ పేరును వైసీపీ అధికారంలోకి వచ్చాక 'డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ'గా మార్చింది. ఆరోగ్యశ్రీ అనునది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు చెందిన ఒక ప్రజారోగ్య కార్యక్రమం. ఈ పథకాన్ని 2007 ఏప్రిల్ 1 న రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే పేరుతో అప్పటి ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. 2014లో ఈ పథకానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ నందమూరి తారకరామారావు ఆరోగ్య సేవగా పేరు మార్చింది. ఈ ఆరోగ్యశ్రీ పథకం ప్రపంచంలోనే అత్యున్నత ఆరోగ్య బీమా పథంకంగా గుర్తింపు పొందింది. ఈ పథకం కింద అర్హులైన పేద రోగులకు ఉచితంగా వైద్య సేవలందిస్తారు. వైద్య సేవలందించడంతో పాటు రవాణా, భోజన, వసతి సదుపాయాలను కల్పిస్తారు. ఈ పథకం ద్వారా 2014 సెప్టెంబరు నాటికి 26 లక్షల మంది పేద రోగులకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేశారు. అయితే.. ఈ పథకం కింద 1038 పైగా జబ్బులకు ఉచితంగా ఆరోగ్య సేవలు అందించబడుతున్నాయి. ముఖ్యంగా ఈ పథకం ప్రజారోగ్యమే ప్రధాన ఉద్దేశంగా ఉచిత సేవలు అందిస్తూ ప్రజలు చెడు అలవాట్ల వైపు మరలకుండా చెడు అలవాట్ల ద్వారా కొనితెచ్చుకొనే కొన్ని రోగాలకు ఉచిత సేవలను అందిచండం జరుగుతుంది. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.2.5 లక్షల వరకు వర్తింప చేస్తున్నారు. ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదవారికి ఆరోగ్యశ్రీ కార్డులను జారీ చేస్తుంది. ఈ కార్డుల ద్వారా ఆరోగ్యశ్రీ పథకం కింద సేవలందిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో నమోదై ఉచిత వైద్య సేవలను పొందవచ్చు.

# కాళ్లకు దండం పెట్టే సంస్కృతి పోవాలి: చంద్రబాబు



**అమరావతి,జూలై 13 (జనంసాక్షి):** కాళ్లకు దండం పెట్టే సంస్కృతి వీడాలని సీఎం చంద్రబాబు తెలిపారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో చంద్రబాబు మీడియాతో చిట్‌చాట్ చేశారు. 'ఎవరైనా నా కాళ్లకు దండం పెడితే, వారి కాళ్లకు నేను దండం పెడతా. ఇవాళ్టి నుంచి నా కాళ్లకు దండం పెట్టే విధానానికి ఫుల్‌స్టాప్ పెడుతున్నా. తల్లిదండ్రులు, భగవంతుడి కాళ్లకు దండం పెట్టాలి తప్ప నాయకులకు కాదు. నాయకుల కాళ్లకు దండం పెట్టి ఎవరూ తమ గౌరవాన్ని తగ్గించుకోవద్దు. నాయకుల కాళ్లకు ప్రజలు, పార్టీ శ్రేణులు దండం పెట్టొద్దనే సంస్కృతి నా నుంచే ప్రారంభిస్తున్నా' అని సీఎం చంద్రబాబు తెలిపారు. అనంతరం ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు.

# ఎపిలో ప్రకృతి వ్యవసానికి ప్రోత్సాహం

**60 లక్షల మంది రైతులతో చేయిస్తాం: అచ్చన్న**

**అమరావతి,జూలై 13 (జనంసాక్షి):** ప్రకృతి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. 60 లక్షల మంది రైతులతో ప్రకృతి వ్యవసాయం చేస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయానికి 'గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యూమానిటీ' అవార్డు వచ్చిన సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని 60 లక్షల మందికి ఈ విధానం చేరువ చేయాలన్న సంకల్పంతో ఉన్నామని వివరించారు. KnW చేస్తున్న కృషి, పనితీరును గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేసినందుకు పోర్చుగల్‌కు చెందిన 'కలుస్ట్ గుల్బెంకియన్ ఫౌండేషన్' కు, అవార్డు ప్రకటించిన జ్యూరీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చిన 508 ఎంట్రీల్లో ఎంపిక కావడం చెప్పుకోదగ్గ విషయమన్నారు. రైతుల సంక్షేమంతో పాటు లకైమేట్ ఎమ్జెగ్గన్సీని దృష్టిలో పెట్టుకుంటామని చెప్పారు. ఈ ప్రకృతి వ్యవసాయ మోడల్‌కు గ్లోబల్ స్థాయి గుర్తింపు రావడం అత్యంత ఆనందంగా ఉందని తెలిపారు. KnW తరపున ప్రకృతి వ్యవసాయ మార్గంలో ప్రయాణిస్తున్న 10 లక్షల మంది రైతుల ప్రతినిధిగా నాగేంద్రమ్మ ఈ అవార్డు అందుకోవడం శుభపరిణామమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

# అమ్మకు వందనం పథకంపై విష ప్రచారం

**జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

**అమరావతి,జూలై 13 (జనంసాక్షి):** అమ్మకు వందనం పథకంపై వైసీపీ, నీలి మీడియా అబద్ధపు ప్రచారాలు చేస్తోందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ప్రెస్ కౌన్సిల్ కు ఫిర్యాదు చేయనున్నట్లు మంత్రి నిమ్మల తెలిపారు. ఇచ్చిన మాట తప్పే వ్యక్తి జగన్ రెడ్డి అని, ఇచ్చిన మాటపై నిలబడే వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని నిమ్మల చెప్పుకొచ్చారు. ఆ పథకంపై ఇంకా విధివిధానాలు రూపొందించక ముందే 'అమ్మకు వందనం మంగళం' అంటూ తమ పత్రికల్లో విష ప్రచారాలు చేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పకుండా నిలబెట్టుకుంటుందని, ప్రతి బిడ్డకూ దీన్ని అమలు చేసి తీరుతామని ఉద్ఘాటించారు. ఎన్నికల హామీ మేరకు పెంచిన వెయ్యి రూపాయల పింఛన్‌ను ఐదు రోజుల్లోనే ఇంటికి తెచ్చి ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని మంత్రి నిమ్మల చెప్పుకొచ్చారు. జగన్ ప్రభుత్వానికి వెయ్యి రూపాయలు పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో అమ్మఒడి పేరుతో అమ్మలను మోసం చేశారని, వారికి ఇవ్వాల్సిన నగదులో కోతలు పెట్టారని ధ్వజమెత్తారు.

# జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

## ఇటలీలో 33 మంది భారత కార్మికులకు వెట్టి నుంచి విముక్తి

రోమ్: ఇటలీలో అత్యంత దయనీయ పరిస్థితుల్లో మగ్గుతున్న 33 మంది భారత కార్మికులను వెట్టి చాకిరీ నుంచి ఇటలీ పోలీసులు విముక్తి కల్పించారు. వెరోనా ప్రావిన్సులో వారి చేత చాకిరీ చేయించుకుంటున్న ఇద్దరు వ్యక్తుల నుంచి 5,45,300 మిలియన్ యూరోలను స్వాధీనం చేసుకున్నారు.

ఇటీవల ఓ భారతీయ కార్మికుడు మెషినరీలో చేయి కోల్పోయిన ఘటన అనంతరం కార్మికుల దుర్భర పరిస్థితుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది.

తాజా కేసులో కార్మికుల చేత వెట్టి చాకిరీ చేయిస్తున్నదీ భారతీయులేనని తేలింది. తోటి భారతీయులను సీజనల్ వర్క్ పర్మిట్ మీద మెరుగైన జీవనం ఆశ చూపి ఒక్కొక్కరూ 17 వేల యూరోలు చెల్లించేలా ఒప్పందంతో ఇక్కడికి తీసుకొచ్చారని పోలీసులు తెలిపారు. వాస్తవానికి వారి చేత వారమంతా రోజుకు 10-12 గంటలు చొప్పున పనిచేయించుకుంటూ గంటకు కేవలం నాలుగు యూరోలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. అప్పు తీరే వరకు తమ వద్దే చాకిరీ చేయించుకుంటున్నట్లు తేలిందని పేర్కొన్నారు.

అంతే కాకుండా పర్మినెంట్ వర్క్ పర్మిట్ కావాలంటే అదనంగా మరో 13 వేల యూరోలు చెల్లించాలని, అప్పటి వరకు కొందరి చేత ఉచితంగా పనిచేయించుకుంటున్నారని పోలీసులు పేర్కొన్నారు. దీంతో వలస కార్మికుల పట్ల అనైతికంగా వ్యవహరించిన ఇద్దరిపై కార్మిక చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేశారు. కార్మికులకు విముక్తి కల్పించడంతో పాటు వారికి రక్షణ, ఉపాధి అవకాశాలు, నివాస పత్రాలు అందించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఇతర యూరోపియన్ దేశాలతో పోలిస్తే ఇటలీలో శ్రామిక శక్తి కొరత ఎక్కువ. దీంతో అక్రమ మార్గంలో కార్మికులను కొందరు నియమించుకుంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో 23 శాతం మంది అక్రమవలసదారులే ఉంటున్నారని గణాంకాలు చెబుతున్నాయి.





## ఘనంగా శాకంబరీ ఉత్సవాలు

**కరీంనగర్ బ్యూరో, జులై 13 (జనంసాక్షి)** కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గా భవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడ శాకాంబరీ ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారిని క్యారెట్ మాలలతో అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, కార్పోరేటర్ వంగల శ్రీదేవి, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నేటి బీఎంఎస్ మహాసభలు జయప్రదం చేయండి

**బీఎంఎస్ ఆర్‌జీ-1 ఉపాధ్యక్షుడు ఆకుల హరిణ్**

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కార్మికులకు ఆదాయంపన్ను సంస్థ చెల్లిస్తున్న రాయాలిటీ నుంచి రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ..కోల్ సెక్టార్ ఇంచార్జ్, జేబీసీసీఐ సభ్యులు,సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఏబీకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి సుదీర్ గురుడే, ఏబీకేఎంఎస్ కోశాధికారి ఆశిష్‌మూర్తి, రాష్ట్ర బీఎంస్ ప్రధాన కార్యదర్శి తూర్పు రాం రెడ్డి, బీఎంఎస్ రాష్ట్ర సంఘటనా కార్యదర్శి రామ్మోహన్ పాల్గొంటున్నారని హరిణ్ పేర్కొన్నారు.ముఖ్యఅతిధులుగా కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరవుతున్నారని ఆదివారం నస్పూర్‌కాలనీలోని ఎంఎం గార్డెన్స్, శ్రీరాంపూర్‌లోనిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## దోస్తిమీట్‌లో వాలీబాల్

**రాణించిన క్రీడాకారులను అభినందించిన సిఐ, ఎస్ఐ**



**ఎల్లారెడ్డిపేట, జూలై 13, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామానికి చెందిన క్రీడాకారులు వాలీబాల్‌లో రెండవ స్థానంలో గెలుపొందగా శనివారం సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్ క్రీడాకారులను అభినందించారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఎస్పీ అఖిల్ మహజన్ ఆధ్వర్యంలో దోస్తి మీట్ కార్యక్రమంలో క్రీడాలు నిర్వహించగా అందులో వాలీబాల్ క్రీడాలో దుమాల గ్రామం రెండవ స్థానంలో గెలుపొందింది. గెలుపొందిన వాలీబాల్ జట్టు క్రీడాకారులను సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్‌లు అభినందించారు. గెలుపొందిన జట్టు క్రీడాకారులు జి. భరత్, నవీన్, నితిన్, కె. విజయ్, ఎల్. విజయ్, శ్రీనివాస్, బాబు, శేషి, శ్యామ్, రిషి, గణేష్‌లను సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రమకాంత్ పాల్గొన్నారు.

## మందుబాబుల పట్టివేత




**సిరిసిల్ల టౌన్ (జనంసాక్షి):** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ హెచ్చరించినా బేఖాతరు చేస్తూ మందుబాబులు రెచ్చిపోతున్నారు. అయినా ఎప్పటికప్పుడు మత్తుమందు సేవిస్తున్న వారిపై పోలీసులు ఉక్కు పాదం మోపుతూనే ఉన్నారు. శాంతినగర్ శివారు లో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న పది మంది వ్యక్తుల్ని పోలీసులు పట్టుకున్నారు. మద్యం సేవిస్తున్న ప్రాంతంలో మద్యం బాటిళ్లను, నాలుగు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అనం తరం వారి వివరాలను సేకరించి, పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## దేవాలయానికి గేటు బహుకరణ

**ఆదర్శంగా నిలుస్తున్న అల్లం దంపతులు**

సుల్తానాబాద్(జనంసాక్షి):మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయానికి గేటును అల్లం భాగ్యలక్ష్మి,సత్యనారాయణ దంపతులు బహుకరించారు. శనివారం స్థానిక నీరుకుల్ల రోడ్డులో గత కొన్ని రోజులుగా ఆలయానికి గేటు బిగించక పోవడంతో గతంలో అనేక సందర్భాల్లో దేవాలయానికి నిధులు ఇచ్చి సహకరించిన దంపతులు మరోసారి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు రూ.70 వేల విలువ చేసే గేటును దేవాలయానికి బిగించారు. గేటును అందించిన దంపతులను పలువురు అభినందించారు.



# వ్యవసాయం చేస్తేనే రైతు భరోసా

**• ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ముస్తాబాద్ (జనంసాక్షి):** వ్యవసాయం చేసుకునే వారికే రైతు భరోసా తప్పకుండా ప్రతి రైతుకు అసెంబ్లీ సమావేశాల తర్వాత వస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చినట్లు గుట్టలకు, రోడ్లకు,మైదానాలకు ఇప్పుడు ఇచ్చేది లేదన్నారు. ఇలా గత ప్రభుత్వం ఇచ్చి వేల కోట్ల రూపాయలు ఉపయోగం లేకుండా పోయాయన్నారు. ఆయన ముస్తాబాద్ మండల కేంద్రంలో చెక్కుల పంపిణీ లో భాగంగా పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.వఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కనిమేని చక్రధర్ రెడ్డి, ముస్తాబాద్ సహకార సంఘం చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నరసయ్య, విద్యుత్ సహకార సంఘం డైరెక్టర్ అంజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు రాజు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, జిల్లా నాయకులు కొండం రాజిరెడ్డి, మిరియార్ కార్ శ్రీనివాస్, ఆగుల్ల రాజేశం, పెద్ది గారి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తిరుపతి, రమణారెడ్డి, నరేష్, వివిధ గ్రామాల కాంగ్రె కార్యకర్తలు అభిమానులు వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



**పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం**

**ఎల్లారెడ్డిపేట(జనంసాక్షి):**పేదలను ఆదుకోవడానికి సంక్షేమ పథకాలను అంది స్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ,వీర్నపల్లి మండలాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతినిత్యం 18 గంటలు పనిచేస్తున్నారని రూ.7 లక్షల కోట్ల అప్పులపాలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి రూప కల్పన చేస్తున్నారని ప్రభుత్వం కూదురుకోవడానికి కొంత సమయం పడుతుందన్నారు. నిరుపేదలకు సహాయం అందించాలనే సదుద్దేశంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను యాధావిధిగా కొనసాగిస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం 6 గ్యారంటీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తామని, తులం బంగారం కూడా ఇచ్చి తీరుతుందన్నారు.అర్హులైనవారందరికి రేషన్ కార్డులు ఇస్తామన్నారు. మల్కపేట రిజర్వాయర్ 9వ ప్యాకేజిలో భూమలు కోల్ప యిన రైతులకు నష్టపరిహారం ఇప్పించడానికి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తామన్నారు. సిరి జిల్లా నాయకులు గడ్డం నర్సయ్య, ఎల్లారెడ్డిపేట తహశీల్దార్ బోయిని రామచంద్రన్, వీర్నపల్లి డిప్యూటి తహశీల్దార్ ఎలుసాని ప్రవీణ్‌కుమార్ యాదవ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాహేబ్, ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ జడ్పిటిసి ఏలూరి రాజయ్య, మాజీ ఎంపిటిసిలు ఒగ్గు బాలరాజు యాదవ్,

# అర్బన్‌బ్యాంక్‌కు నూతన పాలకవర్గం

**• పదవి బాధ్యతలు చేపట్టిన సభ్యులు**

**కరీంనగర్ బ్యూరో, జులై 13 (జనంసాక్షి) :** శనివారం బ్యాంకు సిఈఓ ఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో పదవి బాధ్యతలు చేపట్టిన ది అర్బన్ బ్యాంక్ కరీంనగర్ నూతన పాలకవర్గ సభ్యులు. నూతన పాలకవర్గ నియామకానికి సహకరించిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి నూతన పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.అర్బన్ బ్యాంకు ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది సహకారంతో అభివృద్ధి చేపడుతాం వారు సందర్భంగా తెలిపారు. ఏళ్లుగా పెండింగ్లో ఉన్న డివిడెంట్ ఫండ్ ను మూడు నెలలలో విడుదలకు కృషి చేస్తాం అన్నారు. త్వరలోనే గంగాధర నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవంతో పాటు కరీంనగర్ మెయిన్ బ్రాంచ్ పరిధిలో ఏటీఎం సెంటర్ ను ప్రారంభిస్తామన్నారు. నూతన పాలకవర్గ సభ్యులైన పర్సన్ ఇంచార్జి కమిటీ సభ్యులు గడ్డం విలాస్ రెడ్డి, మడుపు మోహన్, ముక్క భాస్కర్, బీరం ఆంజనేయులు, మహ్మద్ కలీం ఖాన్, రేగొండ సందీప్, మూల లక్ష్మి రవీందర్ రెడ్డి, ఎ.విద్యాసాగర్, ఇ.లక్ష్మన్ రాజు, ఎండీ.సమి యొద్దీన్, మంగి రవీందర్ లను అర్బన్ బ్యాంక్ సిబ్బంది ఘనంగా సన్మానించినారు. నూతనంగా ఎన్నికైన వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రెహమాన్, కామిడి రామిరెడ్డి, మూల రవీందర్ రెడ్డి, సర్దార్ దన్న సింగ్, పోరాండ్ల రమేష్, యం.డి. ఆమీర్, మూల జైపాల్, గంగుల దిలీప్, అనరాసు కుమార్, కుర్ర పోశయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ షబానా, పాంద్రాల లింగమూర్తి, రాజ్ కుమార్, అస్తపురం రమేష్, జ్యోతి, ఎండి.ఇమ్రాన్, శానవాజ్, తాళ్లపల్లి అంజయ్య గౌడ్, పాల్గొన్నారు.



# కార్పొరేట్ అధికారులతో జీఎం సమావేశం

**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా సమావేశహాల్‌లో జీఎం చింతల శ్రీనివాస్ అధ్యక్షతన కార్పొరేట్ వివిధ విభాగాల అధికారులు, టాటా కన్సల్టింగ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ వారిచే మేడిపల్లి ఓపెన్‌కాస్ట్‌లో సింగరేణి సంస్థ పంప్డ్ స్టోరేజీ హైడ్రో-ఎలక్ట్రిక్ విద్యుత్ ఉత్పాదన చేపట్టాలని ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాను ప్రకారం డైరెక్టర్ డి.సత్యనారాయణరావు మేడిపల్లి ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్‌లో ఉన్న నీటితో పాటు గోదావరినది నీటిని కూడా మళ్ళించి పంప్డ్ స్టోరేజీ హైడ్రో-ఎలక్ట్రిక్ ఉత్పత్తి వ్యవస్థ గల సాధ్య సాధ్యాలను అన్వేషించాలని టాటా కన్సల్టింగ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ వారికి వివిధ విభాగాల అధికారులు వారికి కావాల్సిన సదుపాయాలు, సమగ్రమైన వివరణాత్మకమైన నివేదిక తయారు చేసి ఇవ్వాలని తెలిపారు.



అనంతరం కార్పోరేట్, వివిధ విభాగాల అధికారులు టాటా కన్సల్టింగ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ వారు మేడిపల్లి ఓపన్‌కాస్ట్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ జియం (సోలార్) జానకిరాం, విజయసారధి, టాటా కన్సల్టింగ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ డి.వెంకటేశ్వరరావు, ఆర్‌జీ-1ఏరియా ఇంజనీర్ (ఇ అండ్ యం) శివనారాయణ, ఏజీఎం ఎక్స్ ప్లోరేషన్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# 'ఎన్టీఏ'ను రద్దు చేయాలి

**నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి • స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి**
**రేపు రాష్ట్ర వ్యాప్త నిరసనలు • ఏఐఎస్ఏ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రసెన్ జిత్**

**నిజామాబాద్ బ్యూరో,జులై 13 (జనంసాక్షి):** నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఎన్టీఏ రద్దు చేయాలని, తెలంగాణ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రసెన్ జిత్ డిమాండ్ చేశారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏఐఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఐసా జాతీయ నేతలు ప్రసెన్ జిత్, బీహార్ పాలిగంజ్ ఎమ్మెల్యే సందీప్ సౌరబ్, సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా తో కలిసి ఆయన మాట్లాడారు. నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఎన్‌టీఏ రద్దు చేయాలని, తెలంగాణ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలంషిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడు దల చేయాలని డిమాండ్ చేస్తూ జులై 15న రాష్ట్రవ్యాప్తంగా నిరసనకు పిలుపునిచ్చారు. ఐసాను బలోపేతం చేయాలి:ఎమ్మెల్యే సందీప్ సౌరవ్ తెలంగాణ రాష్ట్రంలో ఐసాను బలోపేతం చేయాలని ఆ సంఘం జాతీయ మాజీ కార్యదర్శి పాలిగంజ్ ఎమ్మెల్యే సందీప్ సౌరవ్ అన్నారు. రెండు రోజులుగా జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర సదస్సు రాష్ట్ర ప్రతినిధుల సమావేశాలు శనివారం ముగిసాయి. 1990 దశలో ప్రత్యేక పరిస్థితి దేశ పరిస్థితుల్లో ఐసా విద్యార్ధి సంఘం ఏర్పాటు చారిత్రాత్మకమైందని తెలిపారు. నూతన ఆర్థిక విధానాలు అమలు ప్రారంభ సమయంలో, మత విభజన రాజకీయాలు దేశాన్ని కుదిపేసిన సమయంలో, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం కోసం, విద్యార్థి లోకానికి దిశ దశ మార్గ నిర్దేశం చేస్తూ ఐసా ఆవిర్భవించిందని గుర్తు చేశారు.సిపిఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర నాయ కులు ఉదయ్ కిరణ్, ఐసా రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, అల్లి సాగర్, జ్వాలా, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించండి

**మంత్రికి లద్నాపూర్ భూ నిర్వాసితుల వినతి**

**రామగిరి, జనంసాక్షి:** మర్యాదపూర్వకంగా లద్నాపూర్ భూ నిర్వాసితులు లద్నాపూర్ గ్రామంలో మిగిలి ఉన్న 283 ఆర్ అండ్ అర్ ప్యాకేజీ సమస్యల గురించి గ్రామస్థులు మంత్రి శ్రీధర్ బాబును కలిసి విన్నవించారు. మంత్రి మాట్లాడుతూ త్వరలో సింగరేణి సీఎండీ బలరాం నాయక్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



## త్వరలో మరో వికెట్ !

**సీఎం రేవంత్‌రెడ్డితో పటాన్‌చెరు ఎమ్మెల్యే భేటి**
**కాంగ్రెస్‌లోకి గూడెం మహిపాల్ రెడ్డి !**

హైదరాబాద్(జనంసాక్షి):బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు మీద షాక్‌లు తగులు తున్నాయి. ఇప్పటికే తొమ్మిది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా బీఆర్ఎస్ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూ డెం మహిపాల్ రెడ్డి సీఎంరేవంత్ నివాసానికి వెళ్లారు. దీంతో త్వరలో ఆయన కూడా కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# ఖనిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

**గోదావరిఖని,జనంసాక్షి:**రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. వర్షా కాలం నేపథ్యంలో శని,ఆదివారాల్లో కూడా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ ఎయిట్ ఇంక్లైన్ కాలనీ,అల్లూరు,రాజీవ్ నగర్ తండా, మారేడు పాక, ఎన్ టి పి సి ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవడంలో భాగంగా దోమలు,ఈగల లార్వా పెరుగకుండా టైర్లు,కుండీలలో , కొబ్బరి చిప్పల్లో నిలువ ఉన్న నీటిని పారపోయించారు . ఇంటి ఆవరణతో పాటు పరిసరాలను పరిశుభ్రనీగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను గృహస్థులకు వివరించారు.వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా తదితర అంటువ్యాధులు బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.కాచి వడబోసి చల్లార్చి శుభ్రపరిచిన నీటినే తాగాలని సూచించారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యున్ని సంప్రదించాలని సూచించారు.



## డ్రగ్స్ కట్టడికి సరికొత్త వ్యూహం

స్టేషన్ నుంచి ఒక పోలీస్.. పేరెంట్స్ నుంచి ఒకరు ప్రహరీ క్లబ్ లో సభ్యులుగా ఉంటారు. పిల్లలు మత్తు పదార్థాలుగా ఉపయోగించే ఔషధ మందులు, పదార్థాలు.. ఇతర రకాల వస్తువులు చేరకుండా నిరోధించడానికి ఈ క్లబ్ లు ఏర్పాటు చేయనుంది. దీనికి సంబంధించి ప్రభుత్వం త్వరలోనే పూర్తిగైడ్‌లైన్స్ విడుదల చేయనుంది.

## ఇక ప్రతీ జిల్లాకు ఏసీ బస్సు సర్వీసులు

హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. త్వరలో నల్గొండ జిల్లాకు మరిన్ని బస్సులు తెస్తామన్నారు. కొత్త బస్సుల్లో నల్గొండకు 100 కేటాయించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.


## ఉపఎన్నికల్లో 'ఇండియా' కూటమి జోరు..

బెంగాల్‌లో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొంది జోరుమీదున్న తృణమూల్ కాంగ్రెస్.. తాజా ఉప ఎన్నికల్లోనూ హవా కొనసాగించింది. ఇక్కడ రాయ్‌గంజ్, రాణాఘాట్, బాగ్దా, మాణిక్‌తలా.. నాలుగు స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులు విజయం సాధించారు. ఇక, ఉత్తరాఖండ్‌లో మంగలౌర్, బద్రీనాథ్ స్థానాలను కాంగ్రెస్ దక్కించుకుంది పంజాబ్‌లోని జలంధర్ స్థానంలో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి మోహిందర్ భగత్ విజయం సాధించారు. తన సమీప భాజపా అభ్యర్థి షీతల్‌పై 37వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. తమిళనాడులోని విక్రావండి స్థానంలో డీఎంకే అభ్యర్థి అన్నియుర్ శివ,మధ్యప్ర దేశ్‌లోని అమర్‌వాడాలో భాజపా నేత కమలేశ్ షా ,బిహార్‌లోని రూపౌలి స్థానంలో స్వతంత్ర అభ్యర్థి శంక్ సింగ్ జయకేతనం ఎగురవేశారు.

## పురాతన రహదారిని రక్షించుకోవాలి

**తహశీల్దార్‌కు బ్రాహ్మణపల్లి గ్రామస్థుల వినతి**

**పెద్దపల్లి,జూలై 13(జనంసాక్షి):** వ్యవసాయ భూములకు వెళ్లేందుకు పురాతన కాలం నుండి ఉన్న దారిని పరిరక్షించాలని పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామస్థులు కోరారు. ఈమేరకు శనివారం అదనపు కలె క్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్ కు సమస్యను వివరించి పిర్యాదు చేశారు. సర్వే ప్రకారం దారి తనకే చెందుతుందని గ్రామానికి చెందిన పిడుగు లింగయ్య దున్ని నాటు వేశాడని అధికారులకు మొరపెటుకున్నారు.దారి దున్నడంతో ప్రస్తుతం వ్యవసాయ పనులకు పంట పొలాలకు వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నామని అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. గ్రామస్థులు గాండ్ల మల్లేశం, బొల్లం తిరుపతి,దామెరకొండ మల్లయ్య,తోట కాంతయ్య, ఓదెల రాజు,మ్యాకల రాజయ్య,గురిజాల లక్ష్మయ్య, తిరుమలేశ్,గాండ్ల సదయ్య, నరేందర్,గురిజాల రాజు, వెంకటేశం, వెంకన్న,జంగిలి రాజేశం,మహేందర్,నర్సింగం, రవి,తదితరులు పాల్గొన్నారు.



# సీఎస్పీని సందర్శించిన డైరెక్టర్

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్‌జీ-1ఏరియా సీఎస్పీని డైరెక్టర్ డి.సత్యనారాయణరావు సందర్శించారు. శనివారం సీఎస్పీలోని ఫ్లాగ్‌ఫీడర్, మెరిట్‌బంకర్, క్రషర్, వాటర్ స్ప్రేయింగ్, కన్వేయర్ బెల్ట్ సిస్టం, అట్లాస్, జీఎల్ బంకర్ ద్వారా రేకులో బొగ్గు లోడింగ్ తదితర ప్రదే శాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్య నారాయణరావు మాట్లా డుతూ ఆర్.జి.1కు సి.ఎస్పీ గుండెకాయ లాంటిదని, ఇక్కడి నుండి బొగ్గు త్వరితగతిన రవాణా అయినప్పుడే సంస్థకు లాభాలు వస్తాయని తెలిపారు.బొగ్గు లోడింగ్ సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. బొగ్గు లోడింగ్, అన్‌లోడింగ్ సమయంలో తప్పనిసరిగా రక్షణ చర్యలను పాటించాలని సుంచించారు. సంస్థ సిఎస్పికి నిర్ధేశించిన రేకుల ద్వారా బొగ్గు రవాణాను నిర్ధేశించిన లక్ష్యాలను సాధించాలని సూచించారు. సిఎస్పికి విచ్చేసిన డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావును సిఎస్‌పి అధికా రులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జీ-1 జియం చింతల శ్రీనివాస్, ఏరియా ఇంజనీరు (ఇ అండ్ యం) డి.వెంకటేశ్వరరావు, సీఎస్పీ ఎస్ఈ (ఈ అండ్ ఏం)దాసరి శ్రీనివాస్, బి. హరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



**• మున్సిపల్ కమిషనర్ వెంకటేష్**

**పెద్దపల్లి(జనంసాక్షి):** శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ శానిటేషన్ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యాసానిటేషన్ పనులను సక్రమంగా నిర్వహించాలని డ్రైనేజ్ లో చెత్త నిల్వలేకుండా చూడాలని నీరు నిల్వఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని మురికికాలువలు తీసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. కూరగాయల మార్కెట్ ని సందర్శించి అనంతరం మటన్ మార్కెట్ ప్రక్కన మరియు హెూల్ సెల్ దుకాణాల ముందు సిమెంట్ గాజుల ఏర్పాటు చేయాలని మార్కెట్ యజమానులు మిగిలిన కూరగాయలను బయట పడేయకుండా అందులో వేసిట్లయితే మున్సిపల్ సిబ్బంది తీసుకవెళ్తారని అన్నారు. మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ ,సానిటరీ సూపర్ వైజర్ అనిల్,సానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి,పులిపాక రాజు,వార్డ్ ఆఫీసర్ భూమేష్,ఆల్కజవాన్లు జయరాజ్,మోహన్,వేణు, మేప్మా ఆర్పీ స్రవంతి, మెడికల్ ఆఫీసర్ మమత, (ఏఎన్ఎం)సరోజ,ఆశ వర్కర్ మరియమ్మ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**శానిటేషన్ పనులను ఆర్డీవో గంగయ్య**

మండలంలోని పెద్దకల్వల,నిట్టూర్, నిమ్మలపల్లి గ్రామాలలో శనివారం సానిటేషన్ పై సమీక్షించిన పెద్దపల్లి ఆర్డీవో శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లా డుతూ వర్షాకాలం దుష్ట సానిటేషన్ పనులను సక్ర మంగా నిర్వహించాలని డ్రైనేజ్ లో చెత్త నిల్వలేకుండా చూడాలని నీరు నిల్వఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని మురికికాలువలుతీసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలి అన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, ఎంపీఓసుదర్శన్ , సిబ్బంది పాల్గొన్నారు.




**పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం**

**మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్**

**సుల్తానాబాద్(జనంసాక్షి):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచినప్పుడే ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ఇంటి యజమానులకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిలవకుండా చూడాలని,బయోటెక్ మందును మురికి కాలువల వెంబడి పిచికారి చేయించారు. వార్డ్ ఆఫీసర్లు ,ఏఎన్ఎం లు, ఆర్పీలు,ఆశావర్కర్లు ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# వింబుల్డన్ ఫైనల్ టిక్కెట్‌కు 3 కోట్లు



టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ వింబుల్డన్ ఫైనల్ ఆసక్తి రేపుతోంది. గత సీజన్ ఫైనలిస్ట్‌లు కార్లోస్ అల్కరాజ్, నొవాక్ జకోవిచ్‌ల మధ్య నువ్వా నేనా అన్నట్టు టైటిల్ పోరు జరుగనుంది. దాంతో, రసవత్తరంగా సాగే ఈ మ్యాచ్ చూసేందుకు అభిమానులు పోటెత్తనున్నారు. అందుకని నిర్వాహకులు సైతం ఫ్యాన్స్ ఇంట్రెస్ట్‌ను సొమ్ము చేసుకునేందుకు టిక్కెట్ రేటును రూ. 3 కోట్లుగా నిర్ణయించారు. జూలై 14 ఆదివారం రోజు సెంటర్ కోర్టులో జరిగే ఫైనల్ మ్యాచ్ టిక్కెట్లు రికార్డు ధర పలుకుతున్నాయి. వింబుల్డన్ ఫైనల్ పోరు కనీస ప్రారంభ టికెట్ ధర రూ. 8.85 లక్షలుగా ఉంది. ఇక సెంటర్ కోర్టుకు సమీపంగా ఉండే సీట్ల ధర రూ.31 లక్షలు కాగా.. మరికొన్ని సీట్ల ధర రూ. 3 కోట్లు ఉంది. దాంతో, ఈసారి వింబుల్డన్ ఫైనల్ మ్యాచ్ టిక్కెట్లకు క్రీడా చరిత్రలో కనీవినీ ఎరుగని ధర పలికింది.

# సికిందర్ రజా కెప్టెన్ ఇన్నింగ్స్..



సొంతగడ్డపై పొట్టి సిరీస్‌లో వెనకబడిన జింబాబ్వే కీలక పోరులో పోరాడగలిగే స్కోర్ చేసింది. గత రెండు మ్యాచుల్లో భారత బౌలర్ల ధాటికి చేతులెత్తేసిన బ్యాటర్లు పట్టుదలగా ఆడారు. తొలుత ఓపెనర్లు తడివనషె మరుమని(32), వెస్లీ మధెవెరె(25)లు శుభారంభమివ్వగా.. సికిందర్ రజా(49) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో, ఆతిథ్య జట్టు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 152 రన్స్ కొట్టింది. వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా మోస్తరు లక్ష్యాన్ని ఊదేస్తే సిరీస్ కైవసం అయినట్టే. టీమిండియా ధాటికి వరుసగా రెండు టీ20ల్లో ఓడిన జింబాబ్వేను బ్యాటర్లు ఆదుకున్నారు. హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో జరిగిన నాలుగో మ్యాచ్‌లో ఓపెనర్లు తడివనషె మరుమని(32), వెస్లీ మధెవెరె(25)లు శుభారంభమిచ్చారు. భారత పేసర్లను దీటుగా ఎదుర్కొన్న ఈ ఇద్దరూ తొలి వికెట్‌కు 63 రన్స్ జోడించి పునాది వేశారు. ఆ తర్వాత కెప్టెన్ సికిందర్ రజా(0) మిడిలార్డర్ అండగా ఇన్నింగ్స్ నిర్మించాడు. అయితే భారత బౌలర్లు వరస విరామాల్లో వికెట్లు తీస్తూ ఆతిథ్య జట్టును కట్టడి చేశారు. చివర్లో డియాన్ మెయర్స్(13), కల్‌ఐవ్ మడండే(7)లు పోరాడడంతో జింబాబ్వే నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 152 రన్స్ కొట్టింది. భారత బౌలర్లలో ఖలీల్ అహ్మద్ రెండు వికెట్లు పడగొట్టాడు.



# ఓపెనర్లే బాదేశారు

## చితక్కొట్టిన యశస్వీ, గిల్

- పొట్టి సిరీస్ భారత్ కైవసం
- 3-1తో సిరీస్ గెలిచిన టీమిండియా
- జైస్వాల్ 93 నాటౌట్.. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ 58 నాటౌట్

పొట్టి ప్రపంచ కప్ విజేత టీమిండియా రెండు వారాల వ్యవధిలోనే మరో సిరీస్ పట్టేసింది. జింబాబ్వే పర్యటనలో మరో మ్యాచ్ ఉండగానే యువ భారత్ టీ20 ట్రోఫీ కైవసం చేసుకుంది. శనివారం జరిగిన నాలుగో టీ20లో ఓపెనర్లు యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌లు ఆతిథ్య జట్టు బౌలర్లకు చుక్కలు చూపించారు. తొలి ఓవర్ నుంచే బౌండరీలతో విరచుకుపడ్డ ఈ జంట రికార్డు భాగస్వామ్యంతో టీమిండియాను గెలుపు బాట పట్టించింది. విజయంతో 3-1తో సిరీస్ దక్కించుకుంది.

సొంతగడ్డపై పొట్టి సిరీస్‌లో వెనకబడిన జింబాబ్వే నాలుగో టీ20లో పోరాడగలిగే స్కోర్ చేసింది. గత రెండు మ్యాచుల్లో భారత బౌలర్ల ధాటికి చేతులెత్తేసిన బ్యాటర్లు పట్టుదలగా ఆడారు. ఓపెనర్లు తడివనషె మరుమని(32), వెస్లీ మధెవెరె(25)లు శుభారంభమివ్వగా.. సికిందర్ రజా(0) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి స్కోర్ బోర్డును నడిపించాడు. అయితే భారత బౌలర్లు వరస విరామాల్లో వికెట్లు తీస్తూ ఆతిథ్య జట్టును కట్టడి చేశారు. చివర్లో డియాన్ మెయర్స్(13), కల్‌ఐవ్ మడండే(7)లు పోరాడడంతో జింబాబ్వే నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 152 రన్స్ కొట్టింది. భారత బౌలర్లలో ఖలీల్ అహ్మద్ రెండు వికెట్లు పడగొట్టాడు. దాంతో, ఆతిథ్య జట్టు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 152 రన్స్ కొట్టింది.

ఇక లక్ష్య ఛేదనలో భాగంగా.. భారత ఓపెనర్లు మొదటి నుంచే ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడారు. ముఖ్యంగా.. యశస్వీ జైస్వాల్ చిచ్చరపిడుగులా చెలరేగిపోయాడు. ఓవైపు శుభ్‌మన్ గిల్ సహకారం అందిస్తుంటే, మరోవైపు అతను బౌండరీల మోత మోగించేశాడు. ఇక గిల్ సైతం క్రీజులో కుదురుకున్నాక తన బ్యాట్‌కి పని చెప్పడం మొదలుపెట్టాడు. ఇలా ఇద్దరూ దుమ్ముదులిపేయడంతో.. 15.2 ఓవర్లలోనే 156 పరుగులు చేసి, భారత్ గెలుపొందింది.

ఒకానొక దశలో యశస్వీ జైస్వాల్ శతకం కొడతాడని అంతా అనుకున్నారు. కానీ.. అదే సమయంలో గిల్ కూడా అర్ధశతకానికి దగ్గరలో ఉన్నాడు. అప్పుడు తనకు ఓ అనుకూలమైన బంతి రావడంతో.. గిల్ సిక్స్ బాది, తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీంతో.. జైస్వాల్‌కి సెంచరీ చేసే ఛాన్స్ మిస్ అయ్యింది. ఇక జింబాబ్వే బౌలర్ల విషయానికొస్తే.. దాదాపు ప్రతి ఒక్కరూ భారీగా పరుగులు సమర్పించేసుకున్నారు. ముజరబాని ఒక్కడే కాస్త పర్వాలేదనిపించాడు. ఓపెనర్లను ఎలాగైనా పెవిలియన్ పంపించాలని గట్టిగానే ట్రై చేశారు కానీ.. జైస్వాల్ బాదుడితో ఒత్తిడిలోకి వెళ్లిపోయారు. దాంతో.. భారీ పరుగులు ఇచ్చుకున్నారు.



# ధోనీ పేరే నంబర్ ప్లేట్‌గా..

విదేశాల్లో మహీ క్రేజీ

భారత క్రికెట్‌లో మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ విజయాలకు కేరాఫ్. మూడు ఐసీసీ ట్రోఫీలతో దిగ్గజ సారథగా పేరొందిన అతడికి ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువని తెలిసిందే. అంతర్జాతీయ క్రికెట్‌లో, ఐపీఎల్‌లో కెప్టెన్‌గా తన మార్క్ చూపించిన మహీ భాయ్ ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించాడు. అందుకనే అతడి పేరు వినపడితే చాలు స్టేడియాలు దద్దరిల్లుతాయి. ఏడో నంబర్ జెర్సీతో ధోనీ మైదానంలోకి వస్తే ఫ్యాన్స్‌కు ఇక పూనకాలే. తాజాగా కెనడాలోని ఒక అభిమాని టీమిండియా లెజెండ్‌పై తన అభిమానాన్ని చాటుకున్నాడు. తన కారు నంబర్ ప్లేట్‌ను ధోనీ పేరు, అతడి జెర్సీ నంబర్ కలగలిసేలా ఇంగ్లీష్‌లో 'DHONI7' అని రాయించుకున్నాడు. ఇంకేముంది ఆ ఫొటో క్షణాల్లో వైరల్ అయింది. దాంతో, 'మిస్టర్ కూల్ కెప్టెన్‌గా ప్రశంసలందుకున్న మహేంద్రుడికి విదేశాల్లోనూ అభిమాన గణానికి కొదువ లేదు' అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. 'అభిమానం సరే.. కానీ, ఈ నేమ్ ప్లేట్ కంటపడితే ట్రాఫిక్ పోలీసులు, రవాణా అధికారులు ఊరుకుంటారా?' అని మరికొందరు ఫన్నీగా ప్రశ్నిస్తున్నారు.

**గైక్వాడ్‌కు బాధ్యతలు..**

టీమిండియా సారథిగా మూడు ఐసీసీ ట్రోఫీలు గెలిచిన ధోనీ.. ఐపీఎల్‌లోనూ హిట్ కొట్టాడు. చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా ఐదు ట్రోఫీలు అందుకున్నాడు. అయితే.. వయసు పైబడడంతో మహీభాయ్ పదిహేడో సీజన్‌లో నాయకుడిగా వైదొలిగాడు. యువకెటరం రుతురాజ్ గైక్వాడ్‌కు బాధ్యతలు అప్పజెప్పి ఆటగాడిగా కొనసాగుతున్నాడు. 42 ఏండ్లకు చేరువైతున్న ధోనీ మరో సీజన్ ఆడుతాడా? రిటైర్మెంట్ ప్రకటించి కొత్త ఇన్నింగ్స్ ఆరంభిస్తాడా? అనేది త్వరలోనే తెలియనుంది.

# 'కొత్త సిబ్బంది అవసరమేంటీ?'

టీమిండియా హెడ్‌కోచ్‌గా నియమితుడైన గౌతంగంభీర్ కొత్త సహాయక సిబ్బంది వేటలో నిమగ్నమయ్యాడు. ఐపీఎల్‌లో తనతో కలిసి ఆడిన, కలిసి పనిచేసిన వాళ్లను కోచింగ్ స్టాఫ్‌గా తీసుకునేందుకు వ్యూహం రచిస్తున్నాడు. అయితే.. గౌతీ యవ్వారం మాత్రం బీసీసీఐకి రుచించడం లేదు. తాజాగా భారత క్రికెట్ సలహా కమిటీ సభ్యుడు జతిన్ పరంజపే గంభీర్‌పై మండిప-డ్డాడు. కోచ్‌గా వస్తూనే పాత సిబ్బందిని మార్చేయడం అర్ధ రహితమని ఆయన అన్నాడు. 'కొత్త కోచ్‌లు తమ టీమ్‌ను తీసుకోవడం ఫుట్‌బాల్ ఆటలో ఆనవాయితీ. ఇప్పుడు అదే సంస్కృతి క్రికెట్‌కు కూడా పాకింది. భారత జట్టు సహాయక సిబ్బంది మొత్తాన్ని హెడ్ కోచ్ గంభీర్ ఎందుకు మార్చేయాలి అనుకుంటున్నాడో నాకు అర్థం కావడం లేదు. ప్రస్తుతం ఉన్న సిబ్బంది ఏం తప్పు చేశారు? వాళ్లను ఎందుకు తొలగించాలి?' అని జతిన్ ప్రశ్నించాడు.

అంతేకాదు రాహుల్ ద్రవిడ్ సారథ్యంలోని సహాయక బృందం టీమిండియా అద్భుత విజయాల్లో భాగమైంది. వాళ్ల హయాంలోనే రోహిత్ సేన ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్, వన్డే వరల్డ్ కప్, టీ20 వరల్డ్ కప్ ఫైనల్ ఆడింది అనే విషయాన్ని జతిన్ గుర్తు చేశాడు. గంభీర్‌ను భారత జట్టు కోచ్‌గా ఎంపిక చేసిన క్రికెట్ సలహా మండలి సభ్యులలో ఒకరైన పరంజపే వ్యాఖ్యల్లో నిజం లేకపోలేదు అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**కోల్‌కతామయం చేస్తాడా..?**

టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ రోజుతో కోచ్‌గా రాహుల్ ద్రవిడ్, సహాయక బృందం కాంట్రాక్ట్ ముగిసింది. దాంతో, భారత హెడ్‌కోచ్‌గా ఎంపికైన గంభీర్ తనకంటూ సొంత టీమ్ ఏర్పాటు చేసుకునే పనిలో ఉన్నాడు. ఇప్పటికే కోల్‌కతా నైట్ రైడర్స్ సహచరులు అభిషేక్ నాయర్, వినయ్ కుమార్, డస్కెట్, మోర్నీ మోర్కెల్‌లను సహాయక సిబ్బందిగా కావాలని బీసీసీఐకి తేల్చి చెప్పాడు. అయితే.. బౌలింగ్ కోచ్‌గా వినయ్ కుమార్ బదులు మాజీ పేసర్ జహీర్ ఖాన్‌ను తీసుకోవాలని జై షా బృందం భావిస్తోంది. దాంతో, కొత్త సిబ్బంది ఖరారు ఆలస్యమవుతోంది.



**వింబుల్డన్ ఫైనల్ టిక్కెట్‌కు 3 కోట్లు..**

టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ వింబుల్డన్ ఫైనల్ ఆసక్తి రేపుతోంది. గత సీజన్ ఫైనలిస్ట్‌లు కార్లోస్ అల్కరాజ్, నొవాక్ జకోవిచ్‌ల మధ్య నువ్వా నేనా అన్నట్టు టైటిల్ పోరు జరుగనుంది. దాంతో, రసవత్తరంగా సాగే ఈ మ్యాచ్ చూసేందుకు అభిమానులు పోటెత్తనున్నారు. అందుకని నిర్వాహకులు సైతం ఫ్యాన్స్ ఇంట్రెస్ట్‌ను సొమ్ము చేసుకునేందుకు టిక్కెట్ రేటును రూ. 3 కోట్లుగా నిర్ణయించారు. జూలై 14 ఆదివారం రోజు సెంటర్ కోర్టులో జరిగే ఫైనల్ మ్యాచ్ టిక్కెట్లు రికార్డు ధర పలుకుతున్నాయి. వింబుల్డన్ ఫైనల్ పోరు కనీస ప్రారంభ టికెట్ ధర రూ. 8.85 లక్షలుగా ఉంది. ఇక సెంటర్ కోర్టుకు సమీపంగా ఉండే సీట్ల ధర రూ.31 లక్షలు కాగా.. మరికొన్ని సీట్ల ధర రూ. 3 కోట్లు ఉంది.

# ఆలయాల ఉద్యోగుల బదిలీలకు వేళాయే

- ఈ నెల 27లోగా బదిలీలు పూర్తి
- 40 శాతం ఉద్యోగుల బదిలీలు తప్పనిసరి
- అర్చకుల బదిలీలపై ఉత్కంఠ

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 13 (జనంసాక్షి) :** రాష్ట్రంలో 6 ఏ ప్రధాన దేవాలయాలైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం,యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం,కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం, భద్రాచలం శ్రీ సీత రామచంద్రస్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, బాసర సరస్వతి అమ్మవారి ఆలయం, సికింద్రాబాద్ గణేష్ ఆలయాలు ఉన్నాయి. ఆయ ఆలయాల్లో పనిచేస్తున్న రికార్డ్ అసిస్టెంట్ స్థాయి నుండి ఏఈఓల వరకు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఉన్నారు. రెండు దశాబ్దాలుగా ఆలయాల్లో అంతర్గత బదిలీలు తప్ప ఇతర ఆలయాలకు బదిలీలు జరగలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. రెండు నెలల క్రితం దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ హైదరాబాదులో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన సమయంలో ఉద్యోగుల బదిలీలు చర్చకు వచ్చింది.ఆ సమయం నుంచి ఆలయ ఉద్యోగులకు బదిలీలు తప్పవని సంకేతాలు వెలువడ్డాయి.

**40 శాతం ఉద్యోగులకు తప్పని బదిలీలు..**

వేములవాడ రాజన్న ఆలయంలో నలుగురూ ఏఈఓ లు విధులు నిర్వహిస్తున్నారు. సూపర్డెంట్లు 13 మంది, సీనియర్ అసిస్టెంట్లు 18 మంది,జూనియర్ అసిస్టెంట్లు 23 మంది, రికార్డు అసిస్టెంట్లు 30 మంది విధులు నిర్వహిస్తుండగా దేవాదాయ శాఖ జీఓ ప్రకారం 40 శాతం మందికి ట్రాన్స్ఫర్లు జరగనున్నాయి. వీటిలో ఇద్దరు ఏఈవోలకు,ఐదుగురు సూపర్డెంట్లకు, ఏడుగురు సీనియర్ అసిస్టెంట్లకు, 11 మంది జూనియర్ అసిస్టెంట్లకు, 12 మంది రికార్డు అసిస్టెంట్లు బదిలీ కానున్నారు.

ఇంజనీర్ విభాగంలో ఈఈగా ఒకరు,డిఈలు ఇద్దరు, ఏఈలు ఇద్దరు, ప్లంబర్ ఒకరు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో కూడా బదిలీలు జరగవచ్చని చర్చలు కొనసాగుతున్నాయి. ఈ ఆలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఏ ఆలయానికి వెళ్లేందుకు సుముఖంగా ఉన్నారో వాటిని కోరుకునేందుకు ఉద్యోగులకు ఆప్షన్లు అందజేశారు.

**అర్చకుల బదిలీలపై ఉత్కంఠ :**

ఆలయ ఉద్యోగులతో పాటు అర్చకుల బదిలీలు జరగడంతో ఉత్కంఠ



నెలకొంది. స్వామివారికి ప్రతినిత్యం వేదమంత్రాలతో పూజ నిర్వహించే ఆలయ అర్చకులకు ఎన్నడు లేని విధంగా ఈ ప్రభుత్వము అర్చకులు కూడా బదిలీలు చేయాలని ఆలోచన వీటిలో భాగంగా రాజన్న ఆలయంలో ముగ్గురు ప్రధాన అర్చకులు, 9 ఉప ప్రధాన అర్చకులు, ముఖ్య అర్చకులు 8 మంది, అర్చకులు 25 మంది పరిచారకులు ముగ్గురు వున్నారు. రాజన్న ఆలయంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి ప్రతినిత్యం అలంకరణ చేసే తమ్మల అర్చకులు కూడా బదిలీలు తప్పేటట్టు లేవని తెలుస్తుంది. ఆలయంలో తమ్మల ఉపార్చకులు ఒక్కరు, తమ్మల ముఖ్య అర్చకులు ఒకరు, తమ్మల అర్చకులు ముగ్గురు విధులు నిర్వహిస్తున్నారు. రాజన్న ఆలయంలో శ్రీ అనంత పద్మనాభ స్వామి, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాల్లో విధులు నిర్వహించే వైష్ణవ ఆర్చకులు ముగ్గురు, వైష్ణవ ముఖ్య అర్చకులు ఇద్దరు, విధులు నిర్వహిస్తుండగా వీరికి కూడా బదిలీ చేస్తుందా వేచి చూడాలి.

**రాజన్న ఆలయంలో విశేష పూజలు :**

వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణం, అన్న పూజ,లింగార్చన సేవలతో పాటు ఆకుల పూజ తదితర విశేష పూజలు అర్చకులు నిర్వహిస్తున్నారు. 6 ఏ ఆలయాల్లో శైవాలయాలతో పాటు వైష్ణవి ఆలయాలు కూడా ఉన్నాయి. వైష్ణవ ఆలయాల్లో పూజలు నిర్వహించేటు వంటి అర్చకులు శైవ క్షేత్రమైన రాజన్న అలయనీకి బదిలీపై వస్తే ఇక్కడ పూజలు నిర్వహించడం ఎలా సాధ్యమవుతుందన్న చర్చ కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందని అర్చకుల్లోనూ ఉత్కంఠ ఉంది.





# త్రివేణిలో హౌస్ ఎలక్షన్స్

**ఖమ్మం, జులై 13 (జనంసాక్షి) :** నగరంలోని త్రివేణి పాఠశాలలో శనివారం హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులను నాలుగు రంగుల పేర్లతో అనగా చత్రపతి శివాజీ బ్లూ హౌస్, రాజరాజ నరేంద్ర గ్రీన్ హౌస్, శ్రీకృష్ణదేవరాయ రెడ్హౌస్, గణపతి దేవా ఎల్లో హౌస్ లాగా విభజిస్తారని అన్నారు. ఈ హౌస్లలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు వారి హౌస్ లకు సంబంధించి లీడర్స్ ,కో - లీడర్స్, ట్రెజరర్ మొదలైన బాధ్యతలను నిర్వర్తించడానికి తమ తోటి విద్యార్థుల నుండి ఎంపిక చేసుకుంటారని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియ మాక్ పోలింగ్ లాగా నిర్వహిస్తామని ఇందులో ఆయా బాధ్యతలను స్వీకరించడానికి ముందుకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థుల చేత ముందుగా నామినేషన్ ప్రక్రియ ఆ తర్వాత ఎన్నికల గుర్తు కేటాయింపు ఆపైన ప్రచారం ఇది పూర్తయిన తర్వాత ఎన్నికల ప్రక్రియ ఈ రకంగా ఒక ఎన్నిక ఏ విధంగా జరుగుతుందో విద్యార్థుల్లో అవగాహన తీసుకొస్తామని అన్నారు. ఎన్నికైన విద్యార్థులు తమ తమ బాధ్యతల్లో సంవత్సరమంతా కొనసాగు తారని మరుసటి సంవత్సరానికి మరల ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ ఈ ప్రక్రియ ఎన్నికల ప్రక్రియను పోలి ఉండడం మూలంగా విద్యార్థిని విద్యార్థులు ఎన్నికల ప్రక్రియ పట్ల అవగాహన పెంచుకుంటారని అన్నారు.

ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా శ్రీదేవి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లింగన్న పాడె మోసిన మాజీ విప్!





**మందమర్రి, జులై 13 (జనంసాక్షి) :** మందమర్రిలో గుండెపోటుతో అసోసియేట్ ప్రొఫెసర్ లింగయ్య మృతి చెందగా అంత్యక్రియల్లో పాడేమోసి, డబ్బు కొట్టిన మాజీ విప్ నల్లాల ఓదెలు లింగన్న మృతి పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక కుటుంబ సభ్యులను కలిసి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఓదార్చారు. సీనియర్ పాత్రికేయులు ఎండి. మునీర్, ఓ. రాజశేఖర్ తదితరులు కుటుంబసభ్యులను కలిసి ఓదార్చారు. శ్రద్ధాంజలి ఘటించారు.పట్టణంలోని మూడవ జూన్ చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ గజ్జల లింగయ్య 57 గురువారం హైదరాబాదులో గుండెపోటుతో మృతి చెందాడు. హైదరాబాదులోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. ఉదయం కళాశాల లోని క్యాంపస్‌లో గల తన రూమ్‌లో విద్యార్థులకు తరగతులు బోధించేందుకు సిద్ధం అవుతుండగా ఒక్కసారిగా రూములో కింద పడిపోయాడు. విద్యార్థులు సహచర లెక్చరర్ లకు సమాచారం అందించారు. వెంటనే వారు అందుబాటులో ఉన్న కార్పొరేట్ వైదేశాలకు తీసుకువెళ్లారు అప్పటికే మృతి చెందాడు అని తెలిపారు. మృతుని ఓకే స్వగ్రామంలో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు పెద్ద సంఖ్యలో ఆయన మిత్రుడు సహచర లెక్చరర్లు ఆయా పార్టీల నాయకులు హాజరయ్యారు. లింగయ్య మిత్రుడు మాజీ విప్పు నల్లాల ఓదెలు పాడేమోసి డప్పు కొట్టారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు. పాలవాగుస్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియలకు ఆయన మిత్రులు కోల్ బెల్ట సీనియర్ జర్నలిస్టు ఎండి మునీర్ జీడికేటు గని మేనేజర్ రామస్వామి శ్రీరాంపూర్ డి ఈ మల్లయ్య మందమరి సివిల్ సూపర్వైజర్ రామ్ వెంకటేశ్వర్లు ఇంజనీరింగ్ క్లాస్మేట్స్ భీమిని ఏఈజే పోశం ఆర్టీవో శ్రీనివాస్ ప్రభుత్వం ఉద్యోగి లింగయ్య ప్రముఖ రచయిత కవి సుందిళ్ల రాజయ్య హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ మాల మహానాడు ఆది జాంబవంతుల సంఘం నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద నాయకు లు హాజరయ్యారు. కాగా మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిలో పెద్ద కుమారుడు ప్రనవరాజు ఐఐటి పూర్తి చేసి ముంబైలో ఉద్యోగం చేస్తుండగా చిన్న కుమారుడు ప్రశంస రాజు వారణాసిలో ఐఐటి చదువుతున్నారు. అంతకుముందు అందరూ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# తప్పుడు ప్రచారాలు మానుకోవాలి



**ఖమ్మం, జులై 13 (జనంసాక్షి) :** తాను బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. బీజేపీలో తాము చేరుతున్నట్లు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ విలీనం అవుతున్నట్లు కొన్ని పత్రికలు,ఛానెళ్లలో వెలువడుతున్న వార్తలు,కథనాలలో ఏ మాత్రం నిజం లేదని,అవి అభూత కల్పనలు అని ఎంపీ రవిచంద్ర కొట్టిపారేశారు. టీవీ ఛానెల్స్ కొన్ని బీఆర్ఎస్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు, బలహీనపర్చేందుకు అదే పనిగా నిరాధారమైన, వాస్తవ విరుద్ధమైన కథనాలను ప్రచారం చేయడం తీవ్ర విచారకరమని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు. తాము బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే ముందుకు సాగుతామని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యేకు అభినందనల వెల్లువ



**రాజేంద్రనగర్, జూలై 13 (జనం సాక్షి) :** ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు పలుగుచెరువు మహేష్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనుముల జాన్ పాల్ ఉప్పర్ పల్లి గ్రామ అధ్యక్షులు సాయి ముదిరాజ్ బుద్వేల్ గ్రామ అధ్యక్షులు కోరని శ్యాం శివరాంపల్లి అధ్యక్షులు పవన్ యాదవ ఎర్రబోడ అధ్యక్షులు భారత్ రెడ్డి సిరాజ్ రెబల్ సాయి పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం,(జనం సాక్షి):** మంచాల మండల పరిధిలోని పీసీ తండాకు చెందిన మెగా వత్ గమ్య నాయక్ 16000, మరియు రాము నాయక్ లకు 47000 వేల రూపాయల చెక్కులను రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన టీపీసీసీ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెగావత్ గణేష్, వినోద్ కుమార్ , ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
14 జూలై 2024

# పసి హృదయాలను కాపాడుకుందాం

- డా.ప్రదీప్‌కుమార్ కూరపాటి
- కూరపాటి చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో చిన్నారుల ఉచిత గుండె వైద్య శిబిరం సక్సెస్
- జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన చిన్నారులు
- హైదరాబాద్ స్టార్ హాస్పిటల్ వైద్యులు డా.రాజేష్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు





**ఖమ్మం, జూలై 13, (జనం సాక్షి) :** రేపటి భావిభారత పౌరులుగా భావించే చిన్నారుల పసి హృదయాలను కాపాడు కుందామనీ, పుట్టుకతోనే చిన్నారుల గుండె సంబంధిత వ్యాధులను సకాలంలో పసిగట్టి వారికి బంగారు భవిష్యత్తును ప్రసాదిద్దామని ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు డా.కూరపాటి ప్రదీప్‌కుమార్ అన్నారు. కూరపాటి చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలో నిర్వహించిన చిన్నారుల ఉచిత గుండె వైద్య శిబిరం సక్సెస్ అయింది. ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు డా. కూరపాటి ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీఅభయ హాస్పిటల్స్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా చిన్నారుల గుండె సంబంధిత వ్యాధులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా. ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ.. కొన్ని మార్పుల కారణంగా చిన్నారుల గుండె మాతృ గర్భంలోనే లయ తప్పుతోందన్నారు. ముఖ్యంగా పుట్టుకతోనే వచ్చే గుండె సంబంధ వ్యాధులు పసి పిల్లల భవిష్యత్తుకు పెను శాపాలుగా మారుతున్నాయనీ, అలాంటి వారికి సరైన చికిత్స అందించేందుకు హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లకుండా ఖమ్మంలోనే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేస్తే అందరికీ అందుబాటులో ఉంటుందన్న మంచి ఆశయంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా నలు మూలల నుండి తరలివచ్చిన చిన్నారులకు హైదరాబాద్ స్టార్ హాస్పిటల్‌లో పిల్లల హృదయ రోగ వైద్య నిపుణులుగా ప్రఖ్యాతిగాంచిన డా. రాజేష్ గుడిపాటి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, గుండెలో లోపాలు ఉన్నవారికి పలు రకాల పరీక్షలు నిర్వహించేందుకు సూచించామన్నారు. చిన్నారుల గుండెలో కనిపించే రంధ్రాలు వారి నిండు నూరేళ్ల జీవితాలను ప్రమాదంలోకి నెడు తున్నాయనీ, గుండె సంబంధిత సమస్యలున్న వారు వెంటనే సంప్రదించాలని ఆయన సూచించారు. టీడీపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించిన చిన్నారుల ఉచిత గుండె వైద్య శిబిరంలో ప్రముఖ సర్జన్ స్పెషలిస్టు డా. కోట రాంబాబు, పిల్లల వైద్యనిపుణులు డా. వెల్లంకి బ్రహ్మకుమార్, లయన్స్ క్లబ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డా.బొల్లికొండ శ్రీనివాసరావు, కార్యదర్శి గెల్లా శ్రీరామ్, గోవిందరావు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచల గిరి ప్రదర్శనకు మహబూబ్‌నగర్ డిపో నుండి ప్రత్యేక బస్సు




**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి) :** గురు పౌర్ణమి సందర్భంగా ఈనెల 21వ తేదీన తమిళనాడులోని అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణ కు ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టి ఎస్ ఆర్ టి సి మహబూబ్ నగర్ డిపో నుండి నడుపుతున్నట్లు డిపో అధికారులు తెలిపారు . సర్వీసు నంబర్ 98890 గల ఈ బస్సు జూలై 19 న రాత్రి 7 గంటలకు మహబూబ్ నగర్ బస్టాండ్ నుండి బయలుదేరి, ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనం మరియు వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం జూలై 20 వ తేదీ రాత్రి 8 గంటలకు అరుణాచలం చేరుకుంటుందన్నారు . అరుణాచలేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత జూలై 21వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి బయలుదేరి మహబూబ్ నగర్ చేరుకుంటుందని తెలిపారు. అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలాగా టీఎస్ఆర్టీసీ అందిస్తోందనీ , ఈ ప్యాకేజీ లో ఒక్కరికి 3600 గా సంస్థ టికెట్ ధరను నిర్ణయించిందనీ, అన్ని సెస్ చార్జీలు, బోర్డర్ టాక్స్ లు మరియు టోలు టాక్సులు కలుపుకొని మూడు దేవస్థానములు కలుపుకొని టూర్ ప్యాకేజీ గా అందిస్తుందన్నారు. పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదక్షిణకు భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీఎస్ఆర్టీసీ నడిపిస్తుందని, ఈ అవకాశాన్ని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకోవాలనీ వారు కోరారు. ఈ టూర్ ప్యాకేజీని సంస్థ అధికారిక వెబ్ సైట్ **tsrtconline.in**లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చునీ, మీరు మీ సమీప టీఎస్ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోనూ బుక్ చేసుకోవచ్చునీ, ఈ టూర్ ప్యాకేజీకి సంబందించిన పూర్తి సమాచారం కోసం 9959226286, 738287102, 9441162588 ఫోన్ నంబర్లను సంప్రదించాలని డిపో అధికారులు కోరారు.

# నగరంలో మరో భారీ మోసం

- ఉద్యోగాల పేరుతో వసూళ్లు
- బోర్డు తిప్పేసిన జాగృతి కన్సల్టెన్సీ




**హైదరాబాద్, జూలై13 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలో మరో భారీ మోసం బయటపడింది. ఈమధ్య కాలంలో కొందరు దుండగులు నిరుద్యోగుల్ని టార్గెట్ చేసుకొని భారీ మోసాలకు పాల్పడుతున్నారు. మంచి జీతాలిచ్చే పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ శఠగోపం పెడుతున్నారు. వారిని నమ్మించేందుకు.. ఫేక్ కంపెనీలను సైతం సృష్టిస్తున్నారు. తీరా తమ చేతికి డబ్బులందాక.. బోర్డు తిప్పేస్తున్నారు. ఇప్పుడు ఇలాంటి మోసమే తాజాగా హైదరాబాద్‌లో వెలుగు చూసింది. ఉద్యోగాల పేరుతో యువత నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసి, ఓ కన్‌స్టలెన్సీ సంస్థ బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులు లబోదిబోమం టున్నారు. జూబ్లీహిల్స్ లో జాగృతి కన్‌స్టలెన్సీ పేరుతో ఓ ఐటీ కంపెనీ ఉంది. ఉద్యోగాలు ఇస్తాం.. ఉద్యోగాలు ఇప్పిస్తాం అంటూ భారీ ఎత్తున డిజిటల్ అండ్ సోషల్ మీడియాలో ప్రచారం చేసింది. నమ్మిన నిరుద్యోగులు కంపెనీకి పోటెత్తారు. ఇక్కడే తన కుట్రను అమలు చేసింది జాగృతి కన్‌స్టలెన్సీ. ఉద్యోగం ఊరికే రాదు.. 2 లక్షల రూపాయల డిపాజిట్ చేయాలని కండీషన్ పెట్టింది. ఐటీ కంపెనీ.. ఐటీ కంపెనీలో ఉద్యోగం కదా అని.. 12 వందల మంది నిరుద్యోగులు.. తలా 2 లక్షల రూపాయలు కట్టారు. 2 లక్షలు కట్టినోళ్లకు ఫేక్ ఆఫర్ లెటర్స్ తో ఉద్యోగాలు ఇచ్చింది.. ఆఫీసుల్లో సీట్లు కూడా ఏర్పాటు చేసింది. కాకపోతే జీతాలు మాత్రమే ఇవ్వలేదు.. మూడు నెలలుగా జీతాలు ఇవ్వక పోవటంతో కంపెనీని నిలదీశారు ఉద్యోగులు. జీతాలు అయినా ఇవ్వండి లేదంటే మేం కట్టిన 2 లక్షల రూపాయలు అయినా తిరిగి ఇవ్వండి అంటూ డిమాండ్ చేశారు. పరిస్థితులు చేయిదాటి పోవటం తో.. రాత్రికి రాత్రి బోర్డు తిప్పేసింది జూబ్లీహిల్స్ లోని జాగృతి కన్‌స్టలెన్సీ. మొత్తం 12 వందల మంది నుంచి 24 కోట్ల రూపాయలను జాగృతి కన్‌స్టలెన్సీ డైరెక్టర్ జగదీశ్ వసూలు చేసినట్లు చెబుతున్నారు బాధిత నిరుద్యోగులు. ఇప్పుడు ఆఫీసుకు తాళాలు వేసి వెళ్లిపోయారని.. కంపెనీ మోసం చేసిందంటూ పోలీస్ కంప్లయింట్ ఇచ్చారు. కొన్నాళ్ల క్రితం హైదరాబాద్‌లో జాగృతి కన్‌స్టలెన్సీ పేరుతో ఒక ప్రైవేట్ కంపెనీ వెలిసింది. ఈ సంస్థకు ఆకుల జగదీశ్ అనే వ్యక్తి డైరెక్టర్. తమకు రూ.2 లక్షలు చెల్లిస్తే చాలు.. తామే ట్రైనింగ్ ఇప్పించి, మంచి జీతాలు ఇచ్చే సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆ కంపెనీ నమ్మించింది. ఆ ఆఫీస్ చూడ్డానికి ఎంతో అట్రాక్టివ్‌గా ఉండటం, కొందరు ఉద్యోగులు కూడా ఉండటం చూసి.. నిరుద్యోగులు ఎగబడ్డారు. వాళ్లు చెప్పినట్లేగానే రూ.2 లక్షలు ఇచ్చారు. ఇలా మొత్తం 1200 మంది నుంచి రూ.2 లక్షలు చొప్పున.. రూ. 24 కోట్ల వరకూ వసూలు చేసింది. అయితే.. రోజులు గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించకపోవడం, ఆ సంస్థలో పని చేసే ఉద్యోగులగూ జీతాలు ఇవ్వకపోవడంతో.. అందరూ ప్రశ్నించడం మొదలు పెట్టారు. ఇప్పుడు ఆ కంపెనీ బోర్డు తిప్పేసింది. అందులో పని చేసే ఉద్యోగులతో పాటు డబ్బులిచ్చిన నిరుద్యోగులు ఆ కంపెనీ వద్దకు వెళ్ల చూడగా.. దానికి తాళాలు వేసి ఉన్నాయి. దీంతో తాము మోసపోయా మని గ్రహించి.. బాధితులు లబోదిబోమంటూ రోదిస్తున్నారు. పోలీసులను ఆశ్రయించి, తమకు న్యాయం చేయాలని కోరారు. దీంతో.. ఈ వ్యవహారంపై అధికారులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న జాగృతి కన్‌స్టలెంట్ డైరెక్టర్ జగదీశ్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇలాంటి మోసపూరిత సంస్థల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుడ్డిగా డబ్బులు ఇవ్వొద్దని సూచిస్తున్నారు.

# కొత్త న్యాయచట్టాల అమలుతో న్యాయ సంక్షోభం

- మాస్ లైన్ సెమినార్
- ప్రొఫెసర్ మురళీ కర్ణం




**ఖమ్మం, జూలై 13 (జనంసాక్షి) :** జూన్ 1 నుంచి అమలవుతున్న నూతన నేర చట్టాలు వల్ల దేశం లో న్యాయ సంక్షోభం పెరిగిపోతుందని పౌర ప్రజాస్వామ్య హక్కులు అణిచివేయ బడతాయని నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళీ కర్ణం అన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో జరిగిన సెమినార్లో ఆయన ముఖ్య అతిగా పాల్గొని ప్రసంగిస్తూ ఉభయ సభల్లో ప్రతిపక్ష పార్టీ సభ్యులను సస్పెండ్ చేసి నేర చట్టాలు ఆమోదింప చేశారని వీటిపై సమగ్రమైన చర్చ వివరణ లు విశ్లేషణ లేకుండా అమలు చేస్తే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. నేరాలకు సామాజిక ఆర్థిక పరిస్థితులు కారణమవుతాయనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని న్యాయమూర్తులకు విచక్షణా అధికారాన్ని గత చట్టాలు కట్టభెడితే ప్రస్తుతం ఆ అవకాశం లేకుండా చేశారని తెలిపారు. పాలనలో కఠినమైన నిర్ణయాలు తీసుకునే ఉద్దేశం కేంద్రానికి ఉండబట్టే ఇలాంటి చట్టాలను ప్రవేశపెట్టారని చెప్పారు. జీవించే హక్కును, పౌర స్వేచ్ఛను కల్పించిన భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా కొన్ని సెక్షన్లు కఠినతరం చేశారని అన్నారు పాలకులకు నిరంకుశ అధికారాన్ని కట్టబెట్టే చట్టాలు అమల్లోకి వస్తే పౌర ప్రజాస్వామిక స్వేచ్ఛ, హక్కులు కూడా ఖననం చేయబడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజద్రోహం చట్టాన్ని సుప్రీంకోర్టు రద్దుచేస్తే దొడ్డిదారిన దేశద్రోహం చట్టం పేరు మీద ప్రవేశపెట్టారని ఈ చట్టం దేశ పౌర ప్రజాస్వామిక సంస్థలపై ఎలా అమలు చేయనున్నారు మనకి ఇట్లే అర్థమవుతుందని, సమగ్రంగా చర్చించకుండా ప్రతిపక్షాలతో చర్చలు చేయకుండా న్యాయవాద సంఘాలు సంస్థలతో మాట్లాడకుండా ఈ నిరంకుశ చట్టాలు తీసుకురావడంతో న్యాయ సంక్షోభం పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్ నమోదుకు 14 రోజుల సమయం తీసుకోవడం, 14 సంవత్సరాల శిక్ష ఉన్న యావ జీవ కారాగార శిక్ష జీవిత ఖైదీగా మార్చివేయడం. నిందితులు బెయిల్ పొందటానికి అనేక ఆటంకాలు సెక్షన్లు తీసుకొచ్చారని అన్నారు. ఈ విషయమై విస్తృత చర్చలు జరపాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఈ సభలో సీనియర్ న్యాయవాది. కొల్లి సత్యనారాయణ, వి.కృష్ణమూర్తి, కె.రవి, సీఎల్‌సీ నాయకులు ఓరుగంటి శేషగిరి గారు మాస్ లైన్ జిల్లా కార్య దర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, ఆవులఅశోక్, సిఎల్సి జిల్లా కార్యదర్శి పావెల్ జిల్లా ఉపాధ్యక్షుడు శిరీషలు ప్రసంగించగా డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లేటి నాగేశ్వరరావు మంగతాయి, శిరోమణి, శోభ, కే శ్రీను సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శివసేనారెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నూతన చైర్మన్‌గా శివసేనారెడ్డి శనివారం గచ్చిబౌలిలోని సాట్స్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై శివసేనారెడ్డికి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సాట్స్ కార్యాలయం ఆవరణలో నూతన చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి మంత్రి జూపల్లి మొక్కను నాటారు.





# అంబేడ్కర్ ఇచ్చిన రాజ్యాంగ అస్త్రమే ఓటుహక్కు

- పాలకులు ఇది మరిస్తే దండన తప్పదు
- రాష్ట్రస్థాయి సదస్సులో ప్రముఖ పత్రికా సంపాదకులు సతీష్ చందర్




**గుంటూరు, జూలై 13 (జనంసాక్షి) :** చరిత్ర నిద్రా సముద్రం నుంచి పెను తుపానులా లేవగల అస్త్రం రాజ్యాంగమనేది ఒకటుందనే విషయాన్ని పాలకులు, ప్రజలు మరువరాదని ప్రముఖ పత్రికా సంపాదకులు సతీష్ చందర్ అన్నారు. బ్లూ వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యాన గోరంట్లలోని డి స్వేర్ కన్వెన్షన్ హాల్లో శనివారం 'రాజ్యాంగమే ప్రతిపక్షమా? (జడ్జిమెంట్ 2024)' అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన తొలి సెషన్ 'లోక్ సభలో సంకీర్ణం రాజ్యాంగ విజయమేనా?', మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన రెండో సెషన్ 'తెలుగు రాష్ట్రాల ఫలితాలలో కుల సమీకరణాలు – కుటుంబ రాజకీయాలు' అంశాలపై సతీష్ చందర్ ప్రధాన వక్తగా ప్రసంగించారు. ప్రజలు స్పష్టమైన, తిరుగులేని, బ్రూట్ మెజారిటీలు ఇచ్చి ఆయా పార్టీల నేతలను చట్టసభలకు పంపితే వైరిపక్షాలను చంపేస్తున్నారని ఆయనన్నారు. ప్రతిపక్ష సభ్యులను చిన్నబుచ్చుతున్నారని, ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో వారిని అడ్డంగా కొనేస్తున్నారనీ గుర్తుచేశారు. కేంద్రంలో, రాష్ట్రాల్లోనూ ఇదే తంతు సాగుతోందని చెప్పారు. సక్రమంగా పాలించమని ప్రజలు మెజారిటీ ఇస్తే రాజ్యాంగ సంస్థలను కీలుబొమ్మల్ని చేశారని, దర్యాప్తు సంస్థల్ని కుళ్ళబొడిచారని వివిధ సంఘటనల్ని ప్రస్తావించారు. న్యాయవ్యవస్థ వెన్నువిరిచారని, మీడియా సంస్థల నోళ్ళునొక్కారనీ చెప్పారు. శత్రుపక్ష నేతల్ని జైళ్ళలో వేశారని, అణగారిన వర్గాలను అధఃపాతాళానికి తొక్కేశారన్నారు. రైతులు తమ దీర్ఘకాల సమస్యలపై యేడాదికి మించి దేశ రాజధాని ఢిల్లీలో రోడ్లపై బైఠాయిస్తే వారిపై 'ఉగ్రవాద' ముద్ర వేశారన్నారు. ఆదివాసులు అడవి తమదేనని బహుళజాతి సంస్థల్ని అడ్డుకుంటే 'తీవ్రవాదులు'గా నిందలు మోపారన్నారు. విద్యార్థులు క్యాంపస్ దాటితే నిరుద్యోగ రాక్షసిని ఉసిగొల్పారని, పొరపాటున పోటీ పరీక్షకు వెళితే 'పేపర్ లీకు'లతో కుళ్ళబొడిచారని ఆయన ధ్వజమెత్తారు. పాలకులు తాము ఆడిందే ఆట, పాడిందే పాట అని భ్రమించారే కానీ, చరిత్ర నిద్రా సముద్రం నుంచి పెను తుపానుగా లేవగల అస్త్రం రాజ్యాంగం ప్రజల నిర్ణాయక శక్తిగా, సమయం వచ్చినపుడు శాసించే ఓటుహక్కుగా వుందనే విషయాన్ని మరిచారని ఆయన వ్యాఖ్యానించారు. "ఆపద వచ్చినపుడు ప్రయోగించడానికి అంబేద్కర్ ఈ దేశం వోటరు చేతిలో రాజ్యాంగ ఆయుధం పెట్టారు. కార్పొరేట్ సంస్థలకు సంచులిచ్చి, పేదల ముఖాన పింఛను కొట్టిన నడమంత్రపు నియంతలపై వోటరు ఆ ఆయుధాన్నే ప్రయోగించాడు. అదే 2024 ఎన్నికల తీర్పు" అని సతీష్ చందర్ వివరించారు. ఈ సందర్భంగా దేవరకొండ లలితా వెంకటేశ్వర్లు సంకలనం చేసిన 'భారత రాజ్యాంగం' గ్రంథాన్ని పరిచయం చేశారు. ఈ సదస్సులో సీనియర్ పాత్రికేయులు నిమ్మరాజు చలపతిరావు, బ్లూ వింగ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి మల్లికార్జునరావు, ప్రధాన సలహాదారు డాక్టర్ శివరామకృష్ణారావు, ప్రధాన సాంకేతిక, న్యాయ సలహాదారు బోడపాటి సుధీర్ కుమార్, పత్రికా-సాంస్కృతిక కార్యదర్శి సిహెచ్ రాజేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నాటి హరితహారం చెట్లపై గొడ్డలి వేటు!

- భూపాలపల్లిలో వరుసబెట్టి చెట్లను నరికేస్తున్న వైనం..
- మొక్కలు పెంచేది నరికేందుకేనా?
- జిల్లాకేంద్రంలో విమర్శలు





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** పచ్చదనాన్ని పెంపొందించేందుకుగాను గత ప్రభుత్వం హరితహారం పేరుతో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటించింది. ఆ మొక్కలు నేడు పెరగడంతో వాటిపై గొడ్డలి వేటు పడుతోంది. గతంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించడంతో పాటు విరివిగా మరిన్ని మొక్కలు నాటాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్న తరుణంలో పెరిగిన చెట్లను ఎడాపెడా సింగరేణి సిబ్బంది నరికి వేస్తున్నారు. దీనిపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం శివారు మంజూరు నగర్ సమీపంలో గల రామప్ప కాలనీ క్వార్టర్స్ ఎదురుగా రోడ్డుకు ఇరువైపులా గతంలో హరితహారం పథకం కింద మొక్కలను నాటారు. ప్రస్తుతం అవి చెట్లుగా ఎదిగి పచ్చదనంతో కలకలలాడుతున్నాయి. పెరిగిన చెట్లను శనివారం సింగరేణి సిబ్బంది గొడ్డళ్లతో నరికి వేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా పెంచిన చెట్లను వరుస క్రమంలో నరికి వేస్తూ పోతుండడం పట్ల స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. నలుగురైదుగురు సిబ్బంది కలిసి గొడ్డళ్లు తెచ్చుకొని పెరిగిన చెట్లను వరుసగా నరుకుతూ వెళ్తున్నా, సంబంధిత అధికారులు ఎవరు పట్టించుకోకపోవడం పట్ల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వాలు ఏవైనా.. మొక్కలను విరివిగా నాటాలని, చెట్లను నరకవద్దని చెబుతున్నప్పటికీ, భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మాత్రం ఎవరికి వారుగా చెట్లను నరికి వేస్తూ నిబంధనలకు నీళ్లు వదులుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే మరి..

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370